ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-8-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 193, పేజీలు : 12 వెల : 6.50

బూస్టర్ డోస్‌గా 'కోర్బివాక్స్'కు అనుమతి 9లో

24న నితీష్ విశ్వాస పరీక్ష

# విద్యార్థులకు సుందర భవిష్యత్తు



గురువారం బాపట్లలో జగనన్న విద్యాదీవెన నగదు చెక్కును అందిస్తున్న సిఎం వైఎస్ జగన్

## విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

### పేద విద్యార్థులకూ పెద్ద చదువులందిస్తున్నాం

### గత ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంటులనూ చెల్లించాం

### ఆత్మీయతానురాగాలకు ప్రతీక రక్షాబంధన్

### బాపట్ల జిల్లా కేంద్రానికి సిఎం వరాల జల్లు

**బాపట్ల (బాపట్ల జిల్లా), ఆగస్టు11,ప్రభాతవార్త:** విద్యార్థుల తలరాతలు,పేదల బతుకులు మారాలంటే ప్రతి ఒక్కరూ చదువుకుని భవిష్యత్‌లో సులభతరంగా ఉద్యోగాలు పొందాలని, విద్యా రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు.బాపట్ల జిల్లాగా రూపాంతరం చెందిన తరువాత తొలిసారిగా బాపట్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వ పథకం అయిన జగనన్న విద్యాదీవెన మూడవ విడత పథకాన్ని బాపట్లలోని ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో గురువారం ప్రారంభించారు.తొలుత స్వర్గీయ రాజశేఖరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిదిగా పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు భవిష్యత్‌లో సులభతరంగా ఉద్యోగాలు పొందటమే లక్ష్యంతో విద్యకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. విద్యను ఎవ్వరూ దొంగలించలేరని విద్యఅనేది విద్యార్థుల ఆస్తి వంటిదని అటువంటి విద్యను నేటితరానికి అందించడానికి అనేక పథకాలు రూపొందించామన్నారు. సమాజంలో వేగంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థుల తల్లిదండ్రుల అలోచనలో మార్పులు రావాలన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనప్పటికి ఆత్మ విశ్వాసంతో ధైర్యంగా ఉన్నత విద్యవైపు అడుగులు వేయాలనే ధ్యేయంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

ఉన్నత విద్యను విద్యార్థులకు హక్కుగా కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఎంతమంది పిల్లలు ఉన్నప్పటికి ధైర్యంగా చదివించండంటూ తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. ఎస్టీ,ఎస్సీ,బీసి,మైనార్టీ ,పేద విద్యార్థులు పెద్ద చదువులు చదవడానికి ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే విద్యారంగంలో జగనన్న విద్యాదీవేన, వసతిదీవేన పదకాలను అమలు చేస్తున్నామన్నారు. పిల్లలు ఉన్నత చదువులను చదివించడానికి తల్లిదండ్రులు ఇల్లు,పోలాలు అమ్ముకుని అప్పులు పాలయ్యే పరిస్థితి మారాలని ఈ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.పేదల ఇంటింటా వేలుగులు నింపాలని నవరత్నాలు అమలు చేస్తున్నామన్నారు. పెద్ద చదువులకు పేదరికం అడ్డురాకూడదని విద్యారంగానికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటినుంచి కలెక్టర్లు, ఇంజనీర్లు, వైద్యులు రావాలని ఆయన ఆకాంక్షించారు.ఇందుకోసమే ఉన్నత చదువులను ప్రోత్సహిస్తున్నామన్నారు. పిల్లల భవిష్యత్ కోసం రూ.1778 కోట్లు ఫీజు రిఎంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లిస్తున్నామన్నారు. బాపట్లలోని అన్ని కళాశాలలకు రూ.14కోట్లు చెల్లించామన్నారు. గడిచిన మూడేళ్లలో జగనన్న విద్యాదీవేన, వసతి దీవేన పథకాలకు రూ.11 వేల715 కోట్లు ఖర్చుచేయడం జరిగిందన్నారు. అదే విధంగా మూడేళ్లలో విద్యా రంగానికి రూ.53వేల333 కోట్లు నిధులు ఖర్చు చేసామన్నారు.పిల్లల భవిష్యత్ బాగుపడుతుందని మంచి అలోచనతో ఈ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ≫2


గురువారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేసిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అభివాదం చేస్తున్న ధన్‌ఖడ్

# 14వ ఉపరాష్ట్రపతిగా ధన్‌ఖడ్ ప్రమాణం

### హాజరైన ప్రధాని మోడీ, మాజీ రాష్ట్రపతి కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** జగదీప్ ధన్‌ఖడ్ భారత 14వ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 71 యేళ్ల ధన్‌ఖడ్‌తో ప్రమాణస్వీకారం చేయించారు. ధన్‌ఖడ్ దేవుడిని ప్రార్థించి ప్రమాణం చేశారు. ప్రమాణానంతరం రిజిస్టర్‌లో సంతకం చేసిన ధన్‌ఖడ్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము 'బహుత్ బహుత్ బధాయి' అంటూ ఆయనను అభినందించారు. ప్రమాణానికి ముందు ఎన్నికల కమిషన్ జారీ చేసిన పత్రాన్ని ధన్‌ఖడ్ చదివి వినిపించారు. ధన్‌ఖడ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, మాజీ ≫2

# కోడలి తల నరికిన అత్త

### తలతో పోలీసు స్టేషన్‌కు

### రాయచోటిలో దారుణం


హత్యకు గురైన వసుంధర (ఫైల్)

**రాయచోటి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** సమాజంలో రోజు రోజుకూ క్రైం రేటు పెరిగిపోతోంది. బంధాలు బంధుత్వాలుకూడా పట్టించుకోవడంలేదు. తేడావస్తేచాలు ఖతం చేస్తున్నారు. తాజాగా అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో దారుణం జరిగింది. ఓ అత్త తన కోడలి తల నరికి పోలీసు స్టేషన్‌కు తీసుకుని రావడం స్థానికంగా కలకలం రేపుతోంది. రాయచోటి కొత్తపేట రామాపురానికి చెందిన సుబ్బమ్మ గురువారం తన కోడలు వసుంధరతో ఘర్షణకు దిగింది. ఆవేశంతో కోడలి తల నరికి మొండెం నుంచి తలను వేరు చేసి రక్తం కారుతున్న తలను పట్టుకొని నడుచుకొంటూ పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లింది. ఇది చూసిన పోలీసులు ఒక్కసారిగా షాక్‌కు గురైయ్యారు.

వసుంధర భర్త రాజా 10 సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. అప్పటి నుంచి వసుంధర తన చిన్నత్త సుబ్బమ్మతో కలిసి ఇద్దరు పిల్లలు ఒకే ఇంటిలో ఉండేవారు. అయితే గత కొంత కాలంగా తన కోడలు వేరొక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో ఇరువురి మధ్య ఘర్షణ జరుగుతుండేది. గురువారం కూడా ఇరువురి మధ్య ఘర్షణ జరగడం, వసుంధర తన అత్తను కొట్టి చంపుతానని బెదిరించడంతో అత్త సుబ్బమ్మ తన కోడలు వసుంధర అక్రమ సంబంధం పెట్టుకొన్న అతనితో కలిసి నన్ను చంపి నాఆస్తిని స్వాధీనం చేసుకొని మనవరాళ్లను ఆనాధలు చేస్తారనేభయంతో తనఅన్న కొడుకు అయిన చంద్రబాబుతో కలిసి కోడలు ≫2

### ప్రజా ప్రతినిధుల కుటుంబ

# సభ్యులపై ఆంక్షలు

### అధికారిక సమావేశాల్లో పాల్గొనరాదని ప్రభుత్వం ఆదేశం

### ఉల్లంఘిస్తే తగిన చర్యలు

**విజయవాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి :** 'గ్రామ పంచాయితీ, మండల పరిషత్, జిల్లా పరిషత్' అధికారిక సమావేశాల్లో ఆయా ప్రజా ప్రతినిధుల భార్య/భర్తలు, కుటుంబ సభ్యులు, బంధువుల పాల్గొనే అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం జిల్లాల కలెక్టర్లుకు ఆదేశాలు జారీ చేసింది.. భార్యలు,ఇతర కుటుంబ సభ్యులు ప్రజాప్రతినిధులుగా స్థానిక సంస్థల్లో వారికి బదులు కుటుంబసభ్యులు పెత్తనం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.పంచాయితీరాజ్ వ్యవస్థకు 'సంబంధించిన నిర్ణయాలు కూడా తీసుకుంటున్నారని' పలు ప్రాంతాల ప్రజలు. స్వచ్ఛంద సంస్థలు రాష్ట్ర పంచాయితీ రాజ్ కార్యాలయం అండ్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. 'దీనికి స్పందించిన పంచాయితీరాజ్ కమీషనర్' జిల్లాల కలెక్టర్‌లకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ప్రజా ప్రతినిధుల (వార్డు సభ్యులు, సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసి, ఎంపిపి, జడ్పీపి) కుటుంబ సభ్యులు అధికారిక సమావేశాల్లో అండ్ కార్యక్రమాల్లో పాల్గొనడానికి వీలులేదు. పాల్గొంటున్నారని తెలిస్తే సంబంధిత పంచాయితీ సెక్రటరీ, ఎంపివో, ఎంపిడీవో, డిపివో, జడ్పీ సిఈవో లపై కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్" ప్రకారం చర్యలుంటాయని.. అలాగే రాష్ట్ర పంచాయితీరాజ్ చట్టం 2018 - సెక్షన్ 37(5) ప్రకారం (వుమెన్) ప్రజా ప్రతినిధుల భర్త / కుటుంబ సభ్యులు/ చుట్టా లపై క్రిమినల్ కేసులు నమోదవుతాయి. ఇలాంటి సమస్యలు ప్రజలు చూస్తే పంచాయితీరాజ్ కమీ షనర్ లేదా కలెక్టర్ కార్యాలయందృష్టికి తీసుకెళ్లవచ్చు. ఇప్పటికే అమలులో ఉన్న ఈ ఉత్తర్వులను ప్రభుత్వ తాజా అన్ని స్థానిక సంస్థలకు పంపించింది.

## ఉచితాలు, సంక్షేమ పథకాలు రెండూ వేరు వేరు: సుప్రీంకోర్టు 2లో

### ● ప్రతి మండలానికి

# శీతల గిడ్డంగి నిర్మాణం

### ● ఉద్యానపంటలు సహా అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర ● వ్యవసాయ ఉత్పత్తులకు 70శాతం మార్కెటింగ్ కల్పన ● మిగతా వ్యవసాయ ఉత్పత్తులకు స్థానికంగా మార్కెటింగ్: సిఎం జగన్



**విజయవాడ.ఆగస్టు11,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక శీతలగిడ్డంగి (కోల్డు స్టోరేజీ) నిర్మించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది.రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా వీటిని ఏర్పాటు చేయనున్నది.రైతుల తమ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను లభించే వరకు గిడ్డంగుల్లో నిల్వచేసుకునే వీలుకల్పిస్తోంది. ఉద్యాన పంటలతో అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటుధరను కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.రాష్ట్ర సమాచార శాఖ ద్వారా లభించిన వివరాలను బట్టి వ్యవసాయ రాష్ట్రానికి కీలక ఆదాయవనరుగా ప్రభుత్వం అభిప్రాయపడుతుంది. ఢిల్లీలో ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి ఈవిషయాన్ని వివరించారు. వ్యవసాయానికి సంబంధించి అధికారులకు జారీ చేసిన ఆదేశాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు,వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు.


అవసరమైతే ధరల స్థిరీకరణ నిధి ఉపయోగిస్తోందన్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా, మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. వచ్చే సీజన్‌నాటికి రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.సరిగ్గా మార్కెటింగ్ జరుగక, గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు,ఎనిమిది రకాలపంటను గుర్తించి,వాటి ప్రాసె సింగ్‌తో పాటు,వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు.ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల, నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు.టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు.

టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా, ప్రాసెసింగ్ వీలుగాకుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు.పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని,మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బం దులు తలెత్తున్నాయన్నారు. ఈపరిస్ధితిని నియం త్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పి స్తున్నామన్నారు.అరటి,చీనీ, టమోటా, బత్తాయి , నిమ్మ ఇతర పంటల సాగుదా ≫11

# ఉప్పొంగిన శబరి-గోదావరి

### జలదిగ్బంధంలో చిక్కుకున్న రెండు జాతీయ రహదారులు

### రాజుకుంటున్న పోలవరం రగడ


జలదిగ్బంధంలో చిక్కుకున్న జాతీయ రహదారులు

**చింతూరు ఆగస్టు 11, ప్రభాతవార్త:** ముంపు మండలాల్లో పోలవరం రగడరాజుకుంటుంది. మళ్ళి శబరి గోదావరి నదులు ఉప్పొంగటంతో ముంపుకు గురైన గ్రామాల ప్రజలు తమకు ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం చింతూరు వద్ద వరద నీటిలో వందల మంది జలదీక్షకు దిగారు. చింతూరు ప్రధాన రహదారిపై గంటల కొద్ది వందల మంది రాస్తా రోకోకు దిగటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ముంపు బాధితుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది.41.15కాంటూరులో కేవలం 16 గ్రామాలుమాత్రమే ఉన్నాయని,తమ గ్రామాలను 41.15కాంటూరు పాయింట్‌లో చేర్చి ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని లేదా,పోలవరం కాపర్ డ్యాం నిర్మాణం వల్ల ముంపుకు గురవుతున్న అన్ని గ్రామాల్లో కాంటూరు లెవల్స్ రీసర్వే చేయాలని,ముంపు గ్రామాలన్నింటికి ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ధర్నా దగ్గరకు జిల్లా కలెక్టర్ రావాలని పట్టుబట్టడంతో ఆందోళన ప్రాంతానికి చేరుకున్న కలెక్టర్ భాధితులతో చర్చలు జరిపారు. వ్యవ ≫2




# లంకల్లో వరద కన్నీళ్లు

**నరసాపురం - ప్రభాతవార్త :** జూలై నాటి వరద చారికలు చెరిగిపోకముందే మళ్లీ లంకల్లో వరద కన్నీళ్లు ముంచుకొచ్చాయి. పశ్చిమలో వశిష్ట పరివాహక ప్రాంతంలోని లంకలతోపాటు పలు పల్లపు ప్రాంతాలు వరదగోదావరికి ముంపులో పడ్డాయి. జూలై 15 తరువాత వచ్చిన వరదలతో అంతా అల్లకల్లోలమైంది. పునరావాస కేంద్రాల నుండి ఇప్పుడిప్పుడే ఆవాసాలకు వెళుతున్న లంక ప్రజలకు వరద వెన్నంటేవున్నట్లు తరుముకొచ్చింది. ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరికను జారీచేసింది. సముద్రంలోకి సాయంత్రానికి దాదాపు 15 క్యూసెక్కుల నీరును విడుదలచేస్తున్నారు.గౌతమి, వశిష్ట, వైనతేయ నది ప్రవాహంతో బంగాళాఖాతం కూడా పూర్తిగా వరదనీటితో రోజురోజుకూ పోటెత్తుతోంది. దీంతో అమావాస్య పౌర్ణమిలకు సముద్రపు నీరు అంతర్వేది పెదమైనవానిలంక తూర్పుతాళ్లు, ఏటిమొగ, మోళ్లపర్రు పేరుపాలెం ప్రాంతాల్లో వంద నుండి 300 మీటర్ల వరకు ముందుకు వచ్చింది. జూలై వరదలతో సముద్రంలోకి దాదాపు 1300 టిఎంసిల నీరు చేరింది.

మళ్లీ వరదలు రావడంతో పెనుగొండ, సిద్ధాంతం, పోడూరు, ఆచంట, యలమంచిలి, నరసాపురం మండలాల్లో గ్రామాలు వరదకు ముంపులో పడుతున్నాయి. వేలాది యకరాల చేలు నష్టపోగా సరిపల్లి, మాధవాయపాలెం, చినమామిడిపల్లి, నవరసపురం, మల్లవరం గ్రామాల్లో అసలు ≫2

# ప్యాకేజి నిరాకరణ చట్ట విరుద్ధం - హైకోర్టు

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రాజెక్ట్ ముంపు గ్రామాల ప్రజలకు అందజేస్తున్న ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ,చెల్లింపులకు సంబంధించి దాఖలైన ఫిర్యాదుపై హైకోర్టు విచారణ జరిపింది.పోలవరం గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళ తమకు గ్రామంలో నివాసం లేరన్న కారణంతో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వడంమ లేదని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. పోలవరం తాము లేనప్పటికి తాము ఆస్తి నష్టపోతున్నామని, కేవలం రాజకీయ కారణాలతో ఫ్యాకేజీ ఇవ్వలేదని జ్యోతి తన న్యాయవాది ద్వారా హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళింది,ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు పోలవరం గ్రామాల్లో నివాసం లరన్న కారణంతో ప్యాకేజీ నిరాకరణ చట్ట విరుద్ధమేనని అభిప్రాయపడింది.పిటిషనర్ తక్షణమే ప్యాకేజీ చెల్లించాలని కుడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది.పోలవరం ముంపు గ్రామాలకు చెందిన వారు ఎక్కడ నివాసంఉన్నా, ప్యాకేజీ ఇవ్వాల్సిందేనని హైకోర్టు తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.



## కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 59.26 కోట్లు |
| మరణాలు | 64.46 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 16,299 |
| మరణాలు | 53 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 612 |
| మృతులు | 0 |



గవర్నర్ బిశ్వభూషణ్‌కు రాఖీ కడుతున్న చిన్నారులు

## రాష్ట్ర ప్రజలకు గవర్నర్ రాఖీ శుభాకాంక్షలు

### రాజ్‌భవన్‌లో గవర్నర్‌కు రాఖీ కట్టిన చిన్నారులు

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణ పూర్ణిమ,రక్షాబంధన్ పండుగగా సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ హరిచందన్ శుభాకాంక్షలను తెలిపారు.రాఖీ పండుగ మానవ సంబంధాలను మెరుగుపరుస్తోందన్నారు. ఆడపడుచులకు అన్నదమ్ములు అండగా ఉంటారనే ధైర్యాన్ని ఆత్మ స్థైర్యాన్నిస్తోందన్నారు. అంతేకాకుండా మనిషికి మనిషి నడుమ సోదరభావాన్ని పెంపొందిస్తుందన్నారు. ఒకరికి ఒకరు తోడుగా ఉండాలనే సందేశాన్ని ఇస్తోందన్నారు.రాజ్‌భవన్‌లో రక్షాబంధన్ వేడుకలు లాంఛనంగా నిర్వహించారు. కోవిడ్ నిబంధనలను అనుసరించి రాజ్‌భవన్ అధికారులు పరిమితులకు లోబడి కొంతమంది పాఠశాల విద్యార్థినిలను ఈ వేడుకలకు అనుమతించారు. వారంతా గవర్నర్ హరిచందన్‌కు రాఖీలను కట్టారు. గవర్నర్ వారికి పలు అంశాలపై మార్గదర్శనం చేశారు. కోవిడ్ పూర్తిగా నివారితమైందని భావించరాదన్నారు. అనారోగ్య సమస్యలు లేకుండా ఉండాలంటే ఫేస్ మాస్కులు ధరించి, జాగ్రత్తలతో ఇంటి వద్దనే పండుగను జరుపుకోవాలని గవర్నర్ హరిచందన్ విజ్ఞప్తి చేశారు.

# సుందర భవిష్యత్తు

జీతంలో రేషియోలో బ్రెజిల్,చైనా, రష్యా వంటి దేశాలతో పోటీ పడుతున్నామన్నారు. రాష్ట్రంలో గ్రాడ్యుయేషన్ 70 శాతం పెంచడానికి కృషి చేస్తున్నామన్నారు. 8,64శాతం ఉన్న జీఈఆర్ రేషియో ప్రస్తుతం 11,03శాతానికి చేరిందన్నారు. ఎస్సీలలోనూ 9.4శాతం పెరిగిందన్నారు. ప్రాథమిక విద్యలో 84.4శాతం నుంచి 99శాతానికి రేషియో పెరిగిందని ఆయన తెలిపారు. ఎటువంటి లంచాలు,వివక్షతకు తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమచేస్తున్నామన్నారు. పేదల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్ని అడుగులైనా ముందుకు వేస్తుందన్నారు.గత ప్రభుత్వ పాలనకు,మన ప్రభుత్వ పాలనకు ప్రజలు తేడాను గమనించాలన్నారు. వారికి దేనిది,నాకున్నది ఆ దేవుని ఆశీస్సులు,ప్రజలందరి చల్లని దీవెనలు అని అన్నారు.ఇంకా తనకు మంచి పనులు చేసే అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నానన్నారు.బాపట్ల శాసన సభ్యులు కోనా రఘుపతి బాపట్ల అభివృద్ధికి కొన్ని అంశాలను కోరడం జరిగిందన్నారు. బాపట్లను జిల్లా కేంద్రంగా మారటం,మెడికల్ కళాశాల రావడం బాపట్ల ప్రజల చిరకాల కోరిక నేరవేరిందన్నారు.అదే విధంగా బాపట్లజిల్లా నూతన కలెక్టరేట్, ఇతర కార్యాలయాల ఏర్పాటుతో బాగంగా ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు 50 ఎకరాలలో నిర్మించడానికి ఆమోదం తెలుపుతూ అభివృద్ధికి నాంది పలుకుతున్నామన్నారు. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నీటి సమస్య శాశ్వతపరిష్కారానికి అదనపు సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు నిర్మాణానికి రూ.18కోట్లు మంజూరు చేశామన్నారు. పేర్లి కాలువ హెడ్ రెగ్యులేటర్ నిర్మాణానికి నిధులు, బాపట్లమున్సిపాలిటిలో మౌలిక వసతుల అభివృద్ధికి రూ.10కోట్లు మంజూరు చేస్తున్నామన్నారు. జగనన్న విద్యాదీవెన వసతి దీవెన,విదేశీ విద్యతో విద్యార్థుల జీవితాలు మారిపోతున్నాయని రాష్ట్ర సాంఘీక,సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు.నేటి తరం విద్యార్థులు డబ్బులు లేక విద్యకు దూరం కాకూడదే ఉద్దేశ్యంతో సిఎం వైఎస్ జగన్ విద్యకు వేల కోట్లు వెచ్చించి పేదవిద్యార్థులకు అసరాగా నిలిచారన్నారు. ఉన్నత విద్యతోనే భవిష్యత్ ఉన్నత స్థాయికి చేరుకుంటుందనే అంబేద్కర్ ఆశయాలను సిఎం అనుసరిస్తున్నారన్నారు.

**బాపట్ల ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన సిఎం వైఎస్ జగన్:**
బాపట్ల ప్రజల చిరకాల కోరిక అయిన బాపట్ల జిల్లాను నేరవేర్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని డిప్యూటీ స్పీకర్ కోనారఘుపతి తెలిపారు. బాపట్ల జిల్లా అనేది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే అంశమన్నారు.అదే విధంగా విద్యా కేంద్రంగా పేరుగాంచిన బాపట్లను వైద్యకేంద్రంగానూ మార్చేలా రూ.510 కోట్లతో వైద్యకళాశాల, 500 పడకలతో వైద్యశాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. బాపట్ల అభివృద్ధికి సిఎం వైఎస్‌జగన్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు.

**బాపట్లజిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి:**
నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లా సర్వతోముఖాభివృద్ధికి జిల్లా యంత్రాంగం సమిష్టిగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులంతా పనిచేస్తున్నారని ఆమె తెలిపారు.అనంతరం జగనన్న విద్యాదీవేన మూడవవిడత కార్య క్రమాన్ని బటన్ నొక్కి 11.22వేలమంది విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాలోకి రూ.694 కోట్లు నగదును విడుదల చేశారు.ఏపి ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొట్టు సత్యనారాయణ, విద్యాశాఖ మంత్రి బొత్ససత్యనారాయణ,రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ,పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్,ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు,ఎమ్మెల్సీ,పార్టీ మహిళా అధ్యక్షురాలు పోతుల సునీత,గుంటూరు జడ్పీచైర్మెన్ క్రిష్టినా ,ప్రకాశం జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ,శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి,ఉండవల్లి శ్రీదేవి, బలరాం,లేళ్ల అప్పిరెడ్డి,కిలారి రోశయ్య,జెడ్పీటిసి పిన్నిబోయిన ఏస్తేరురాణి,మాజీ శాసన సభ్యులు మంతెన అనంతవర్మరాజు,గాదె వెంకటరెడ్డి,వీరాల గోవర్ధనరెడ్డి జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు.



గురువారం న్యూఢిల్లీలో తనకు రాఖీలు కట్టిన చిన్నారులకు త్రివర్ణపతాకాలు బహూకరిస్తున్న ప్రధాని మోదీ

# ఉప్పొంగిన శబరి-గోదావరి

సాయం లేదు,వ్యాపారం లేదు,కూలీ లేదు, రూ.2వేలు ఇస్తె సరిపోతుందా?ఎలా బ్రతకాలి?ఈ బ్రతుకులు మాకొద్దు,ముమ్మలను రోజు ముంచి చంపొద్దు,పరిహారం ఇవ్వండి మా బ్రతుకు మేము బ్రతుకుతాం అంటూ ప్రజల నుండి డిమాండ్ అధికారులకు తీవ్రమైంది.గత నెల 27న ముఖ్యమంత్రి చింతూరు పర్యటనలో సెప్టెంబరునాటికి 41.15కాంటూరులో ఉన్న గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ఇస్తామని చేసిన ప్రకటనతో పోలవరం ముంపు గ్రామాల్లో ఆందోళన మొదలైంది.పార్టీలకు అతీతంగా అందరు తమ గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.పోలవరం నిర్మాణం ప్రారంభానికి ముందు వేసిన ఎఫ్.ఆర్.ఎల్ పెనిమార్కులు,కాపర్‌డ్యాం బ్యాక్‌వాటర్‌కు తీవ్ర వ్యత్యాసం ఉండటంతో సర్వేల్లో మోసం జరిగిందని,ముంపు గ్రామాలను మళ్లీ సర్వే చేయాలని .41.15కాంటూరుతో సంబంధం లేకుండా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురవుతున్న ప్రతి కుటుంబానికి ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని డిమాండ్ తీవ్రమైంది.ఏపి ప్రజల జీవనాడి పోలవరం కోసం జన్మనిచ్చిన గ్రామాన్ని,నడకనేర్పిన వీధులను,ఇళ్ళల్లో సాకిన ఇండ్లను, నేలతల్లిని వరదలతో వదిలి వెళ్లి, మా జీవితాలను త్యాగం చేస్తుంటె మాకు న్యాయం చేయాల్సిన పాలకులు నరకం చూపిస్తున్నారని,ముంపు గ్రామాల ప్రజలు కంట తడిపెడుతున్నారు.గత నెలలో సంభవించిన వరదల్లో సుమారు 47వేల మంది సర్వం కోల్పోగా,వరద తగ్గిన తరువాత ఉన్న ఇండ్లను శుభ్రం చేసుకుంటు ఆటె మళ్ళీ వరద వచ్చి మీదపడటంతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది.దాంతో పోలవరం ముంపు గ్రామాల ప్రజల్లో ఆందోళన తీవ్రమైంది.వరదలతో అతలకుతలం అయిన గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. జూలై 11 నుంచి నేటి వరకు గోదావరి-శబరి నదులు ముంచెత్తటంతో వందల గ్రామాలు నీటమునిగాయి.గత 12సం॥లుగా పోలవరం పరిహారం పేరుతో పాలక ప్రభుత్వాలు ముంపు మండలాల ప్రజలను నిలువునా ముంచుతున్నారు.పోలవరం వద్ద కాపర్‌డ్యాం నిర్మాణంతో వరదపోటు కారణంగా చింతూరు,కూనవరం,వి.ఆర్.పురం,ఎటిపాక మండలాల్లో ముంపు ప్రభావం తీవ్రంగా ఉంది.ముఖ్యమంత్రి జగన్ ఆర్ అండ్ ఆర్ ఇవ్వలంటె రూ॥20వేల కోట్లు కావాలి.కేంద్రం ఇస్తె తప్ప తాను ఇవ్వలేనని చేసిన ప్రకటన తీవ్ర ధుమారాన్ని లేపింది.ఏ గ్రామములో చూసిన ప్రజలు తమకు ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని అధికారులను నిలదీస్తున్నారు.దాంతో అధికారులు సైతం చేసేది లేక ప్రజలను సర్ది చెప్పే ప్రయత్నం చేస్తున్నారు తప్ప ముంపు గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ఇచ్చే దిశగా మాత్రం అడుగులు పడటం లేదు.గత మూడు రోజులుగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం అత్యంత మెల్లగా పెరుగుతూ గురువారం సాయంత్రానికి 53అడుగులకు చేరింది.చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం సుమారు 50అడుగులకు చేరింది. లోతట్టు గ్రామాలు నీటమునగగా,అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దాంతో నాలుగు రాష్ట్రాల సరిహద్దులను కలిపే యన్.హెచ్.30,యన్.హెచ్ 323నీట మునగటంతో ఎపి-తెలంగా-ఛత్తీస్‌ఘఢ్-ఒరిస్సాలమధ్య రాకపోకలు నిలిచిపోయాయి.శబరి నదికి ఎగువన ఒరిస్సా, ఛత్తీస్ ఘడ్‌ల నుండి వరద రావటం,గోదావరికి మహారాష్ట్ర, తెలంగాణాల నుంచి వరద రావటంతో గోదావరి,శబరి పరివాక ప్రాంతాల్లో వరదల అలజడి రేపుతుంది. ప్రభుత్వం 41.15కాంటూరు పేరుచెప్పి కేవలం 16 గ్రామాలకు మాత్రమె ఆర్ అండ్ ఆర్ ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తుంది.దాంతో తమ జీవితాలను పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగం చేస్తున్న 2లక్షల మంది నిర్వాశితులకు అర్ అండ్ ఆర్ ఇచ్చి పూర్తిస్థాయిలో పునరవాసం కల్పించాలని నిర్వాశితులు అందోళన చేస్తున్నారు.పోలవరం పేరుతో ఎపిలో కలుపుకున్న విలీన మండలాలలు ఇప్పుడు ఎపి ప్రభుత్వానికి గుదిబండలా మారే పరిస్దితి ఏర్పడింది.వేలకోట్లు,లక్షల కోట్లు అప్పులు చేస్తున్న ప్రభుత్వాలు పోలవరంకోసం తమ జీవితాలను త్యాగం చేస్తున్న రెండు లక్షల మంది నిర్వా శితుల కోసం రూ॥20 వేల కోట్లతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇచ్చి తమ జీవితాల్లో వెలుగులు నింపాలని ఇక్కడి ప్రజలు చేస్తున్న ఆందోళన న్యాయమైందె.అలాంటి ప్రజలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయటానికి కేంద్రపెద్దలుసైతం పెద్ద మనస్సుచేసుకోని ప్యాకేజి ఇవ్వాలని, ఇక్కడ నిర్వాశిత ప్రజల డిమాండ్‌కు యావత్ రాష్ట్ర ప్రజలు అండగా నిలబడి,కేంద్ర పెద్దలను ఒప్పించి 2లక్షల మంది నిర్వాశితుల జీవితాల్లో వెలుగులు నింపటాకి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేయాలనికోరుకుంటూ

# ధన్‌ఖడ్ ప్రమాణం

ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మరో మాజీ ఉప రాష్ట్రపతి ఎం.హమీద్ అన్సారి, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ వంటి ప్రముఖులు హాజరైనారు. ప్రమాణ స్వీకారానికి ముందు ఉదయమే ధన్‌ఖడ్ రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ సమాధికి వద్ద నివాళులర్పించారు. రాజ్‌ఘాట్‌లో పూజ్య బాపూజీకి నివాళులర్పిస్తూ భారతకు ఆయన చేసిన సేవ, స్ఫూర్తిదాయకమైన ఆయన నిబద్ధతను గుర్తుచేసుకున్నట్టు ధన్‌ఖడ్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. 2019లో పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా రాజకీయాల్లోకి మరోసారి అడుగుపెట్టిన ధన్‌ఖడ్ భారత ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తనకు పోటీగా నిలిచిన అభ్యర్థి మార్గరెట్ అల్వాపై ధన్‌ఖడ్ 528 ఓట్లతో నెగ్గారు. అల్వాకు 182 ఓట్లు వచ్చాయి. ధన్‌ఖడ్ రాజస్థాన్ హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయవాదిగా ఉంటూనే జూనియర్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా చేశారు. ప్రస్తుతం రాజ్యసభ ఛైర్మన్ పదవిని అలంకరించనున్నారు. మొదట జనతాదళ్, కాంగ్రెస్‌లో ఉన్న ధన్‌ఖడ్ 2008లో బిజెపిలోచేరారు. రాజస్థాన్‌లోని జాట్ వర్గానికి చెందిన ఒబిసి, ఇతర వెనుకబడిన కులాలపై ఆయనకు మంచి అవగాహన ఉంది. తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి గవర్నర్‌గా నియమించినప్పటికీ రాజకీయపరంగా ఎదురైన సమస్యలను అంతగా పట్టించుకోకుండా తన బాధ్యతలను కొనసాగించారు. జాట్ కమ్యూనిటీకి చెందిన ధన్‌ఖడ్‌ను కిసాన్ పుత్రగా చెప్పు కొంటూ బిజెపి ఆయనను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిర్ణయించింది. 1989 ఎన్నికల్లో జనతాదళ్ నుండి లోక్ సభకు ఎన్నికవడంతో ఆయన రాజకీయ ప్రయాణం ఆరంభమయింది. రాజస్థాన్‌లోఝున్‌ఝున్, బోఫోర్స్ కుంభకోణం నీడలు ఆయన మీద పడ్డాయి. చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నసమయంలో కొంత కాలం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ధన్‌ఖడ్‌పై రాజకీయంగా దేవీలాల్, మాజీప్రధాని పివినరసింహారావుల వంటి వారి ప్రభావం ఎక్కువగా ఉంది. రాజకీయ రంగంలో కొనసాగుతునే సుప్రీంకోర్టు లాయర్‌గా ప్రాక్టీస్ చేశారు. అంతేకాకుండా ధనకర్ పారిస్‌లోని అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ కోర్టులో సభ్యుడిగా మూడేళ్లకాలం కొనసాగారు. న్యాయవాద వృత్తిని పూర్తిస్థాయిలో నెరవేరుస్తూనే పాలనాధికారాలలోనూ కొనసాగారంటూ బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ధన్‌ఖడ్‌ను కొనియాడారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:11/08/22

DAY - SINGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 274651
2nd Prize Rs.7000/- 80306
3rd Prize Rs.3500/-
21301 28249 29439 33763 34560
45557 53587 76174 85004 90520
4th Prize Rs.200/-
2231 2551 2695 2944 6024 6385 7807
8515 8719 8734
5th Prize Rs.100/-
0046 2423 2989 3290 4323 6117 6421
6492 8408 8647
6th Prize Rs.50/-
0042 1403 2823 4303 5863 8258 9348
0174 1667 3037 4350 6099 8273 9377
0236 1716 3055 4534 6370 8316 9402
0316 1872 3215 4570 6862 8352 9658
0361 1949 3354 4576 6951 8367 9678
0489 2169 3397 4593 7106 8387 9824
0533 2229 3401 4618 7111 8449 9852
0638 2262 3439 4733 7156 8461 9910
0764 2404 3512 4762 7225 8785 9982
0821 2454 3637 5072 7449 8802 9993
0848 2482 3820 5074 7490 8815
0860 2504 3939 5077 7688 8913
0968 2530 3945 5306 7720 9049
1045 2593 4143 5328 7824 9199
1119 2694 4155 5466 8120 9252

DAY - KUIL SERIES Dr No:147
1st Prize Rs.100000/- 437963
2nd Prize Rs.7000/- 13238
3rd Prize Rs.3500/-
02187 06820 15440 15548 17045
59807 69657 69799 79206 80006
4th Prize Rs.200/-
1469 3295 3586 3717 4171 4867 6728
7397 7458 7744
5th Prize Rs.100/-
0089 1994 2502 4500 4609 4705 6529
6565 9218 9274
6th Prize Rs.50/-
0095 1557 3460 4928 6183 7957 9319
0144 1692 3491 5055 6243 8251 9407
0242 1696 3555 5153 6546 8257 9496
0372 1703 3639 5166 6555 8284 9511
0456 1788 3662 5218 6651 8337 9523
0468 1950 3697 5267 6689 8387 9649
0788 2189 3759 5290 6804 8417 9665
0816 2259 4036 5334 6816 8523 9705
0818 2396 4110 5336 6874 8567 9713
0898 2599 4314 5392 7162 8781 9904
0988 2712 4590 5423 7308 8803
1011 3196 4648 5638 7333 9126
1256 3311 4716 5737 7511 9150
1273 3414 4818 5791 7699 9207
1315 3435 4830 6151 7796 9275

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:11/08/22

DAY - ROSA SERIES Dr No:147
1st Prize Rs.100000/- 998324
2nd Prize Rs.7000/- 30516
3rd Prize Rs.3500/-
00798 15615 20750 24552 25421
30233 47904 52782 93629 97124
4th Prize Rs.200/-
0088 0197 0831 2075 3721 4101 5597
6133 7195 9944
5th Prize Rs.100/-
1064 1746 2024 3203 4035 4366 4833
6223 9306 9548
6th Prize Rs.50/-
0042 1692 2774 4832 6064 7436 8688
0162 1741 2902 4868 6127 7541 8710
0180 1759 3259 4880 6388 7658 8947
0280 1924 3267 4930 6396 7735 8965
0326 1973 3487 4944 6526 7742 9121
0383 1981 3725 4963 6652 7785 9235
0385 1986 3843 5066 6743 7822 9702
0573 2125 3871 5162 6817 8020 9837
0893 2170 4049 5197 6838 8131 9856
1053 2210 4071 5335 6970 8289 9913
1145 2225 4103 5621 6987 8428
1243 2289 4265 5797 7032 8442
1300 2449 4291 5964 7199 8451
1380 2480 4328 5992 7249 8671
1534 2715 4474 5999 7402 8686

DAY - DEER SERIES Dr No:147
1st Prize Rs.100000/- 376748
2nd Prize Rs.7000/- 54866
3rd Prize Rs.3500/-
00944 06676 14666 20432 21092
46197 49109 50961 65780 83092
4th Prize Rs.200/-
0369 1059 1393 1557 2110 2160 4105
6355 8266 9385
5th Prize Rs.100/-
0453 1894 1926 4219 5129 7224 8057
8311 8603 8661
6th Prize Rs.50/-
0155 1973 3627 4536 5720 7508 9105
0216 2016 3762 4567 5801 7562 9245
0259 2123 3823 4616 5844 7589 9317
0278 2341 3922 4635 6061 7716 9375
0358 2467 3937 4745 6127 7818 9387
0398 2484 4010 4803 6235 7841 9433
0423 2494 4145 4986 6329 8141 9505
0628 2636 4241 5114 6538 8199 9508
0694 2694 4340 5115 6577 8223 9624
0789 2875 4345 5137 6590 8540 9641
0812 2886 4366 5178 6706 8624
1296 3148 4368 5274 6767 8663
1379 3527 4400 5301 6908 8751
1461 3551 4484 5321 7034 8779
1844 3583 4497 5610 7106 8976

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:11/08/22

DAY - THANGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 125497
2nd Prize Rs.7000/- 17742
3rd Prize Rs.3500/-
03309 06426 18138 28419 46887
78378 80196 83167 85126 96809
4th Prize Rs.200/-
0173 2496 2735 2950 2990 3124 3188
5007 6473 9439
5th Prize Rs.100/-
1534 1998 2455 4890 5850 6241 8391
8739 9178 9443
6th Prize Rs.50/-
0016 1334 2701 3995 5208 6615 7840
0085 1358 2710 4231 5299 6741 8164
0215 1370 2734 4250 5453 6772 8207
0416 1511 2810 4363 5538 6853 8398
0586 1664 2865 4433 5564 7006 9001
0587 1744 2981 4462 5577 7081 9246
0686 1806 3058 4514 5582 7087 9579
0727 1848 3066 4681 5775 7149 9878
0764 1990 3093 4839 5825 7186 9945
0846 2044 3133 4850 5982 7313 9954
0876 2074 3198 4881 6180 7326
1007 2294 3203 4891 6223 7424
1062 2440 3384 4899 6266 7493
1293 2629 3398 5191 6377 7494
1312 2690 3442 5195 6487 7541

DAY - VAIRAM SERIES Dr No:6
1st Prize Rs.50000/- 647382
2nd Prize Rs.7000/- 75715
3rd Prize Rs.3500/-
00469 18704 24722 24837 59508
64022 77838 81690 82257 87346
4th Prize Rs.200/-
0133 0284 0708 2712 3769 3782 4202
4937 8014 9482
5th Prize Rs.100/-
1576 1672 1897 3801 3953 4099 4926
7234 8985 9247
6th Prize Rs.50/-
0342 2502 3687 4967 6722 8239 9084
0390 2589 3732 5050 6841 8311 9150
0536 2653 3745 5102 6940 8317 9315
0628 2866 3991 5149 6989 8410 9416
0747 3017 4047 5313 7172 8435 9428
0881 3024 4066 5364 7341 8441 9453
1491 3071 4209 5743 7369 8444 9506
1543 3156 4217 5880 7453 8449 9702
1648 3183 4267 6005 7930 8468 9778
1764 3218 4306 6177 7964 8634 9949
1809 3306 4426 6199 8107 8746
2152 3356 4436 6321 8116 8772
2248 3404 4652 6438 8179 8822
2333 3527 4654 6488 8202 8888
2485 3543 4792 6687 8208 8917

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:11/08/22

DAY - NALLANERAM SERIES Dr No:147
1st Prize Rs.50000/- 419924
2nd Prize Rs.7000/- 16955
3rd Prize Rs.3500/-
02916 06146 07007 09729 21984
37833 40337 43203 46031 68497
4th Prize Rs.200/-
0144 1603 2030 2449 2893 4081 4554
5020 6005 8949
5th Prize Rs.100/-
0114 0126 0721 1618 2478 5592 7926
8970 9310 9732
6th Prize Rs.50/-
0138 1452 2883 3984 5782 7331 8993
0255 1796 2938 4010 5857 7369 9051
0302 1802 2974 4090 5977 7502 9085
0315 1865 3026 4205 6140 7588 9182
0319 1920 3119 4206 6412 7780 9396
0363 1925 3134 4396 6477 7807 9417
0428 2138 3269 4614 6555 7899 9529
0590 2310 3393 4695 6622 7968 9647
0800 2441 3421 5165 6701 8023 9767
0839 2460 3495 5167 6702 8467 9921
0870 2588 3588 5204 6725 8468
1263 2604 3607 5308 6736 8523
1358 2660 3709 5366 6843 8605
1378 2688 3743 5396 7068 8655
1420 2758 3926 5402 7244 8657

DAY - MANI SERIES Dr No:6
1st Prize Rs.50000/- 531615
2nd Prize Rs.7000/- 75766
3rd Prize Rs.3500/-
14088 22105 31786 34221 49464
63844 70743 84776 90407 96802
4th Prize Rs.200/-
2567 2637 3294 4976 5276 5543 6701
7694 8020 9750
5th Prize Rs.100/-
0940 1836 2877 4313 4967 5227 6443
7789 9104 9298
6th Prize Rs.50/-
0171 1736 3219 4641 6404 8253 9228
0172 1860 3353 4662 6412 8399 9313
0184 1984 3356 4742 6524 8693 9320
0492 2135 3409 5040 6709 8771 9324
0577 2333 3567 5118 6890 8777 9371
0786 2430 3571 5136 6914 8843 9401
0818 2531 3639 5172 7018 8905 9414
0957 2577 3691 5184 7185 8923 9678
0997 2814 3904 5653 7322 8946 9919
1118 2819 4171 5704 7409 8952 9927
1336 2828 4207 5750 7423 8985
1424 2946 4230 5802 7437 9140
1490 2960 4448 5937 7486 9144
1507 3020 4508 6180 7562 9190
1693 3137 4638 6376 7913 9191

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:11/08/22

DAY - KUMARAN SERIES Dr No:147
1st Prize Rs.50000/- 829258
2nd Prize Rs.7000/- 24436
3rd Prize Rs.3500/-
14035 17085 23520 23564 44035
59742 66557 76778 95927 96326
4th Prize Rs.200/-
0577 0819 1097 2781 3993 4527 5400
6375 7818 8855
5th Prize Rs.100/-
0439 0974 1862 2695 3427 4876 6646
8340 9792 9878
6th Prize Rs.50/-
0139 1712 2930 4296 5787 7100 8682
0144 1796 3117 4564 6125 7119 8693
0182 1945 3289 4720 6330 7299 8822
0347 2108 3465 4883 6335 7624 8904
0387 2135 3562 4918 6345 7628 8932
0558 2290 3603 4932 6360 7662 9088
0736 2336 3701 4963 6456 7815 9277
1105 2380 3953 5023 6478 7954 9414
1143 2413 4002 5105 6485 7993 9846
1180 2475 4032 5161 6494 8235 9932
1291 2545 4057 5184 6659 8290
1309 2553 4184 5388 6712 8307
1472 2561 4205 5438 6748 8400
1661 2585 4254 5509 6929 8481
1676 2860 4293 5709 7045 8666

DAY - VISHNU SERIES Dr No:147
1st Prize Rs.50000/- 158874
2nd Prize Rs.7000/- 45256
3rd Prize Rs.3500/-
02067 12282 20578 40631 41161
44746 66737 69092 93469 94310
4th Prize Rs.200/-
0240 0449 0478 3147 3211 5036 5784
7494 7863 9337
5th Prize Rs.100/-
1751 2527 4367 6566 7250 7605 8005
8327 9646 9871
6th Prize Rs.50/-
0062 1705 2916 4170 6272 7704 9147
0116 1860 2929 4265 6339 7728 9213
0119 1867 3001 4481 6350 7870 9255
0316 1940 3041 4508 6467 7892 9328
0384 2047 3104 4641 6512 7916 9425
0419 2079 3176 4766 6654 8029 9447
0495 2081 3183 4816 6659 8051 9490
0543 2112 3227 4858 6778 8194 9845
0557 2314 3351 5396 6818 8235 9856
0721 2650 3389 5540 6874 8398 9892
0735 2662 3586 5581 6980 8473
1140 2735 3600 5630 7126 8507
1173 2770 3606 5905 7400 8637
1349 2836 3796 6040 7595 8659
1452 2867 4164 6203 7602 9084

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:11/08/22

SWARNALAXMI SERIES Dr No:147
1st Prize Rs.50000/- 583369
2nd Prize Rs.7000/- 72143
3rd Prize Rs.3500/-
15241 26714 37411 37847 48233
59545 61616 72829 83939 94603
4th Prize Rs.200/-
0307 0512 0838 1478 2017 3179 5281
5667 6258 9968
5th Prize Rs.100/-
2727 5150 5203 5223 5535 7975 8123
8404 8686 9351
6th Prize Rs.50/-
0125 1806 2974 4190 5096 6669 8282
0318 1822 2981 4203 5099 6677 8301
0453 1915 3002 4305 5104 6752 8475
0649 2071 3170 4317 5242 7101 9001
0789 2314 3199 4321 5491 7113 9246
0841 2379 3241 4392 5575 7217 9305
0934 2567 3300 4409 5712 7337 9469
1021 2642 3307 4423 5820 7638 9534
1083 2681 3395 4613 5922 7841 9692
1277 2693 3437 4779 6046 7902 9849
1293 2694 3440 4862 6095 7918
1386 2698 3540 4885 6098 7925
1428 2821 3676 5063 6192 8175
1437 2835 3857 5067 6330 8257
1679 2913 3954 5083 6435 8271

DAY - LION SERIES Dr No:6
1st Prize Rs.50000/- 647789
2nd Prize Rs.7000/- 93760
3rd Prize Rs.3500/-
14505 25432 36244 47502 58948
69261 69812 71803 82619 93391
4th Prize Rs.200/-
0534 0876 1168 2939 3005 4790 6964
7127 7613 8977
5th Prize Rs.100/-
1726 2841 4306 4855 6165 6585 8471
8879 8955 9831
6th Prize Rs.50/-
0125 1423 2749 4226 5795 7907 9135
0282 1491 2844 4539 5811 7951 9244
0311 1556 3108 4635 5812 8114 9263
0357 1651 3159 4850 6461 8244 9440
0368 1691 3169 4908 6558 8277 9625
0475 1698 3236 4957 6675 8443 9665
0594 1944 3288 5097 6741 8477 9738
0686 1973 3304 5283 6791 8568 9872
0723 2103 3491 5393 6845 8595 9900
0907 2249 3541 5418 6858 8599 9925
0931 2329 3553 5466 6966 8806
1053 2359 3666 5475 7170 8850
1082 2428 3859 5496 7182 9002
1110 2473 3908 5637 7280 9017
1175 2719 4015 5763 7578 9095

# ఉచితాలు, సంక్షేమ పథకాలు రెండూ వేరు వేరు
## సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ఎన్నికల్లో ఉచిత హామీలు, సంక్షేమ పథకాలు రెండు విభిన్న అంశాలని స్పష్టం చేసింది సుప్రీంకోర్టు. ఆర్థిక వ్యవస్థ నష్టపోతున్న డబ్బు, సంక్షేమ చర్యల మధ్య సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఉచిత హామీలు ఇచ్చి నెరవేర్చని పార్టీల గుర్తింపును రద్దు చేయాలని దాఖలైన పిటిషన్లను తోసిపుచ్చింది. అది సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఎన్నికల సమయంలో ఉచిత హామీలు ఇవ్వటాన్ని సవాల్ చేస్తూ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశారు. అలా చేసే పార్టీల గుర్తులు, రిజిస్ట్రేషన్‌ను ఎన్నికల సంఘం రద్దుచేసేలా ఆదేశాలనివ్వాలని కోరారు. ఈ పిల్‌పై విచారణ చేపట్టింది.
భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ, జస్టిస్ క్రిష్ణ మురారీల నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.
ఎన్నికల సమయంలో నెరవేర్చలేని ఉచిత హామీలు ఇచ్చే పార్టీల గుర్తింపును రద్దు చేయడం అనేది అప్రజాస్వామికమని పేర్కొంది ధర్మాసనం. రాజకీయ పార్టీల గుర్తింపు రద్దుఅనే అంశంలోకి వెళ్లదలుచుకోలేదు.
అది అప్రజాస్వామికమైన ఆలోచన. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం. అయితే ఎన్నికల్లో ఉచిత హామీలు ఇవ్వడం తీవ్రమైన అంశం. కానీ చట్టపరమైన అడ్డుకట్టపడేవరకు జోక్యం చేసుకోలేము అని పేర్కొన్నారు సిజెఐ రమణ.

## లంకల్లో వరద కన్నీళ్లు

సార్వాపంట పూర్తిగా లేకుండాపోయింది. ఈ రోజుకూ ఈ గ్రామాల్లో 2 నుండి 4 అడుగులు లోతు నీరు చేలల్లోవుంది. పొన్నపల్లి వద్ద 200 మీటర్ల మేర ఏటిగట్టు గండిపనులు రూ.59 లక్షలతో ముమ్మరంగా చేస్తున్నారు. మళ్లీ వరదలు రావడంతో ఈ పనులకు అంతరాయం ఏర్పడింది. కనకాయలంక, మర్రిలంక, అయోధ్యలంక, లక్ష్మీపురం, బాడవ, యలమంచిలిలంక తదితర గ్రామాలు పూర్తిగా ముంపుబారిన పడ్డాయి. ఓ వైపు భారీవర్షాలతో జిల్లాల్లో యనమదుర్రు, తమ్మిలేరు, పొంగి ప్రవహిస్తున్నాయి. మాధవాయ పాలెం, సరిపల్లి, దర్బరేవు, కాజ, నక్కలకాలువ, నత్తలావ, వెస్ట్ కుక్కులేరు డ్రయిన్‌లు వరదనీటికి పోటెత్తి మళ్లీ గ్రామాలపై విరుచుకుపడుతోంది. జూలై వరదను దాటి వస్తుందా..? రెండు మూడు రోజుల్లో శాంతిస్తుం దాని ప్రజలు చర్చిస్తున్నారు. గత వరదకన్నా మరింత భీకరంగావుంటే ముంపు గ్రామాల్లో జనజీవనం పూర్తిగా అస్థవ్యస్థంగా మారుతుందని ఆందోళన చెందుతున్నారు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డిఎస్పీ శ్రీధర్

## తల నరికిన అత్త

వసుంధరను అతి కిరాతకంగా గొంతు కోసి హత్య చేశారు. హత్య జరిగిన సమయంలో వసుంధర ఇద్దరు కుమార్తెలు పాఠశాలలో ఉన్నారు. అమ్మ మృతి చెందిందన్న విషయాన్ని తెలుసుకొన్న ఇద్దరు పిల్లలు తమ అమ్మ ఎక్కడ అంటూ గుండెలు బాదుకొంటూ కన్నీటి పర్యంతమయ్యారు. పదేళ్లుగా చిన్నారులు నాన్న మృతి చెందడంతో నాన్న లేని లోటును తీరుస్తూ అన్నీ తానై చూసుకొంటున్న అమ్మ కూడా దూరమవ్వడంతో ఆ బిడ్డలు అనాథలుగా మారిన ఘటన చుట్టు పక్కల వారిని కలిసివేసింది. ప్రస్తుతం సుబ్బమ్మను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. కోడలిని చంపడానికి కారణం ఏమిటి, అసలు ఏం జరిగింది అన్నదానిపై పోలీసులు విచారణ చేయాల్సి ఉంది. రాయచోటి పట్టణంలో ఇలాంటి సంఘటన జరగడం మొదటి సారి అని స్థానికులు చర్చించుకుంటున్నారు.

**హత్యకు వివాహేతర, ఆస్తి తగాదాలే కారణం : డిఎస్పి శ్రీధర్**
ఈ హత్య విషయం తెలుసుకొన్న డిఎస్పి శ్రీధర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి హత్యకు వివాహేతర, ఆస్తి తగాదాలే కారణమన్నారు. పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట అర్బన్ సిఐ సుధారకర్‌రెడ్డి, ఎస్‌ఐలు, సిబ్బంది ఉన్నారు.

## వారం - వర్జ్యం

**12-8-2022 శుక్రవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆశ్లేష
పూర్ణిమ ఉ.7-19; పాడ్యమి తె.5-09
ధనిష్ట తె.3-44
వర్జ్యం ఉ.8-54 ల 10-24
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** చిరు వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృషభం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. దేవాలయాలు సందర్శిస్తారు.

**మిథునం:** స్త్రీలకు శుభ యోగం. వృత్తి వ్యాపారస్తులకు బాగుంటుంది.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. భూ తగాదాలు తీరుతాయి.

**సింహం:** వ్యవసాయ భూమి కొనుగోలు చేస్తారు. శుభ వార్తలు వింటారు.

**కన్య:** శుభ కార్యాలకు హాజరవుతారు. క్రయ-విక్రయాలు లాభసాటిగా ఉంటాయి.

**తుల:** ప్రతికూలతలు ఉంటాయి. సంయమనంతో ప్రవర్తించండి. చర్చలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** బ్యాంకు రుణాలు మంజూరు. విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు.

**మకరం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభం.

**కుంభం:** వృద్ధాశ్రమాలకు చేయూతనిస్తారు. విద్యార్థులకు సానుకూలం.

**మీనం:** సాహితీ మిత్రులను కలుసుకుంటారు. నూతన వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మళ్లీ 'అభిషేకం' టిక్కెట్లు ఎప్పటికి?

## ఆనందనిలయం, మహాలఘులోనూ భక్తులను లాగేస్తున్నారు: 'డయల్ యువర్ ఇఓ'లో ఆరోపణ

**తిరుమల, ఆగస్టు 11ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి నిర్వహించే సేవల్లో శుక్రవారం అభిషేకం సేవ ఎంతో విశిష్ట మైనదని, ఆ సేవకు 2004లో డబ్బులు చెల్లిస్తే 2021లో టిక్కెట్ జారీ అయ్యింది. అప్పట్లో కరోనా కారణంగా సేవను రద్దుచేసిన టిటిడి మళ్లీ అభిషేకం టిక్కెట్ ఇవ్వగలరా?అని విజయనగరం నుంచి రమణకుమార్ అనే భక్తుడు కోరాడు. దీనిపై టిటిడి ఇఓ ఎవి ధర్మారెడ్డి సమాధానంగా శ్రీవారి అభిషేకం సేవ టిక్కెట్‌ను 2050వరకు భక్తులు ముందుగానే బుక్‌చేసుకున్నారు. అభిషేకసేవను 150మంది మాత్రమే చూడగలరు. ప్రతి గురువారం తిరుమలలో లక్కీడిప్ ద్వారా 10టిక్కెట్లు కేటాయిస్తారని, గురువారం ఉదయం పేర్లు రిజిష్టర్ చేసుకుంటే టిక్కెట్ పొందవచ్చని తెలిపారు. చెన్నైకు చెందిన మారిముత్తు మాట్లాడుతూ తిరుమల ఆలయం లోపల చిన్నపిల్లలను భుజాలపై ఎత్తుకోవడం వల్ల వెనుక వచ్చే భక్తులకు శ్రీవారు కనిపించడంలేదు. ఆలయంలోపల బంగారువాకిలిలో మహాలఘులోనూ భక్తులను లాగేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన ఇఓ ఆలయంలోపల పిల్లలను భుజాలపై ఎత్తుకోకుండా విధుల్లో ఉండే సిబ్బందికి సూచనలు చేస్తారు. బయట అధిక సంఖ్యలో భక్తులు గంటల తరబడి వేచివుంటారని, స్వామివారిని దర్శనం చేసుకున్న భక్తులు ముందుకు కదలి ఆలయ సిబ్బందికి సహకరించాలని కోరారు. గురువారం ఉదయం



తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం జరిగింది. ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి భక్తులు 18మంది ఫోన్‌ద్వారా తమతమ సూచనలు, సలహాలతోబాటు అభిప్రాయాలు, ఫిర్యాదులు చేశారు. భక్తులు అడిగిన ప్రశ్నలకు, సూచనలకు ఇఓ ధర్మారెడ్డి సానుకూలంగా సమాధానమిచ్చారు. గుంటూరునుంచి భావనారాయణ మాట్లాడుతూ తిరుమలకు వచ్చామని, మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు తీయడానికి కల్యాణకట్టలో రద్దీతో ఇబ్బంది పడుతున్నామన్నారు. మరిన్ని ప్రాంతాల్లో కల్యాణకట్టలను ఏర్పాటుచేస్తే మంచిదని సూచించారు. శ్రీవారి ఆర్జితసేవలను లక్కీడిప్‌లో టిక్కెట్లు పొందలేకపోతున్నామన్నారు. ఇందుకు ఇఓ సమాధనంగా ఆర్జితసేవలకు సంబంధించి మూడునెలలకు ముందుగానే టిక్కెట్ ఆన్‌లైన్‌లో టిటిడి విడుదల చేస్తోంది. ముందుగా పేర్లు రిజిష్టర్ చేసుకుంటే సేవా టిక్కెట్లు పొందే అవకాశం ఉంటుంది. వర్చువల్ సేవ టిక్కెట్లు పొందిన భక్తులకు 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు కూడా అందుబాటులో ఉంచాము. హైదరాబాద్‌కు చెందిన వీరారెడ్డి మాట్లాడుతూ తిరుమలలో గదుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, గదులలో వేడినీళ్లు రావడం లేదని ఫిర్యాదు చేశారు.

ఇందుకు సమాధనంగా ఇఓ ధర్మారెడ్డి కరోనా తరువాత తిరుమలకు భక్తులు ఎక్కువగా వస్తున్నారని, ఉన్న గదులు 30వేలమందికి మాత్రమే వసతి కల్పించగలమన్నారు. వేడినీళ్లకు అన్ని గదుల్లో గీజర్లు ఏర్పాటుచేస్తామన్నారు. మంచిర్యాలనుంచి శ్రీకాంత్ మాట్లాడుతూ తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో అర్చకులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇవ్వకుంటే నెట్టివేస్తున్నారని తెలిపారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో భద్రత సిబ్బంది ప్రవర్తన సరిగాలేదని ఫిర్యాదు చేశారు. ఈ విషయాలపై ఇఓ స్పందిస్తూ స్వామివారి దర్శనాలకు అర్చకులకు డబ్బులు ఇవ్వరాదు. అలా ఎవరైనా అడిగితే చర్యలు తీసుకుంటామన్నారు. పద్మావతి అమ్మవారి ఆలయంలో భక్తుల పట్ల సిబ్బంది మర్యాదగా వ్యవహరించేలా చూస్తామన్నారు. హైదరాబాద్‌నుంచి ఝాన్సీ మాట్లాడుతూ మార్చినెలలో సప్తగిరి మాసపత్రికకు చందా చెల్లించామని, పుస్తకం రావడంలేదన్నారు. ఇఓ సమాధానంగా సప్తగిరిని అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాము, ఆన్‌లైన్‌లోకూడా పాఠకులకు అందుబాటులో ఉంచాము. పుస్తకం అందేలా చూస్తామన్నారు. కల్వకుర్తినుంచి సురేష్‌కుమార్ మాట్లాడుతూ శ్రీవారి దర్శనానికి ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకుని వచ్చామని, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో వేచివుంటే అక్కడ ఉన్న సిబ్బంది డబ్బులు తీసుకుని మాకంటే ముందున్న కంపార్టుమెంట్లలో భక్తులను కూర్చో బెట్టారని ఫిర్యాదుచేశారు. ఈ విషయంపై స్పందించిన ఇఓ ధర్మారెడ్డి సిసికెమెరాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని అన్నారు. పశ్చిమగోదావరి నుంచి పరశురామ్ మాట్లాడుతూ వసతి బుక్‌చేసుకున్న తరువాత తిరుమలకు రాకుంటే రద్దుచేసి రీఫండ్ చేయగలరని కోరారు. దీనిపై ఇఓ గదిని పొందకుంటే రద్దుచేసి సమాచారం ఇస్తే డబ్బులు వెనక్కురీఫండ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, రవాణా జిఎం శేషారెడ్డి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్‌శ్రీదేవి, కేటరింగ్ అధికారి శాస్త్రి, వసతి కల్పన డిప్యూటీ ఇఓ భాస్కర్, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి, విజిఓ బాలిరెడ్డి, ఏపిఆర్ఓ నీలిమారావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రావణ పౌర్ణమిన వేడుకగా గరుడసేవ

**తిరుమల, ఆగస్టు 11ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రమైన శ్రావణపౌర్ణమి ఘడియలో పున్నమి వెలుగుల్లో గురువారం రాత్రి శ్రీమలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకుని సహస్రదీపాలంకరణసేవలో వయ్యారంగా పూజలందుకున్నారు.

అక్కడ నుంచి బయలుదేరి వాహనమండపం చేరుకున్నారు. వాహనమండపం వద్ద ఆలయ అర్చకులు విశేషఅలంకారభూషితుడైన మలయప్పను కొలువుదీర్చి వేదమంత్రాల నడుమ కర్పూర హారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవింద నామ స్మరణల మధ్య గరుడవాహనం మెల్లగా ఆలయం ముందునుంచి కదులుతూ మాఢవీధుల్లో ఊరేగారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, అర్చకులు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఆలయ ఏవిఎస్ఓ అల్లం సురేంద్ర, భక్తులు పాల్గొన్నారు.

## సిఎం జగన్‌ను కలుసుకున్న మాజీ మంత్రి అవంతి



సిఎం జగన్‌ను కలుసుకున్న అవంతి శ్రీనివాస్,ఆయన కుమారుడు శివసందేశ్

**విజయవాడ,ఆగస్టు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి (అవంతి) శ్రీనివాసరావు సిఎం జగన్మోహనరెడ్డిని కలుసుకున్నారు.గురువారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో అవంతి శ్రీనివాస్ భేటీ అయ్యారు.ఈ భేటీలో శ్రీనివాస్ కుమారుడు అవంతి సంస్థల వైఎస్ చైర్మన్ శివసందేశ్,అవంతి సంస్థల ఎండీ శ్రావణ్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఇప్పటి వరకు శివసందేశ్ పెద్దగా క్రియాశీలక రాజకీయాల్లో పాల్గొన్న దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో సిఎం జగన్‌తో అవంతి శ్రీనివాస్ బేటీ రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.ఇప్పటి వరకు కుటుంబ వ్యాపారాలకు పరిమితమైన శివసందేశ్‌ను అవంతి శ్రీనివాస్ రాజకీయాల్లోకి తన వారసునిగా దించే అవకాశాలున్నాయంటూ ఇటీవల ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అవంతి, సిఎం జగన్‌తో బేటీ రాజకీయంగా చర్చ్ఛంశంగానే మారింది.

## ఘనంగా ఇంటింటికీ జాతీయజెండా కార్యక్రమం

**శ్రీకాకుళం, ఆగస్టు 11 ప్రభాతవార్త:** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో 75 సంవత్సరాలు స్వాతంత్ర్య మహోత్సవాలను పురస్కరించుకుని దేశ నలుమూలల నిర్వహిస్తున్న ఆజాదీకా అమృత మహోత్సవ్‌లో భాగంగా త్రివర్ణ పతాకాల ర్యాలీలో ఉత్తరాంధ్ర టిడిపి ఇంచార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, పలాస నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష పాల్గొన్నారు. పలాస ప్రభుత్వ కళాశాల నుండి కాశీబుగ్గ 3 రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహిం చారు. మధ్యలో గల సర్దార్ గౌతు లచ్చన్న, మహాత్మాగాంధీ, అంబేద్కర్, ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు అలంకరించి ఘన నివాళి అర్పిం చారు. ఈ ర్యాలీలో 500 మంది జాతీయ జెండా లను పట్టుకొని దేశభక్తితో నినాదాలుచేస్తూ సాగారు. మహాత్మాగాంధీ విగ్రహం వద్ద బుద్దా వెంకన్న మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులను గుర్తు చేసుకొని గౌరవించడం మన కర్తవ్యమని, శ్రీకాకుళం జిల్లా నుండి ప్రముఖ స్వతంత్ర సమరయోధులు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న గారు త్యాగాలు అభినందనీయమన్నారు. దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన వారిలో ఒకరని గుర్తు చేశారు. గౌతు శిరీష మాట్లాడుతూ ఎంతో మంది త్యాగ ఫలం ఈనాడు మన ఆనందానికి కారణమని పేర్కొ



న్నారు. ప్రతి ఒక్క స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకొని గౌరవించడం మన బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి జిల్లా అధ్యక్షులు చౌదరి బాబ్జీ, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి విఠల్, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు శశిభూషణ్, మండల అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, లక్ష్మణ్‌సంతోష్, దుర్యోధన, రుద్రయ్య, మోహనరావు, రమణ, గాలి క్రిష్ణ, రవిశంకర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



### బ్రహ్మోత్సవాలకు ముందు
## శ్రీవారి పుష్కరిణి మరమ్మతులు

**తిరుమల,ఆగస్టు 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో భక్తులు విశ్వాసంగా భావించి పుణ్యస్నానాలాచరించే పవిత్రపుష్కరిణిని శ్రీవారి బ్రహ్మోత్సవాలకు నెలరోజుల ముందు మరమ్మతులు చేయడం పరిపాటి. ఇప్పటికే తిరుమలలో పుష్కరిణిని మూసివేసిన టిటిడి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ విభాగం అధికారులు మరమ్మతులు, నీటిపైపులు మార్పు, పుష్కరిణి అడుగుభాగంలో రంగులు అద్దడం, చుట్టూ అభివృద్ధిపనులు చేపట్టడం వంటి పనులు మొదలుపెట్టారు. దీంతో గత పదిరోజుల నుంచి ఈనెలాఖరు వరకు పుష్కరిణిలోనికి భక్తులను అనుమతించరు. భక్తులు పవిత్ర స్నానాలకు పడమరవైపు నీటికొళాయిలు ఏర్పాటు చేశారు. అంతేగాక ప్రతిరోజూ సాయంత్రం మలయప్ప ఊరేగింపులో పుష్కరిణి హారతి కూడా రద్దుచేశారు.పుష్కరిణిలో పూర్వం ఏడులోకాలకు ప్రతీకగా ఏడు బావులు ఉండటం విశేషం. ఈ బావులను ఇప్పుడు గమనించవచ్చు.

## 21న నవీ ముంబైలోని ఉల్వేలో శ్రీవారి ఆలయ నిర్మాణం

### భూమిపూజ క్రతువులు ఆరంభం



**తిరుమల,ఆగస్టు 11ప్రభాతవార్తప్రతినిధి:** దేశ వాణిజ్యరాజధాని ముంబైనగరంలోని నవీముంబై ఉల్వేలో టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించనుందని , ఇందుకు 21వతేదీ భూమిపూజ చేపట్టనున్నట్లు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఈ భూమిపూజకు ముందు నవీ ముంబైలో ఇప్పటికే వైఖానస ఆగమశాస్త్రోక్తంగా ఆలయానికి సంబంధించిన క్రతువులు ఆలయప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు. నవీముంబైలో ప్రధాన ఆలయం వ్యయం 100కోట్లుకాగా మిగిలిన నిర్మాణాలు మరో 100 కోట్లు అవుతాయని అంచనా వేశామన్నారు. వీటన్నిటినీ రేమాండ్ అధినేత గౌతమ్‌సింఘానియా ఇవ్వడానికి ముందుకు వచ్చారన్నారు.

## గదుల ఆక్యుపెన్సీ 180శాతం

### తిరుమలలో వసతి ఇబ్బంది అనివార్యం

**తిరుమల,ఆగస్టు 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వెంకన్న దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు వసతి కల్పించేందుకు టిటిడి అధికారులు సిద్ధంగా ఉంటారని, ఉన్న 7వేల గదులు మాత్రమేనని, అయినా 180శాతం గదుల కేటాయింపు, వినియోగం జరుగుతోందని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. రోజుకు 70వేల మందివరకు భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారని, అయితే 35వేల మందికి మాత్రమే గదులు కల్పించగలమన్నారు. తిరుమలకు వచ్చే భక్తులందరికీ వసతి ఏర్పాటు చేయడం గతంలోనూ, ఇప్పుడు, రానున్న రోజుల్లో కష్టమన్నారు. తమకు కేటా యించిన గదులను భక్తులు దర్శనం తరువాత ఖాళీ చేసి వెనక వచ్చిన భక్తులకు అవకాశం కల్పించాలన్నారు. రానున్న రోజుల్లో నూతనంగా భవనాలు నిర్మించేందుకు వీలులేదని హైకోర్టు ఆదేశాలున్నాయన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తులకు ప్రాధాన్యత

## అన్ని ప్రివిలేజ్డ్ దర్శనాలు రద్దు

### టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల, ఆగస్టు 11ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సెప్టెంబర్‌మాసంలో 27వతేదీ నుంచి మొదలుకానున్న శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తులకు ప్రాధాన్యతకల్పిస్తున్నట్లు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. సర్వదర్శనాలకే పెద్దపీట వేస్తామని, అన్ని ప్రివిలేజ్ దర్శనాలు రద్దుచేశామని చెప్పారు. సెప్టెంబర్ 27నుంచి మొదలయ్యే సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో 26న అంకురార్పణ, 27న ధ్వజారోహణం, సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పట్టువస్త్రాలు సమర్పించడం జరుగుతుందన్నారు. తొలిరోజురాత్రి పెద్దశేషవాహనసేవ, అక్టోబర్ 1న గరుడసేవ, 2న స్వర్ణరథం, 4న రథోత్సవం, 5వతేదీ ఉదయం చక్రస్నానం ప్రధాన ఘట్టాలన్నారు. గురువారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం ముందు భక్తులతో కాసేపు ముచ్చటించారు. కరోనా కారణంగా రెండు సంవత్సరాల తరువాత తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు భక్తుల మధ్య ఆలయ మాఢవీధుల్లో వాహనసేవలు నిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తున్నామన్నారు. సామాన్యభక్తులకు పెద్దపీట వేస్తూ సర్వదర్శనం మాత్రమే ఉంటుందన్నారు. 300రూపాయలు ప్రత్యేక దర్శనాలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలు అన్నీ రద్దుచేస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలు ఉదయం 8గంటలకు,రాత్రి 7గంటలకు మొదలవుతాయన్నారు. తిరుమలలో అఖండ హరినామసంకీర్తన తిరిగి ప్రారంభమైందన్నారు. తిరుపతిలోనూ గదుల బుకింగ్ చేసుకున్న భక్తులకు కంప్లయింట్ ట్రాకింగ్ సిస్టమ్ అమలుచేస్తున్నామన్నారు.నెల్లూరులోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో ఈనెల 16నుంచి 20వ తేదీ వరకు వెంకన్న వైభవోత్సవాలు జరగనున్నాయన్నారు. తిరుమలలో ఈనెల 19న గోకులాష్టమి, 20వతేదీ ఉట్లోత్సవం వేడుకగా నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో టిటిడి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, వసతి కల్పన డిప్యూటీ ఇఓ భాస్కర్, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి, తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రికి సంగీత సేవలందించండి!



శివయ్య సేవలో పాల్గొన్న కీరవాణికి స్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని అందిస్తున్న దృశ్యం

## ఎంఎం కీరవాణికి విన్నపం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో అంగరంగ వైభవంగా 13 రోజుల పాటు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సంగీత సేవలందించాలని ప్రముఖ సినీ సంగీత దర్శకులు,నటులు, గాయకులు ఎం.ఎం.కీరవాణిని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అభ్యర్ధించారు. గురువారం కీరవాణి కుటుంబసభ్యులతో శివయ్య సేవలో పాల్గొన్నారు.కీరవాణి కుటుంబసభ్యులతో శివయ్య దర్శనానికి వచ్చారు.వారికి ఆలయ మర్యాదలతో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారి సహచర బోర్డు సభ్యులు స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి అమ్మవార్లను ప్రత్యేక దర్శనం చేయించిన వారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు. చైర్మెన్ తన ఛాంబర్‌లో కీరవాణితో మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను 13రోజుల పాటు నిర్వహించటం ఆనవాయితి. ఈ ఉత్సవాల్లో నటరాజు అయిన శివయ్య సన్నిధిలో సంగీతానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు.సినీ ప్రముఖ గాయకులు, సంగీత దర్శకులతో కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నామని కీరవాణికి వివరిస్తూ రాబోవు శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో మీ సంగీత కార్యక్ర మాల్ని ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. చైర్మెన్ అభ్యర్థనతో సంతసించిన కీరవాణి శివయ్య చల్లని దీవెనలతో తప్పక నాటి పరిస్థితిని బట్టి సహాకరిస్తామని వివరించారు.ఈ సందర్భంగా కీరవాణి ధర్మకర్తల మండలి చైర్మెన్‌తో కలసి ధూర్జటి కళాప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ పర్య వేక్షణాధికారి శ్రీనివాసరాజు, ఆలయ అర్చకులు, వైఎస్సార్సీ కార్యకర్తలు బాల, సునీల్, తేజ, గిరి పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో నాసిరకం మందుల అమ్మకాలు

**సచివాలయం, ఆగస్టు 11, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో నాసిరకం మందులు అమ్మటంతో పాటు అధిక ధరలకు విక్రయిస్తూ రోగులను దోచుకునే ప్రక్రియ కొనసాగుతుంది.మందుల దుకాణదారులతో జిల్లా మందుల తనిఖీ అధికారులు మిలాఖత్ కావటంతో వారిని నియంత్రించే పరిస్థితి లేకపోవడంతో ఇష్టానురాజ్యంగా అర్హత ఉన్నా లేకున్నా మందుల దుకాణాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ప్రాంతంలోనూ దుకాణదారుల యజమానుల సంఘం ఆధ్వర్యంలో నెలవారి మామూళ్లతో పాటు తనిఖీ రాకుండా ప్రత్యేక ప్యాకేజీలు అంది స్తుంటారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్యులతో దుకాణదారులు వారి వాటాలు మాట్లాడుకోవడంతో పాటు తనిఖీ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో వినియోగదారులను మోసం చేస్తున్నారు. కనీసం ఒక్క దుకాణంలో సైతం అర్హతలున్న వ్యక్తులు మందులు విక్రయించని పరిస్థితి కనిపిస్తుంది.ఈ విధంగా ఎవరి వాటాలు వారికి చేరటంతో వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు ఏ విధమైన చర్యలు చేపట్టటం లేదని ఆకారణంగా ఇష్టానురాజ్యంగా దుకాణ దారులు మాఫియాగా తయారవుతున్నారు. ఇంకా నిర్ధారణ కేంద్రాల పరిస్థితి చెప్పనవసరంలేదు సంబంధం లేని పరీక్షలు చేపిస్తూ రోగులను దోచుకుం టున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య శాఖాధికారులు,మందుల నియంత్రణ తనిఖీ అధికారులు సకాలంలో స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో జరిగే వైద్య మాఫియాలను అరికట్టాలని కోరుతున్నారు.ప్రతి జిల్లాలోను డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌లు వారం వారం తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అర్హతలేని దుకాణాలను నకిలీ సర్టిఫికేట్స్‌ను ఉపయోగిస్తూ లైసెన్స్‌లు పొందినవారిపై దుకాణాల నిర్వాహకులు అద్దె అర్హత పత్రాలతో నిర్వహించే వారిపై కఠినంగా చర్యలు చేపట్టాలని ప్రజానీకం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సూక్ష్మనందికి వెండి కవచం బహూకరణ



**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని సేవలో నిత్యం నిమగ్నమై భక్తులకు కనువిందుచేస్తున్న సూక్ష్మనందికి చెన్నై వాసులు వెండి కవచాన్ని బహూకరించారు. గురువారం ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులకు ఈ వెండి ఉరువులను అందించారు. శ్రీకాళహస్తీశ్వరుని సేవలో నిత్యం తరిస్తున్న చెన్నై వాసులు శైలేంద్ర కుటుంబీకులు గర్భగుడి ఎదురుగా ఉన్న సూక్ష్మనంది ప్రాధాన్యతను ఇక్కడి ఆలయ అర్చకులతో తెలుసుకున్నారు. ప్రతినిత్యం సేవలందుకుంటూ భక్తులకు దర్శనమిస్తున్న సూక్ష్మనందికి సుమారు రూ. 3లక్షలు విలువ చేసే వెండి కవచాలను తయారు చేయించారు.వాటిని గురువారం ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న శైలేంద్ర కుటుంబ సభ్యులు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు తమ మొక్కు గురించి అందిస్తున్న వెండి కవచాన్ని గురించి వివరించారు. ఆయన ఆలయ డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు మున్నారాయల్, జయశ్యాం రాయల్, పసలసుమతి, రమాప్రభ, సునీత, లక్ష్మయ్య ప్రత్యేకాహ్వానితులు పవన్‌కుమార్, కిషోర్‌లు హాజరు కాగా వెండి కవచాలను అందించారు. వారికి ఆలయంలో స్వామి అమ్మవార్ల వద్ద ప్రత్యేక దర్శనాలు ఏర్పాటుచేసారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందించారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

| S.No | Tender Notice No. | No of Works | Value of Works | Tender Downloading | Closing Date | Contact No |
|---|---|---|---|---|---|---|
| 1 | T.N.No.07/2022-23/CE(GVMC)/SE(W1)/EE-I(BML)/DB, Dt:08-08-2022 | 1 No | Rs.241.70 Lakhs | 12-08-2022 | 26-08-2022 | 9948525297 |
| 2 | SH.T.N.No.28/2022-23/SE-W/EE-II(Works)/DB, Dt:06-08-2022 | 01 Work | Rs.1,04,18,221.00 | 08-08-2022 | 16-08-2022 | 9948525297 |
| 3 | T.N.No.05/2022-23/GVMC/CE/SE(P-III)/EE(PD-IV)/DB, Dt:06-08-2022 | 01 (One) | Rs.795.62 Lakhs | 06-08-2022 | 22-08-2022 | 0891-2746301 |

Note: Further details at http://www.tender.apeprocurement.gov.in For Commissioner

POONAWALLA FINCORP

పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్
(గతంలో మాగ్మా లిమిటెడ్)
నమోదిత కార్యాలయం : 601, 6వ అంతస్తు, జీరోవన్ IT పార్క్, SR.No.79/1, ఘోర్‌పాడి, ముంధ్వారోడ్, పూణె 411036.

అనుబంధం IV (రూల్ 8(1) చూడండి) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (ఇక పై "సదరు చట్టం"గా రిఫరు చేయబడును) క్రింద పై కార్పొరేట్/నమోదిత కార్యాలయం యొక్క (గతంలో మాగ్మా ఫిన్‌కార్ప్)గా పిలువబడే పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి దిగువ సంతకందారు అయినందున సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా రుణగ్రస్తులు బకాయి పడిన మొత్తాన్ని చెల్లించాల్సిందిగా రూల్ 3 ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.
సదరు రుణగ్రస్తులు బకాయి పడిన మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున దిగువ అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యందు సెక్షన్ 13 (4) క్రింద రూల్ 8 ద్వారా చదువదగు విధంగా 10వ ఆగస్టు, 2022 రోజున సదరు ఆస్తిని స్వాధీనం చేసుకోనడం జరిగిందని రుణగ్రస్తులకు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు జారీ చేయడమైనది.
కావున రుణగ్రస్తులు మరియు సాధారణ ప్రజానీకం ఇందుమూలముగా గమనించదగునది ఏమనగా సదరు ఆస్తి యందు ఎటువంటి లావాదేవీలు జరుపరాదు, ఒకవేళ అలా చేసినట్లయితే, పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ (గతంలో మాగ్మా ఫిన్‌కార్ప్ లిమిటెడ్) వారికి బకాయి మొత్తాన్ని వడ్డీతో సహా చెల్లించవలసి యుంటుంది.
సదరు చట్టం యొక్క విభాగము 13 ఉప విభాగము (8) క్రింద, తనఖా పెట్టబడిన ఆస్తిని విడిపించుకొనవచ్చునని రుణగ్రస్తులు తెలియజేయబడుచున్నారు. స్వాధీనం చేసుకొన్న ఆస్తుల వివరములు దిగువన ఇవ్వబడినవి.

| క్ర సం. | రుణగ్రహీతల పేరు | ఆస్తి వివరణ | స్వాధీనతా తేది | డిమాండ్ ప్రకటన చట్టబద్ధ తేదీ | డిమాండ్ ప్రకటన మొత్తం (రూ.లు) |
|---|---|---|---|---|---|
| 1 | గంగా సైకం శ్రీనివాసరావ్ సైకం | విజయవాడ సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా పరిధి యందు కొత్త అసెస్‌మెంట్ నెం.110072, పాత అసెస్‌మెంట్ నెం.14440, అసెస్‌మెంట్ నెం. 1990 H.N.T.S. No.771, బ్లాక్ నెం.28, మునిసిపల్ వార్డు నెం.17, రెవెన్యూ వార్డు నెం.8, గాంధీనగర్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. యందు గల 50.0 చ.గజములు లేదా 41.806 చ.మీటర్ల విస్తీర్ణంలో గల ఇం.నం.26 23-2 యొక్క భాగము. సరిహద్దులు: తూర్పు: సుందరామ వీధిగా పిలువబడే మునిసిపల్ రోడ్డు. దక్షిణం: పి.గురువమ్మకు చెందిన ఆస్తి కొంత మరియు కొంత మొత్తంలో కె.వీరాస్వామికి చెందిన ఆస్తి,పడమర: వి.పూర్ణచంద్రరావుకి చెందిన ఆస్తి, ఉత్తరం: ఎ.వెంకటసుబ్బారావుకి చెందిన భవనము. | 10.08.2022 | 14.02.2022 | లోన్ నెం. HL/0053/H/ 14/000084 రూ. 27,66,821.94. (రూపాయలు ఇరవై ఏడు లక్షల అరవై ఆరువేల ఎనిమిది వందల ఇరవై ఒక్కటి పైసలు తొంభై నాలుగు మాత్రమే), 15.55% వడ్డీతో సహా 14.02.2022 నాటికి చెల్లించాల్సినది. |

ప్రదేశం : విజయవాడ
తేదీ : 12.08.2022

సం/- అధీకృత కార్యాలయము
పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ తరపున
(గతంలో మాగ్మా ఫిన్‌కార్ప్ లిమిటెడ్)

వార్త

చెడును ఉపేక్షించడం అంటే, మంచిని నిర్లక్ష్యం చేయడం అన్నమాట.

-టాల్‌స్టాయ్

# చిత్తశుద్ధిలేని చట్టాలెందుకు?

'ఒర్లి ఒర్లి వారుపోతారు వందుకతినివీరు పోతారు' అన్నట్లుగా బాలకార్మికవ్యవస్థ నిర్మూలనకు చట్టాలమీద చట్టాలు చేస్తున్నా, కఠిన శిక్షలుతప్పవని ప్రకటనలు, హెచ్చరికలు చేస్తున్నా అవేవీ ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నాయి. వజ్రోత్సవ వేడుకలు దేశవ్యాప్తంగా ఎంతోఘనంగా జరుపుకుంటున్నా ఇప్పటికీ ఆటపాటలు, చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాదిమంది బాలల జీవితాలు కళ్లముందు బుగ్గిపాలవుతున్నాయి. పాలకుల మాటలు నీటిమూటలు అవుతున్నాయి. పాతచట్టాలకు మరింత పదునుపెట్టి, పకడ్బందీగా సరికొత్త చట్టాన్ని తీసుకువచ్చామని నేతలు చెప్పుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒకమార్గంలో ఈవ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. దీనికితోడు గత రెండు, మూడేళ్లుగా కరోనా రక్కసిసృష్టించిన బీభత్సంతో లక్షలాది మంది పాఠశాలలకు వెళ్లే బాల బాలికలు మళ్లీ ఈకూపంలోకి చేరుకున్నారు. ఏళ్లతరబడి మగ్గుతున్న బాలకార్మికులను ఆ కూపంనుంచి బయటకు తీసుకువచ్చినా వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. మరోకపక్క స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ మొదలు నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు బాలలపట్ల అత్యంత ప్రేమానురాగాలు చూపేవారే. ఈ బాలలే రేపటి భావి భారత పౌరులని వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించినవారే. ఆ దిశలోఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. అంతెందుకు రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మికుల వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. పద్నాలుగు సంవత్సరాలలోపు వయసుగల బాలబాలికలను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ) అధికరణ కూడా అదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనిలో పెట్టుకోకూడదని, రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలకు వయసుకు మించిన భారం అప్పగించకూడదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. మరొకపక్క ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమలు, గనులువంటి ప్రదేశాల్లో బాలకార్మికులను నియమించరాదని మరో చట్టాన్ని కూడా తీసుకువచ్చారు. రాజ్యాంగం నిర్దేశాలు, చట్టాలు అంతస్పష్టంగా ఉన్నా అంతగా ఫలితాలు లేకపోవడంతో వ్యవస్థలో మార్పులు లేకపోగా మరింత పెరుగుతుండడంతో 1986లో పద మూడు వృత్తులకు సంబంధించి పదిహేడురకాల పనులు చిన్న పిల్లలతో చేయించకూడదని మరొక చట్టాన్ని తీసుకువచ్చారు. ఈ చట్టానికి విరుద్ధంగా బాలకార్మికులను పనిలో నియమించ కున్నవారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అయినా ఆశించిన ఫలితాలు చేకూరకపోవడంతో 1994లో ఆందోళన చెందిన ఆనాటి కేంద్రప్రభుత్వం పటిష్టమైన చర్యలకు నడుంకట్టింది. రెండువేల సంవత్సరం నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించగలమని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుం టున్నట్లు ప్రకటించారు. అవి కూడా కాగితాలకే పరిమిత మయ్యాయి. రోజురోజుకు పెరిగిపోతున్న బాలకార్మికుల సంఖ్యను, పరిస్థితిని చూసిఆందోళన చెందిన దేశ అత్యున్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. దీంతో కేంద్రప్రభుత్వం మళ్లీ సమీక్ష జరిపిఉన్న చట్టాలతో బాలకార్మిక నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయడం సాధ్యంకాదని భావించి 2006 అక్టోబరు పదోతేదీన మరో కొత్తచట్టాన్ని తీసుకువచ్చింది. దేశ వ్యాప్తంగా ఇళ్లల్లో పనిచేస్తున్న లక్షలాదిమంది బాలకార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించే చర్యలకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే ఇళ్లలోనూ, హోటళ్లలోనూ, రెస్టారెంట్లు, బార్‌లలో పనిచేసే బాలకార్మికులకు విముక్తి కలిగించడమే కాదు ప్రత్యామ్నాయం చూపాలని ఆశించారు. ఇందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని బాలలను పనిలో నియమించుకునే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానాతోపాటు జైలుశిక్ష కూడా విధించే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. కానీ ఈ చట్టాన్ని అమలు చేయడానికి అవసరం మేరకు సిబ్బంది లేకపోవడంతో ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. అప్పట్లో ఇళ్లల్లో, హోటళ్లలో, రెస్టారెంట్లలో, ఇటుకబట్టీల వద్ద పనిచేస్తున్న కార్మికులను కొందరిని బయటకు తీసుకువచ్చారు. వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ ఆ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఆ బాలలకుకానీ, ఆ కుటుంబ సభ్యులకు కానీ సంతృప్తిని ఇవ్వలేకపోయాయి. తిరిగివారు అదేకూపంలోకి ఏదోఒక రూపంలో వెళ్లిపోయారు. పునరావాసం కోసం రికార్డుల్లో రెసిడెన్షియల్ బ్రిడ్జ్‌సెంటర్లు ఎంతో విజయవంతంగా పనిచేస్తున్నాయని చెప్పుకున్నా వాస్తవాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. ప్రమాదాల్లో బాలకార్మికులు మరణిస్తున్న సంఘటనలు దేశవ్యాప్తంగా ఎన్నోచోటుచేసుకుంటున్నాయి. నేతలు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలి. చట్టాలుఎన్ని తెచ్చినా ఒరిగేప్రయోజనం ఉండదు. వాటిని త్రికరణశుద్ధిగా అమలుచేసే సిబ్బందే అవసరం. దీనికితోడు లేత వయసులో చదువుసంధ్యలతో, ఆటపాటలతో కళ్లముందు ఉండవలసిన పిల్లలను ఎక్కడోకనిపించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక సంక్షోభానికి గురవుతుంటారో ఒక్కసారిమనసు పెట్టిఆలోచించాలి. అందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆకోణంలో ఆలోచిస్తే కొంత వరకైనా ఈసమస్యకు పరిష్కారం లభిస్తుంది. అంతేకానీ మూలాలను వదిలిచట్టాలు తెచ్చుకుంటూ ప్రకటనలు ఇచ్చుకోవడం అంటే మనల్నిమనం మోసం చేసుకోవడమే.

శారీరక సౌందర్యం ఎంత ఉన్నా, హృదయ సౌందర్యం లేకపోతే అదంతా వ్యర్థమే.



వివేకానందుడు

ఎన్నో కష్ట,నష్టాలు అనుభవించిన తరువాత కాని మనిషికి వినయం, వివేకం రాదు.



ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు

### సమాజంలో మార్పు అవసరం

ప్రభుత్వం సమాజంలో మార్పుల కోసం ఏమైనా కొత్త విధానాలు ఆచరణలోకి తెచ్చేముందు ప్రజలకు వాటిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. తిరుమలలో సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం కొరకు ప్రయాణికులను, భక్తులను అలిపిరి వద్దనిలిపి ప్లాస్టిక్ వస్తువులను పట్టుకునే సెన్సర్‌ద్వారా ప్రత్యేకంగాగుర్తించి ప్లాస్టిక్ వస్తువు అంటే అక్కడే వదిలేయమంటున్నారు. ప్రభుత్వం ప్లాస్టిక్ రహిత సమాజాన్ని కోరుకోవడం అభినందనీయమే కానీ నేడు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన రాహిత్యం వలన ప్లాస్టిక్ రహిత వస్తువులు ఏమి ఉంటాయో వాటిని ఎలా గుర్తించాలో తెలియని పరిస్థితి చాలా మందికి ఉంది. తిరుమల వెంకన్న స్వామి దర్శనానికి వచ్చే సమయంలోఇలాంటివి ఆచరణలోకి తెస్తే భక్తులు ఆందోళనకు గురవుతారు. ఇలాంటి ఆంక్షలుతిరుమలలో పెట్టేముందురాష్ట్రమంతా పేపర్ వస్తువులపై ప్రజలకు అవగాహన కల్పించాలి.

-పద్మనాభుని మణిదీప్, ఊటుకూరు

### బస్‌స్టాండ్‌లు నిర్మించాలి

నూతన మండలం అయిన టేకుమట్ల మండల కేంద్రంలో బస్‌స్టాండ్ లేకపోవడం వలన బస్‌లు ప్రధాన రహదారి మీద గల సెంటర్ మీద ఆగుతున్నాయి. తద్వారా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. టేకుమట్ల మండలం నుండి కరీంనగర్ జిల్లా జమ్మికుంట హుజురాబాద్, కరీంనగర్‌కి పెద్దపల్లి జిల్లా మంథని, గోదావరి ఖని, రామగుండంప్రాంతాలకు ప్రజలరాకపోకలు సాగిస్తూ ఉంటారు. మండల కేంద్రంలోని రహదారి మీదనే చిరువ్యాపారాలు చేసే పండ్ల దుకాణం, కూరగాయల షాప్‌లు పెట్టుకుని విక్రయాలు సాగిస్తూ ఉంటారు. ప్రయాణీకుల ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణమే బస్‌స్టాండ్‌ని నిర్మించాలి.

-కె.సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రజలకు శాశ్వత ఉపాధి కల్పించాలి

ప్రజలకు కావాల్సింది ఉపాధి, నాణ్యమైన సరుకులు, మేలు రకం ఎరువులు, ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్య, కనీస మౌలిక సౌకర్యాలు అంతే కానీ ఉచిత పథకాలు, తాయిలాలు కావు. యేటా వేల కోట్లు ఖర్చుపెడుతున్నా అర్హులైన వారికి అందుతున్న ప్రయోజనం చాలా తక్కువ. అట్టడుగు వర్గాల ప్రజలకు ఫలాలు అంది అభివృద్ధిచెందితే సంక్షేమ పథకాలు విజయవంతమైనట్లు ఆదిశగా ప్రభుత్వాలు కృషి చేయాలి.

-పి. బాలాజీరావు, హన్మకొండ

### పెరుగుతున్న పరువు హత్యలు

ఇటీవలకాలంలో దేశంలో ముఖ్యంగా ఉత్తర భారతంలో పరువుహత్యల పేరిట వందలాది యువతీయువకులను హతమారుస్తుండడంఆందోళనకర పరిణామం. వర్గం, కులం, రెండూ మానవ కల్పితాలు. పైగాభారత రాజ్యాంగంలో కులం, మతం, ప్రాంతం, జాతి, భాషలకు సంబంధించి బేధాభావం లేకుండా ఎవరు ఎవరినైనా వివాహం చేసుకునే అవకాశం ఉంది. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, రిజర్వేషన్లను అనుభవిస్తున్న వారే తమ పిల్లలు కులాంతర, మతాంతర వివాహాలు చేసుకుంటే సహించలేక పరువుహత్యలకు పాల్పడుతున్నారు. వర్గం, కులాధిపత్య సంకుచిత చట్టంలో బిగుసుకుపోయి తమ ఆలోచనలకు విరుద్ధంగా వివాహాలు చేసుకునే వారిపై పరువు హత్యలకు పాల్పడి వారి పసిజీవితాలను ఆదిలోనే తుంచి వేయడం ఎంత అమానుషం? ఈ పరువు హత్యలకు స్థానిక ప్రజా ప్రతినిధుల ప్రోత్సహం ఉంటోందని జరిగిన సంఘటనల ద్వారా తెలుస్తుంది.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

### రాజకీయ నాయకుల ద్వంద్వవైఖరి

మనదేశం ఆర్థికంగా ఎదుగుతున్నా సామాజికంగా మాత్రం దిగజారుతుంది. ఇక్కడ రాజకీయ నేతలు అధికారంలో వుంటే ఒకమాట, విపక్షంలో ఉంటే మరో మాట. అధికారంలోకి రావడం కోసం సాధ్యాసాధ్యాలు తెలుసుకోకుండా ప్రజల సొమ్మే కదా అని ఎన్నో హామీలు గుప్పిస్తారు. అధికారంలోకి రాగానే ఆ హామీలను నెరవేర్చాలని ఆయా వర్గాలవారు పట్టుబడ్తారు. ప్రభుత్వ నేతలు వారితో చర్చించి సామరస్యంగా పరిష్కరించుకునేలోపు అదనపు భారం గురించి పట్టించుకోకుండా విపక్షాలు కూడా ఆందోళనలకు బేషరతు మద్దతిస్తుంటే సమస్య జటిలమైపోతుంది. ప్రధాని మెడలో, ముఖ్యమంత్రి మెడలో వంచామని విపక్షాలు భావిస్తాయి గాని, ఆ డిమాండ్ల అదనపు భారం పడి వంగేది, కుంగేది మళ్లీ సామాన్య ప్రజానీకమే. కనుక వర్గ ప్రయోజనాలేగాక సామాజిక న్యాయం గురించి ఆలోచించాలి.

-సి.సాంబశివరావు, నరసరావుపేట

### శ్రీలంక సంక్షోభం గుణపాఠమే

ఎన్నికల్లో ఉచిత హామీలు, తలకు మించిన ఆర్థికభారం, దేశాన్ని తీవ్ర ఆర్థికసంక్షోభానికి కారణమైన ప్రధాని రాజపక్సే తన పతనానికి తానే కారణమయ్యాడు. ఇది మిగతా దేశాలకు ఒక గుణపాఠం కావాలి. అధికారమే పరమావధి కాకూడదు. పాలకులు ప్రజానురంజకంగా పాలన చేయాలి. ప్రజాభీష్టం నెరవేర్చాలి. లేకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

-శేఖర్‌గౌడ్, పెద్దగుండవెల్లి

# నయా సంక్షోభంలో విద్య!

**ప్రాథమిక విద్య నుండి విశ్వవిద్యాలయాల విద్య వరకు విద్యావ్యాపారాన్ని నకిలీల దందాను అరికట్టాలి. చాలా మంది విద్యావేత్తల కమిషన్ సూచనలను పరిగణనలోకి తీసుకొని రేపటి తరానికి నాణ్యమైన విద్యతోపాటు శాస్త్రీయ వైఖరులు పెంచాలి. ప్రగతిశీల విధానాలతో ప్రభుత్వాలు రాజ్యాంగంలో పొందుపరుచుకున్నట్లు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను జాతీయం చేసి ప్రభుత్వాధీనంలో నిర్వహించాలి. పాలకులు అవగాహన, చైతన్యం కల్పిస్తూ ఒత్తిడి ఆందోళన వాతావరణాన్ని నివారించి రేపటి పౌరులకు మంచి భవిష్యత్తును అందించాలి. మరోవైపు కరోనా ముప్పు పొంచి ఉందనే నిపుణుల సూచనల మేరకు పాలకులు, సమాజం ఉమ్మడిగా ఎదుర్కోవాలి. కార్పొరేటీకరణకు కరోనా తోడైనవేళ నయా విద్యాసంక్షోభానికి చరమగీతం పాడాలి.**



మేకిరి దామోదర్

విద్యాలయాలంటే? గతంలో వెలకట్టలేని విలువలకు, విజ్ఞానానికి నిలయాలు. అవి ఇప్పుడు కట్టలేని (లక్షల కొద్ది) ఫీజులకు నిలయాలుగా మారినాయి. టెన్నో మేనేజర్లు, కార్పొరేట్ వ్యాపార వర్గాలు, ప్రముఖులు కొత్తగా అవతారమెత్తిన విద్యావేత్తల చేతుల్లో అంగడి సరుకైంది విద్య. ఈ వ్యాపారానికి పాలక వర్గాల, ప్రతిపక్షాల చేయూత దండిగా కొనసాగుతుంది. ఇలా విద్యారంగంలో కొనసాగుతున్న అవినీతి, కుంభకోణాలు, నకిలీ సర్టిఫికెట్ల దందా యథేచ్ఛగా కొనసాగడంతో ఉపాధ్యాయ వృత్తికి గౌరవం తగ్గిపోతుంది. ధనమే దైవంగా భావించే వాళ్లమూలంగా పిల్లల్లో వినూత్నత, సృజనాత్మకత, సామాజిక స్పృహ, నైతిక విలువలు ఎలా ఆశించగలమని విద్యావేత్తలు ఆందోళన చెందుతున్నారు. నాణ్యమైన చదువు విద్యార్థి హక్కు దానిని నిర్బంధంగా ఉచితంగా అందించడం ప్రభుత్వాల బాధ్యతని రాజ్యాంగంలో పొందుపరుచుకున్నాం. కానీ అది రాజ్యాంగంలో రాజిల్లుతుంది. కాని క్షేత్రస్థాయి అమలులో నిరసిల్లుతుంది. వ్యాపార సరకుగా మారి విద్యావ్యవస్థకు ధనదాహం, పీడను అంటకట్టారు. ఇలాంటి వేళ ఎంత ధరైనా పెట్టి విద్యను, విద్యకు కొలమానమైన సర్టిఫికెట్లను, డిగ్రీలను, పట్టాలను ఇట్టే కొనాలనే స్థాయి మానసిక, ఆర్థిక, అవినీతి, దౌర్బల్యంలోకి సమాజం వెళ్లిపోయింది. నేడు ఇప్పటికిప్పుడే అన్ని జరిగిపోవాలనే స్థాయికి దిగజారిపోయారు. పిల్లవాడికి ఓనమాలు నేర్చుకునేదశలో పిహెచ్‌డిలు పూర్తి చేయాలనేలా ప్రైవేట్, కార్పొరేట్ వర్గాల విధానాల వలన సరిచేయలేనంత స్థాయికి దిగజారిపోతుంది. ఈ విపరీత ధోరణి అంతమంగా పాలకుల చేయూతతో వ్యాపార రంగంగా మార్చిన విద్యావ్యవస్థ మాఫియా నిర్వహణలో కొనసాగితే మానవ సంబంధాలు, విలువలు, సామాజికస్పృహలకు స్థానంలేని దుస్థితిలోకి సమాజం వెళ్లే ప్రమాదం ఉంది. మానవుడి అసలు తత్వం మానవత్వాన్ని వెలికి తీయాలి విద్య. అది సమర్థుడైన గురువుల బోధనలోనే సాధ్యమవుతుంది. అలా యోగ్యులైన శిష్యులు నిష్టతో నేర్చుకోకపోతే, విద్యకు ప్రకాశం ఉండదు. విద్యార్థులు బోధనాకాలాన్ని, వర్తమానాన్ని అపురూపంగా, సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలి. అందుకే జీవితానికి విద్య, జీవితంలో విద్య, జీవితాంతం విద్య అనేలా కృషి చేస్తే పౌరులందరు పరిపూర్ణ వ్యక్తిత్వం కలిగిన సమాజాన్ని నిర్మించుకోగలం. ఆరోగ్యవంతమైన పౌరసమాజంలో ఆరోగ్యవంతమైన మనసును సృష్టించడమే విద్యగా వర్ణించారు పెద్దలు. అలా నవతరం రేపటి విద్యార్థుల్లో విలువలతో కూడిన సమగ్ర సంస్కరణలతో కూడిన విద్యను అందిస్తూ పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణానికి పూనుకోవాలి. విద్యావ్యవస్థలో చదువును కొంటే విలువలు హననమై, వ్యాపార ధోరణులు పెచ్చరిల్లిపోతాయి. ఇది ఎంతమాత్రం క్షేమం కాదు. కరోనా మహమ్మారి కారణంగా గడిచిన రెండేళ్లలో ప్రపంచం మొత్తం ఇంటిలోనే తగు జాగ్రత్తలు పాటిస్తూ కుటుంబ సభ్యులు, పిల్లలు ఉండడం వలన కేరింతలు కొడుతూ ఆరుబయట ఉల్లాసంగా తిరిగే పిల్లలకు ఇల్లే బందీఖానాగా మారింది. ఈ పరిణామాల క్రమంలో కుటుంబ సభ్యుల మధ్య కొందరిళ్లల్లో బంధాలు



బలపడగా, మరికొందరిళ్లల్లో పనిలేక, జీవితాలు గడవడం కష్టంగా మారి ఆర్థిక బాధల్లో స్పర్థలు తలెత్తాయి. ఈ ప్రభావం పిల్లలపై పడింది. నిత్యంపిల్లలు ఎలక్ట్రానిక్ పరికరాలు, టీవీ, సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లకు బానిసలుగా మారినారు. వీటి వాడకం మితిమీరిపోవడంతో పిల్లల్లో మానసిక సమస్యలు తలెత్తి ఆందోళన, ఒత్తిడి, కుంగుబాటు లాంటి మానసిక రుగ్మతల బారినపడ్డారు. ఎలక్ట్రానిక్ పరికరాలు లేకుండా తినలేని, కుదురుగా ఒకచోట కూర్చోలేని స్థితికి వెళ్లిపోయారు. ఆ తర్వాత కొంతకాలానికి కొన్ని జాగ్రత్తలు పాటిస్తూ విద్యారంగం వారు ఆన్‌లైన్ బోధనకు పూనుకోవడంతో ఆర్థిక స్తోమత లేని వారు సైతం సెల్‌కొని ఆన్‌లైన్ బోధనలు వినిపించాల్సి వచ్చింది. దానితో పిల్లల్లో ప్రత్యక్ష బోధనకు దూరమైన విద్యార్థులు ఇంటి వద్దనే టీవీ, సెల్, ట్యాబ్‌లకే పరిమితమై విద్యను నేర్చుకోవాల్సి వచ్చింది కరోనా వల్ల. కానీ కొవిడ్‌కు ముందు పిల్లలు ఉదయం 7-8 గంటలకు ఇంట్లోంచి బడికి వెళ్తే సాయంత్రం 5.00 గంటలకు ఇంటికి వచ్చేవారు. ఆ తర్వాత కొద్దిసేపు ఆడుకోవడం, హోంవర్కు చేసుకోవడం, కొద్దిసేపు టీవీ చూడడం, చదవడం చేసి పడుకునేవారు. కుటుంబ ఘర్షణలు వారి దృష్టికి రాకపోయేవి. ఒకవైపు కుటుంబ ప్రభావం మరోవైపు ఎలక్ట్రానిక్ పరికరాల ప్రభావం తోడై చిన్నారులు మానసిక సమస్యలతో ఒత్తిడికి లోనవుతున్నారు. ఇప్పుడిప్పుడే కరోనా తగ్గి పాఠశాలలు తెరుచుకొని విద్యాసంవత్సరం ప్రారంభమైన వేళ విద్యార్థులు తరగతిలో కుదురుగా కూర్చుండలేకపోతున్నారు. అక్షరాలు దిద్దడం, తరగతుల్లో విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టలేకపోవడం లాంటి సమస్యల వలన ఇటు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు గత రెండు సంవత్సరాలుగా సామాజిక మాధ్యమాల్లోనే గడపగా, ప్రత్యక్ష బోధన లేకపోవడంతో పిల్లలకు కనీస సామర్థ్యాలు కూడా రాకపోవడంతో ఉపాధ్యాయులు ప్రాథమిక స్థాయి నుంచి బోధనలు చేయాల్సివస్తుంది. తల్లిదండ్రులు మా పిల్లలకు కనీస జ్ఞానం కూడా లేదని ఉపాధ్యాయులను ప్రశ్నిస్తున్నారు. ఇలా కరోనా తర్వాత విద్యావ్యవస్థ సరికొత్త సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వాలు, విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని పరీక్షలు, లేకుండానే పై తరగతులకు పంపించారు. దాని మూలంగా కథ మొదటికి వచ్చి తల్లిదండ్రుల్లో ఆందోళన వాతావరణం నెలకొంది. ఈ పరిస్థితి మనదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతుంది. ప్రపంచంలోని చాలా దేశాలు ఈ పరిస్థితుల నుండి బయటపడడానికి విద్యాసంస్థల్లో సైకాలజిస్టులను ఏర్పరచి ముందుకు సాగుతున్నారు. మరికొన్ని చోట్ల సైకాలజీ విభాగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మానసిక నిపుణులుగా వ్యవహరిస్తూ, చిన్నారులకు బోధనలు చేయాలి. ఇప్పటికిప్పుడే రెండేళ్ల కాలంలో కోల్పోయిన నష్టాన్ని పూడ్చాలనే తొందరపాటు విద్యార్థులకు చేటు చేస్తుందని తల్లిదండ్రులు గమనించాలి. ప్రభుత్వాలు వెంటనే ప్రతి విద్యాసంస్థలో పిల్లల తల్లిదండ్రులు స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పరచి, మానసిక నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పిస్తూ అవగాహన పెంచాలి. తల్లిదండ్రులకు మార్గనిర్దేశనం చేయాలి. అప్పుడు మాత్రమే కరోనా తర్వాత ఏర్పడిన సరికొత్త విద్యాసంస్థల్లోని సంక్షోభాన్ని నివారించగలం. ప్రాథమిక విద్య నుండి విశ్వవిద్యాలయాల విద్య వరకు విద్యావ్యాపారాన్ని నకిలీల దందాను అరికట్టాలి. చాలా మంది విద్యావేత్తల కమిషన్ సూచనలను పరిగణనలోకి తీసుకొని రేపటి తరానికి నాణ్యమైన విద్యతోపాటు శాస్త్రీయ వైఖరులు పెంచాలి. ప్రగతిశీల విధానాలతో ప్రభుత్వాలు రాజ్యాంగంలో పొందుపరుచుకున్నట్లు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను జాతీయం చేసి ప్రభుత్వాధీనంలో నిర్వహించాలి. పాలకులు అవగాహన, చైతన్యం కల్పిస్తూ ఒత్తిడి ఆందోళన వాతావరణాన్ని నివారించి రేపటి పౌరులకు మంచి భవిష్యత్తును అందించాలి. మరోవైపు కరోనా ముప్పు పొంచి ఉందనే నిపుణుల సూచనల మేరకు పాలకులు, సమాజం ఉమ్మడిగా ఎదుర్కోవాలి. కార్పొరేటీకరణకు కరోనా తోడైనవేళ నయా విద్యాసంక్షోభానికి చరమగీతం పాడాలి. ●

# అశ్లీలతపై ఉక్కుపాదం మోపాలి

డాక్టర్ యం. సురేష్‌బాబు

కరోనా అన్ని అనర్థాలకు మూలంగా మారింది. గత రెండు సంవత్సరాలు ఆన్‌లైన్ క్లాసు ప్రాపకం ఎక్కువగా ఉంది. మధ్యతరగతి, ఉన్నత తరగతి పట్టణాల్లో ఉండే విద్యార్థులకు ఎక్కువగా ఆన్‌లైన్ బోధన జరిగింది. దాదాపు 80 శాతం పిల్లలు ట్యాబ్ ఓపెన్ చేసి వేరే పనుల్లో నిమగ్నమయ్యారు. పిల్లలు ఎక్కువగా అశ్లీల చిత్రాలు చూస్తున్నట్లు ఈ మధ్య కోయంబత్తూరుకు చెందిన స్వచ్ఛంద సంస్థ సర్వేలో తేలింది. ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్ అందుబాటులోకి వచ్చాక ఫోర్న్ సైట్ల సంఖ్య కూడా విపరీతంగా పెరిగిపోయింది. వీటిని బ్లాక్ చేయాలని ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్న ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయి. ప్రతిరోజూ కొన్ని వందల సంఖ్యలో లైంగిక వేధింపులు, మానభంగాలు, హత్యలు, అక్రమ సంబంధాలు, ఫేస్‌బుక్, వాట్సాప్, ప్రచార మాధ్యమాల ద్వారా పరిచయం అంతలోనే అమ్మాయిలను నిర్మూలించడం వంటి సంఘటనలు లేని రోజంటూ ఉండదు. సుప్రీంకోర్టు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినా ఫలితం మాత్రం శూన్యం. వ్యక్తిగత సమాచారాన్ని ఉద్దేశ్యపూర్వకంగా బహిరంగపరుస్తున్న అశ్లీల దృశ్యాలు, సమాచారాన్ని ఉంచుతున్న వెబ్‌సైట్‌లను నిలిపివేసినట్లు ప్రభుత్వం వెల్లడించినా మరోవైపు నుంచి పెగాసస్ పేరుతో వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించడం చేస్తున్నది. ఇమెయిల్స్ హ్యాక్ చేస్తున్నది. ఛైల్డ్‌ఫోర్న్ గ్రఫిక్ వెబ్‌సైట్లు భారత్ వెలుపలి వేనని గత సంవత్సరం కేంద్రం పేర్కొని 3000పైగా అశ్లీల వెబ్‌సైట్‌లను తొలగించింది. ప్రతిరోజు కొన్ని వందల సైట్లు వెలుగులోకి వస్తున్నాయి. సభ్యత గల సమాజంలో జీవించే హక్కు ప్రతి ఒక్కరిదీ. అసభ్యత అనేది వివిధ రకాల చట్టాలలో నేరం. సెక్షన్ 292, సెక్షన్ 294లోని భారతీయశిక్షాస్మృతి అశ్లీల పుస్తకాలు ప్రచురించడం, అసభ్యకరమైన పాటలు పాడడం, బహిరంగ ప్రదేశాలలో లేదా సమీపంలో అసభ్యకరమైన పనులు చేయడం నేరంగా పరిగణించబడుతుంది. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 292 ప్రకారం ఒక పుస్తకం, కరపత్రం, కాగితం, రాయడం, డ్రాయింగ్, పేయింటింగ్, ప్రాతినిధ్య, బొమ్మ లేదా మరేదైనా వస్తువు అసభ్యకరంగా లేదా వివేకవంతమైన ఆసక్తికి, విజ్ఞప్తి చేస్తే అశ్లీలంగా పరిగణించబడుతుంది. లేదా దాని ప్రభావం వ్యక్తిని దిగజార్చేలా చేస్తుంది. సమాచార సాంకేతిక చట్టంలోని సెక్షన్ 67 ప్రకారం ఎలక్ట్రానిక్ రూపంలో అసభ్యకరమైన విషయాలు ప్రచురించిన లేదా ప్రసారం చేసే ఎవరైనా శిక్షించబడవచ్చు. ఇప్పుడు ప్రసార మాధ్యమాల్లో వెలికితనం, ద్వంద్వార్థాలు, పంచ్ డైలాగులు, ప్రాస కోసం వాడే పదాలు, మహిళలను కించపరిచేదిగా ఉంటున్నాయి. సమకాలీన సమాజ ప్రమాణాల పరీక్ష సమాజంలో మారుతున్న విలువలను పరిగణనలోకి తీసుకుంటుంది. తల్లిదండ్రులు పిల్లలను ఎప్పుడూ గమనిస్తూ ఉండాలి. పిల్లల అలవాట్లు, ఆసక్తిపట్ల శ్రద్ధ వహించాలి. మంచి మానవ సంబంధాలు, మంచి అలవాట్లు ప్రోదిచేసేదిగా ఇంటి వాతావరణం ఉండాలి. పిల్లలకు మంచి చెడు విచక్షణ, లక్ష్యసాధన సానుకూల దృక్పథం, శారీరక శ్రమ, మంచి ఆహార, ఆరోగ్య అలవాట్లకు ఇల్లే కేంద్రం కావాలి. ప్రభుత్వం తక్షణమే అశ్లీల సినిమాలు, జుగుప్సాకరమైన పోస్టర్, అశ్లీల సాహిత్యంపై తక్షణమే ఉక్కుపాదం మోపి వాటిని నిరోధించాలి. ●

# గృహ హింస నుండి మహిళలకు విముక్తి లేదా?



ఐ.ప్రసాదరావు

ఇటీవల ఇద్దరు మహిళలపై తమ భర్తలు చేసిన పాశవిక దాడులు చూసి, ప్రపంచం నిర్ఘాంతపోయింది. గృహహింస ఎంత ఘోరంగా ఉంటుందో ఈ సంఘటనలు పరిశీలిస్తే మానవత్వం ఉన్న అందరూ కన్నీరు పెట్టవలసిందే. నర్సు ఉద్యోగంలో చేరిందనే కారణం తో పశ్చిమబెంగాల్ బరద్వాన్ జిల్లాకు చెందిన 'రేణు కతూన్'ను తన భర్త కుడి చెయ్యి నరికేశాడు. ఇది మనదేశంలో సంఘటన అయితే మరొకటి రష్యాలో పీటర్స్‌బర్గ్‌లో జరిగినది ఏమిటంటే తనభర్త కోపంలో తన రెండు చేతులు నరికేశాడు అని తెలిపిన కృత్రిమ చేతులతో టి.వి యాంకర్‌గా పనిచేస్తున్న 'మార్గరెట్ గ్రెచెల్' ఉదంతం. ఎంత దారుణం. ఇంటిమేటెడ్ పార్ట్‌నర్ వయోలెన్స్‌కి పరాకాష్ఠ ఈ తాజా ఉదంతాలు. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకారం మహిళలపై హింస మానవ హక్కుల ఉల్లంఘనే. ఈ హింసల ద్వారా మహిళలు శారీరక మానసిక అనారోగ్యాలకు మూలం అని పేర్కొన్నారు. ఈ రెండు సంవత్సరాలుగా కొవిడ్ కాలంలో ప్రపంచవ్యాప్తంగా 852 మిలియన్ల మహిళలు అనగా ప్రతి ముగ్గురిలో ఒక్కరు తమ భర్తలచేతిలో హింసకు గురైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇక ప్రాంతాల వారీగా విశ్లేషణ చేస్తే పశ్చిమ పసిఫిక్ ప్రాంతంలో 20 శాతం, యూరప్‌లో 22 శాతం, అమెరికాలో 25శాతం, ఆఫ్రికాలో 33 శాతం, మన భారతదేశంలో 33శాతం నుంచి 41 శాతం మంది మహిళలు గృహహింస, లైంగిక వేధిపులకు గురైనట్లు సమాచారం. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం ఈ కొవిడ్ సమయంలోనే 243 మిలియన్ల మహిళలు (లేదా) బాలికలు లైంగిక దాడులకు గురైనారు. 2021 సర్వే ప్రకారం సుమారు 13 దేశాల్లో ప్రతీ నలుగురు మహిళల్లో ఒకరు తమ ఇంటి వద్ద సురక్షితంగా లేరు అని, ప్రతీ ఇద్దరులో ఒకరు లైంగిక దాడులకు లోనైనట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితి వివిధ దేశాల వారీగా పరిశీలన చేస్తే అమెరికాలో 8.1 శాతం, ఆస్ట్రేలియా అర్జెంటీనా, మెక్సికో, ఇండియా, ఇటలీ, స్వీడన్ వంటి దేశాల్లో సగటున 7.8శాతం కొనసాగుతోంది అని నివేదికల సారాంశం. 2013 డబ్ల్యుహెచ్ఓ నివేదిక ప్రకారం, 42 శాతం మహిళలు గృహహింస వలన గాయాల పాలవుతున్నారు. 1.5శాతం మంది సుఖవ్యాధులు బారినపడుతున్నారు. ఎక్కువగా గర్భస్రావాలు జరుగుతున్నాయి. 16 శాతం అబార్షన్ జరుగుతుంది. 41 శాతం ముందస్తు ప్రసవాలు జరుగుతున్నాయి. మరికొందరు మానసిక ఒత్తిడి, నిద్రలేమితో బాధపడుతున్నారు. మరికొందరు బాలికలు చెడు మార్గంలో ప్రయాణం చేస్తున్నారు అని తెలుస్తోంది. దీనికంతటికి కారణం గృహహింస. ముఖ్యంగా భర్త వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు అని తెలుస్తోంది. గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసిజెస్ 2020 రిపోర్టు ప్రకారం గృహహింస వలన అనేక మంది మహిళలు అనారోగ్యాలకు గురవుతున్నారు అని తెలిపింది. 11 శాతం మంది డిప్రెషన్‌కు, 13.9 శాతం మంది మహిళలు హెచ్.ఐ.వి బారినపడుతున్నారు. మద్యం చెడు స్నేహితులు, మత్తు, ఒత్తిడులు, ధనదాహం, సామాజిక మాధ్యమాల ప్రభావం, అశ్లీల మెసేజ్లు, వెబ్ సైట్స్, జీవన విధానాలు ఇవి అన్నీ మహిళల పట్ల వివక్షత, దోపిడీ, హింసలకు ప్రధాన కారణం అవుతున్నాయి. పాశ్చాత్య దేశాల్లో అక్కడ అక్కడ మనదేశంలో కూడా మహిళల ప్రవర్తన కూడా వారిపై హింసకు కారణం అవుతుంది అని నివేదికలు చెబుతున్నాయి. అంతేకాకుండా 151 దేశాల్లో జరిపిన సర్వే



ప్రకారం వాస్తవంగా మహిళలపై జరిగే అనేక అఘాయిత్యాలు, దోపిడీలు బయటకు రావడం లేదు. అందుచేతనే నిర్దిష్టమైన సమాచారం, లోతైన వివరాలు తెలియడం లేదు. సగటున ప్రపంచ వ్యాప్తంగా మహిళా తన జీవిత కాలంలో 4.1 సంవత్సరం గృహ హింస బారినపడుతుంది. ఇక ప్రాంతాల వారీగా విశ్లేషణ చేస్తే ఆఫ్రికాలో ఆరు సంవత్సరాలు, ఆసియా 4.3 సంవత్సరాలు, ఓషియానియా 2.6 సంవత్సరాలు, అమెరికా, యూరప్ ప్రాంతాల్లో 1.7 సంవత్సరాలు, మనదేశంలో 6.2 సంవత్సరాలు పాటు మహిళలు తమ జీవిత కాలంలో గృహహింస ఎదుర్కొంటున్నారు. 2021 డబ్ల్యుహెచ్ఓ నివేదిక ప్రకారం 34 నుంచి 79 శాతం మహిళలు తమ భర్తల నోటి దురుసుకు బలైపోతున్నారు. మరికొందరు చేతి దెబ్బలు తింటున్నారు. ఇక ఇటువంటి వివరాలు మన భారతదేశంలో ఊహకు అందడం లేదు. సరైన గణాంకాలు, సర్వే సంస్థలు, పరిశీలన బృందాలు, తనిఖీ అధికారులు లేకపోవడం ప్రధాన కారణం. సామాజిక అంశాలు, పితృస్వామిక కుటుంబ ఆధిపత్యం ఇంకా చాలా కుటుంబాల్లో కొనసాగుతోంది. ఇతర యూరోపియన్ దేశాల్లో కూడా మహిళలు వేదనలకు, వేధింపులకు అతీతంగా లేరు. ఇటువంటి ప్రాంతాల్లో వారి అలవాట్లు కూడా వారిపై హింసకు కారణం అవుతుంది. ఇక మనదేశంలో ఇటీవల విడుదలైన నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే నివేదిక ప్రకారం 30 శాతం మహిళలు ఆరోగ్యంగా, తృప్తికరమైన జీవితం గడుపుట లేదు అని తెలిపింది. అనారోగ్యం, తీవ్రమైన శారీరక మానసిక ఒత్తిడితో జీవితం గడుపుతున్నారు. నిర్భయ, ఉన్నావ్, హత్రీస్ వంటి ఘటనలు మనదేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు పరాకాష్ఠ. 2019 యన్.సి.ఆర్‌బి నివేదిక ప్రకారం మనదేశంలో 4,05,861 కేసులు నమోదయ్యాయి. భర్త కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు ఆయా మహిళలపై చేసిన అఘాయిత్యాలు, గృహ హింస, దాడులు సంబంధించినవే. ఒక్కమాటలో చెప్పాలంటే ట్రిపుల్ ట్రాజెడీ అనగా సమాజంలో సరైన గుర్తింపు గౌరవం లేకపోవడం. మానసిక ఒత్తిడి, విడాకుల పర్వాలు. ఈ విధంగా ప్రస్తుతం కూడా మనదేశంలో స్త్రీల పరిస్థితి. రాజకీయభాగస్వామ్యం ప్రజాప్రతినిధులుగా ఉండే అవకాశం తక్కువగా ఉంటుంది. నేటికీ పార్లమెంట్‌లో మహిళా బిల్లు ఆమోదం పొందకపోవడం తాజా ఉదాహరణ. మనదేశంలో నేటికీ అనేక కుటుంబాల్లో మహిళలు శారీరకమానసిక ఒత్తిడికి గురికావడం జరుగుతుంది. వరకట్న వేధింపులు, సామాజిక మాధ్యమాల్లో చులకన భావం, అశ్లీలంతో వికృత పోకడలు, ర్యాగింగ్, వివక్షత కొనసాగుతూనే ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో మన దేశానికి స్వాతంత్ర్యంవచ్చిన తరువాత అమలులోనికి వచ్చిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంప్రకారం మహిళలకు ఓటు హక్కు కల్పించారు. మహిళా రక్షణకోసం అనేకచట్టాలు, నియమ నిబంధనలు రూపొందించారు. ఇటీవల కాలంలో 1992లోజాతీయమహిళా కమిషన్ ఏర్పాటు, స్థానిక సంస్థల్లో మహిళ లకు రిజర్వేషన్లు 73వ రాజ్యాంగ సవరణ ద్వారా, 1991-2000 మధ్యకాలంలో బాలికలు అభివృద్ధికోసం జాతీయ ప్రణాళికా, మహిళా సాధికారత కోసం జాతీయ ప్రణాళిక 2001లో 2010లో మహిళా సాధికారత మిషన్ ఏర్పాటు, వీరి సమస్యలు పరిష్కా రానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు, 2013 దిశా చట్టం, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో షీటీం, మహిళా పోలీసు స్టేషన్లు, దిశాయాప్, మహిళా కమిషన్ వంటివి ఏర్పాటు చేశారు. మహిళలు తమ సమస్యల్ని ధైర్యంగా ఎదుర్కోవాలి. పోలీసుల సాయంతో, చట్టాల ఆధారంగా తమకు జరిగిన అన్యాయంపై న్యాయపోరాటంచేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా బాలికలు, మహిళలు చదువుకోవాలి. సమాజాన్ని అర్థం చేసుకోవాలి. తమహక్కులు గుర్తించాలి. ప్రభుత్వాలు అందచేస్తున్న, అమలు చేస్తున్న పథకాలు అవగాహనచేసుకోవాలి. స్వయంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుని, మహిళా సాధికారత సాధించడం ద్వారామహిళలు ఈ ధరణిలో దేదీప్యమానంగా వెలుగొందుతారు అని తెలుపుటలో అతిశయోక్తిలేదు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బూస్టర్‌డోసుగా 'కోర్బివాక్స్'

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** కొవిడ్ వ్యాక్సిన్ కోర్బి వాక్స్‌ను బూస్టర్‌డోస్‌గా ఈనెల 12వ తేదీనుంచి దేశవ్యాప్తంగా అందుబాటులోకి వస్తుందన ఇకేంద్ర ప్రకటించింది. కొవిన్ యాప్‌లో ప్రజలకోసం ముందుగానే బుక్‌చేసు కోవచుచ. ప్రైవేటు వ్యాక్సినేషన్‌కేంద్రాల్లోకూడా 12వ తేదీనుంచి లభిస్తుంది. ఒక్కొక్క డోసవుకు రూ.250 రూపాయలుగా నిర్ణయించింది. ఇక వ్యక్తిగతంగా కొనుగోలుచేసుకునేవారికి ఒక్కొక్క డోసుకు రూ. 400గా తయారీ సంస్థ బయెలాజికల్ ఇ ప్రక టించింది. కొవిడ్ వ్యాక్సిన్‌కు కేంద్ర ఆరోగ్యశాఖ బూస్టర్ డోస్‌గా అనుమతించిందని, 18 ఏళ్లకుపైబడినవారికి ఈ వ్యాక్సిన్ బూస్టర్‌డోసుగా ఇవ్వవచ్చని తెలిపింది. రెండోడోసు వేసుకున్న ఆరునెలల తర్వాత ఈ డోసు ఇవ్వవచ్చన్నారు. అలాగే రెండుడోసుల్లో కోవాక్సిన్, కోవిషీల్డ్ ఏది తీసుకున్నా బూస్టర్‌డోస్‌గా కోర్బివ్యాక్స్ తీసు కోవచ్చని తెలిపారు. ఇదే వ్యాక్సిన్‌ను గతంలో హెపటైటిస్ బికి కూడా వినియోగించేవారు. ఇతర ప్రోటీన్‌లతోకలిపిన సాంప్రదాయ పద్దతిలోప్రోటీన్ ఆధారిత టెక్నాలజీలో ఈ వ్యాక్సిన్‌ను అభివృద్ధిచేసినట్లు కంపెనీ ప్రకటించింది. కొవిడ్ వైరస్‌తోపాటు ఒమిక్రాన్‌వంటి శక్తివంతమైన వైరస్‌లను కూడా కట్టడిచేస్తుందని చెపుతోంది. రోగనిరోధకశక్తిని పెంపొందించడంతోపాటు దుష్ప్ర లితాలు అతి తక్కువగామాత్రమే ఉంటా యని తెలిపింది. వ్యాక్సిన్‌పై ప్రభుత్వం నియ మించిన టెక్నికల్ సలహా కమిటీ ఎన్‌ట్యాగీ కూడా కోర్బివాక్స్‌ను బూస్టర్‌డోసుగా ఇచ్చేందుకు ఆమో దం తెలిపింది. గత ఏడాది డిసెంబరునుంచి ఈ ఏడాది ఏప్రిల్ వరకూ కోర్బి వాక్స్‌ను అత్య వసర వినియోగానికి మొదటి రెండు డోసుల వ్యాక్సి నేషన్‌లో వయోజనులకు, ఐదేళ్లకుపైబడిన చిన్నా రులకు ఇచ్చేందుకు కేంద్రం అనుమతించింది.



## ప్రధాని మోడీ నివాసంలో రక్షాబంధన్ వేడుకలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో రక్షా బంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని సిబ్బంది కుమార్తెలు ఆయన చేతికి రాఖీ కట్టారు. ప్రధాని ఇంటివద్ద జరిగినీ రక్షాబంధన్ వేడుకల్లో స్వీపర్లు, ప్యూన్లు, తోటమాలి, డ్రైవర్లు, ప్రధాని కార్యాలయంలో పనిచేస్తున్న ఇతరుల కుమార్తెలు ఉన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 16,299, మృతులు 53

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,42,06,996

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్‌ఆగస్టు11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 19,431 కేసులు నమోదయ్యాయి. 53 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,06,996కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,35,55,041మంది కోలుకోగా 1,25,076మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,879కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.53 శాతంగా ఉంది.

దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,64,366కి చేరగా, 79,04,320మంది వరకు కోలుకున్నారు. 1,48,157మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,32,976కి చేరింది. అందులో 66,52,519మంది కోలుకున్నారు. 70,592మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,24,394కి చేరింది. అందులో 39,73,873మంది కోలుకున్నారు. 40,170మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,55,538కి చేరింది. అందులో 35,08,919మంది కోలుకున్నారు. 38,033మంది మరణించారు.

## దయచేసి మాస్కులు పెట్టుకోండి..

### సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** సుప్రీంకోర్టులో పలువురు జడ్జిలు, సిబ్బంది కరోనా బారినపడుతున్న నేపథ్యంలో సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ కీలక విజప్తి చేశారు. కోర్టు రూమ్‌లలో న్యాయవాదులంతా మాస్కులు ధరించాలని సూచించారు. గురువారం కోర్టు ప్రొసీడింగ్స్ ప్రారంభించడానికి ముందు సిజెఐ మాట్లాడుతూ, దయచేసి మాస్కులు పెట్టుకోండి. మన సిబ్బందితో పాటు జడ్జిలూ కరోనా బారినపడుతున్నారు. అందువల్ల కోర్టు రూమ్‌లలో ప్రతిఒక్కరూ మాస్కులు ధరించండి అని కోరారు. దీనిపై స్పందించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా నాకు నెగెటివ్ వచ్చింది. సీనియర్ అడ్వకేజ్ ఎఎం సింఘ్వీకి కొవిడ్ పాజిటివ్ అని తెలపగా, ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ అన్నారు. మరోవైపు ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీల అంశంపై విచారణ సమయంలో సిజెఐ న్యాయవాదులంతా మాస్కులు ధరించాలని విజ్ఞప్తి చేశారు.

ఉచిత హామీలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలంటూ న్యాయవాది అశ్వనీ ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, జస్టిస్ కృష్ణ మురారి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఉచిత హామీలు నెలవేర్చలేకపోతే పార్టీల గుర్తించి రద్దు తగదని, అలా చేయాలనడం ప్రజాస్వామ్య వ్యతిరేకం అవుతుందని పేర్కొంది.

# టిఎంసి బీర్భుమ్‌జిల్లా అధ్యక్షుడు అరెస్టు

## 10 రోజుల పాటు సిబిఐ కస్టడీకి అనుమతి

**కోల్‌కత్తా, ఆగస్టు 11:** తృణమూల్‌కాంగ్రెస్ నాయకుడుఅనుబ్రతా మోండల్‌ను సిబిఐ అధి కారులు పశువుల స్మగ్లింగ్‌కు సంబంధించిన కేసు లో అరెస్టుచేసారు. సిబిఐ బృం దం అనుబ్రత మోండల్ నివాసం బీర్‌భుమ్‌జిల్లా చీఫ్ ఇంటికి వచ్చి ఆయన్ను అదుపులోకి తీసు కున్నారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బందిని కూడా వెంట తీసుకువచ్చిన సిబిఐ అధికారులు ఆయన్ను అరెస్టుచేసారు. మోండల్‌తరపున న్యాయవాదులు సిబిఐ అధి కారులు ప్రశ్నించేందుకు కనీసం రెండు వారాలపాటు వ్యవధి కావాలని కోరినా సిబిఐ అంగీకరించలేదు. పశువుల స్మగ్లింగ్‌కేసులో పదిసార్లు ఇప్పటికే సమన్లు ఉల్లంఘించారని, మరికొంత సమయం కోరుతున్నారని సిబిఐ కేంద్ర కార్యాలయానికి నివేదిక పంపించింది. దర్యాప్తు అధికారులు గురువారం మోండల్ ఇంటికి వచ్చీరావడంతోనే ముందు ఇంటిని చుట్టుముట్టారు. ఆ తర్వాత లోపలికి వెళ్లినట్లు టిఎంసి నాయకులు చెప్పారు. అంతేకాకుండా టిఎంసి జిల్లా చీఫ్‌గా బీర్ భుమ్‌జిల్లాలో మంచి శక్తివంతమైన నేత అని తెలియడంతో సిబిఐ మరిన్ని జాగ్రత్తలుతీసుకుంది.



మోండల్ ఇంటి తలుపులన్నీ లోపలినుంచి గడయిపెట్టి ఉన్నాయి. అయినా కూడా సిబిఐ అధికారులు ఛేదించి ఆయన్ను అరెస్టుచేసారు. అను బ్రతను కోల్‌కత్తాకు తరలిం చారు. అంతకుముందు మోండల్‌కు వి శ్రాంతి కావాలని వైద్యులు సూచిం చారు. ఫిస్టులా శస్త్రచికిత్స కోసం సిద్ధం చేసుకుంటున్న మోండల్‌ను సిబిఐ అధికారులు అరెస్టుచేసారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ప్రభుత్వపరిధిలోని ఎస్‌ఎస్‌కెఎం ఆసుపత్రి అధికారులుమాత్రం ఆయన్ను ఆసుపత్రిలో చేర్పించాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. సిబిఐ పశువుల స్మగ్లింగ్‌కేసులో నాలుగు ఛార్జిషీట్లు దాఖలుచేసింది. 11 మందిని ఇనిందితులుగా చేర్చింది. మోడల్ బాడీగార్డు సైగల్ హుస్సేన్‌ను కూడా అరెస్టుచేసారు. టిఎంసి నేత బాడీగార్డు ఈ కేసులో కీలకంగా ఉన్నారని, పశులు స్మగ్లర్లనుంచి సొమ్ములు తీసుకువచ్చి ఇచ్చేవారని సిబిఐ ఛార్జిషీట్‌లోనమోదుచేసింది. అంతేకాకుండా హుస్సేన్‌కు కోట్లాదిరూపాయల విలువైన ఆస్తులు న్నాయని చెప్పింది. తృణమూల్ మాజీ మంత్రి పార్థఛటర్జీ అరెస్టుతర్వాత మరో కీలకమైన నేతను సిబిఐ అరెస్టులుచేసింది. పార్థాఛటర్జీ, ఆయన అనుయాయి అర్పితా ముఖర్జీని ఎస్‌ఎస్‌ ి కుంభ కోణంలో అరెస్టుచేసింది. అంతేకాకుండా ముఖర్జీ ఇంటిలో 50కోట్ల విలువైన నగదును కూడా స్వాధీనంచేసుకున్నారు. కాగా అరెస్టుచేసిన మోండల్‌ను సిబిఐ అధికారులు అసన్‌సోల్ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. అంతేకాకుండా పదిరోజులపాటు సిబిఐ కస్టడీకి న్యాయమూర్తి అనుమతించారు. 2020లో పశువుల స్మగ్లింగ్ కేసుకు సంబంధించి మోండల్‌ను అరెస్టుచేసారు.

## ఠాకూర్ ప్రభుత్వంపై వీగిపోయిన అవిశ్వాసం

**సిమ్లా, ఆగస్టు 11:** హిమాచల్‌ప్రదేశ్‌లోని జైరామ్‌ఠాకూర్‌ప్రభుత్వంపై సిపిఐఎం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజు వాణి ఓటుతో వీగి పో యింది. గురువారం తీర్మా నాన్ని ప్రవేశ పెట్టారు. ముఖ్య మంత్రి సమాధానం చెపు తుండ గానే 3.52 గంటలకు ప్రతిపక్ష సభ్యులు వాకౌట్‌చేసారు. సభలో అవిశ్వాస తీర్మానంపై వాడివేడి చర్చజరిగింది. విపక్ష సభ్యులు బిజెపి ప్రభుత్వం శాంతి భద్రతలపరంగా ఘోరంగా విఫలం అయిందని, నిరుద్యోగం, ధరల పెరుగుదల ఇతర కీలక అంశాలపై ప్రభుత్వం వైఫల్యం చెందిందని వెంటనే ఈ ప్రభుత్వం గద్దెదిగిపోవాల్సిందే నంటూ ప్రతిపక్షసభ్యులు విమర్శలుచేసారు. అధికారంలోని బిజెపి పక్ష సభ్యులు విపక్ష విమర్శలన్నింటినీ తిప్పికొట్టారు. నిర్మాణాత్మక అంశాలపై ముందుకురావాలని హితవుపలికారు.



## 24న విశ్వాస పరీక్షకు సిద్ధం కావాలి

### సిఎం నితీష్‌కు గవర్నర్ ఫఘుచౌహాన్ సూచన

**పాట్నా,ఆగస్టు 11:** జనతాదళ్‌యు అధినేత నితీష్‌కుమార్ ఆధ్వర్యంలోని మహాకూటమి ప్రభుత్వం ఈనెల 24వ తేదీ బీహార్ అసెంబ్లీలో తన మెజార్టీని నిరూపించుకోవాల్సి ఉంటుంది. బీహార్ గవర్నర్ ఫగుచౌహాన్ ఈమేరకు నితీష్‌కుమార్‌కు లేఖను పంపించారు. అంతేకాకుండా ఆరోజు ప్రస్తుత స్పీకర్ విజయ్‌కుమార్ సిన్హాపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సజావుగా పూర్తి అయ్యేందుకు కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎనిమిదోసారి బీహార్‌సిఎంగా నితీష్‌కుమార్ బుధవారం ప్రమాణంచేసిన సంగతి తెలిసిందే. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎకు గుడ్‌బై చెప్పి ఆర్‌జెడితో చేతులు కలిపి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసారు. ముఖ్యమంత్రిగా నితీష్‌కుమార్; డిప్యూటిగా తేజస్వియాదవ్‌లు ప్రమాణంచేసారు. రాజకీయంగా మోడీ, అమిత్‌షాల ఆధిపత్యం ఎంతమాత్రం సహించేదిలేదని, అలాగని బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ వ్యూహాలను కూడా తిప్పికొడతామని, కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు తమపై దర్యాప్తులకు వచ్చినా బెదిరిపోయేదిలేదని నితీష్‌కుమార్ స్పష్టంచేసారు. బిజెపి మా పార్టీకి ద్రోహంచేస్తోందని, వెన్నుపోటు పొడుస్తోందని, అందువల్లనే ఎంపిలు, ఎమ్మెల్యేలతోచర్చించి ఎన్‌డిఎనుంచి బైటికి రావాలనినిర్ణయించినట్లుకుమార్‌చెప్పారు. మా పార్టీ వాణిని విన్నామని, వారి అభిప్రాయంమేరకే ఎన్‌డిఎనుంచి బైటకు వచ్చి రాజీనామాచేసానని చెప్పారు.



## ఆత్మాహుతి దాడిలో తాలిబన్ నేత హాక్కాని మృతి



**కాబూల్, ఆగస్టు 11:** ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లకు ఊ హించని షాక్ తగిలింది. తా లిబన్‌కీలకనేత షేక్ రహీముల్లా హ క్కాని దారుణ హత్యకు గుర య్యారు. కాబూల్ లోని ఆయన నివాసం లోకి చొరబడిన దుండ గుడు ఆత్మాహుతి దాడికి తెగబడ్డాడు. ఈ దాడిలో రహీముల్లా హక్కాని మృతిచెందాడు. హక్కా ని మృతిని కాబూల్ ఇంటిలిజెన్స్ చీఫ్ అబ్దుల్ రహ్మాన్‌ధృవీకరించారు. ఆయన మదర్సావద్ద జరిగిన ఆత్మాహుతి దాడిలోచనిపోయారని తెలిపారు. ఆఫ్ఘన్‌లో తాలిబన్లు రెండోసారి అధి కారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సంద ర్భంలోనే ఈ దాడిజరగడం గమనార్హం. రాజ ధాని కాబూల్‌లోమతపరమైన సమావేశంలో గతంలో కాల్పుల్లో కోల్పోయిన వ్యక్తి ప్లాస్టిక్ కృత్రిమ కాలులో దాచిన పేలుడు పదార్థాలతో హక్కాని ఇంటిలోకి చొరబడి తనను తాను పేల్చుకున్నాడని ఈపేలుడు వెనుక ఎవరున్నారో తెలియరాలేదని దర్యాప్తుచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తాలిబన్ ప్రభుత్వ డిప్యూటి అధికారప్రతినిధి బిలాల్‌కరీమీ సైతం రహీముల్లా హక్కాని హత్యజరిగిందని తెలిపారు. దేశంలోని గొప్ప విద్యావేత్త షేక్ రహీముల్లా హక్కానీ శత్రువుల క్రూరమైన దాడిలో అమరుడయ్యాడని అన్నారు. 2020 అక్టోబరులో హక్కానీ త్రుటిలో ప్రాణాలతో బయటపడ్డారు. పాకిస్థాన్‌లోని పెషావర్‌లో జరిగిన ఆత్మాహుతి దాడినుంచి త ప్పించుకున్నాడు. హక్కానీ హదీత్ సాహిత్యంతో పండితుడిగా చెపుతారు. పాక్‌లోని స్వాబీ అకోరా ఖట్టక్‌లోని దేవ్‌బందీ మదర్సాలలో మత విద్యను అభ్యసించాడు. నంగర్‌హార్‌ప్రావిన్స్‌లోని తాలిబన్ మిలిటరీ కమిషన్‌సభ్యునిగా హక్కానిని ప్రకటించిన వెంటనే అమెరికా ఆతడితోపాటు చాలామందిని బాగ్రామ్‌జైలులో బంధించారు.

# యుపిలో ఘోర ప్రమాదం

## 50మందితో వెళుతున్న పడవ మునిగి 20 మంది మృతి!

### పలువురి ఆచూకీ గల్లంతు



**లక్నో, ఆగస్టు 11:** ఉత్తరప్రదేశ్‌లోని బండాలోని మార్కా పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర ప్రమాదం జరిగింది. యమున నదిలో కౌహాన్, యశోధర్‌కు మధ్య 50 మందితో వెళ్తున్న పడవ మునిగిపోయింది. ఈ ప్రమాదంలో 20 మంది వ్యక్తులు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. ఇక్కడి భేలుపూర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రభు ఘాట్ వద్ద బోటు మునిగిపోయిందని చనిపోయిన నలుగురిలో ముగ్గురు ఫిరోజాబాద్ జిల్లా తుండ్ల వాసులుగా గుర్తించారు. అయితే హుటాహుటిన అక్కడకు చేరుకున్న అధికారులు ఇతర రెవెన్యూసిబ్బంది మాత్రం ఈ ప్రమాదంలోకనీసం 20 మందికిపైగా మృతి చెంది ఉంటారని చెపుతున్నారు. ఈ ఘటనలో మృతి చెందిన బోటు వ్యక్తి వారణాసి వాసిగా పేర్కొన్నారు. మృతులను తుండ్ల వాసులు సంజయ్ (36), ఇమాముద్దీన్ (30), అనస్ (22), సన్నీ (26)గా గుర్తించారు. మృతుల కుటుంబాలకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక్కొక్కరికి రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. మర్కానుంచి ఫతేపూర్‌జిల్లాలోని జరౌలి ఘాట్‌కు వెళుతున్న సమయంలో ఈప్రమాదం సంభవించిందని ఎస్‌పి అభినందన్ తెలిపారు. ఆచూకీ గల్లంతయినవారికోసం డ్రైవర్ల సాయం తీసుకుంటున్నట్లు ఎస్‌పి తెలిపారు. అదనపు ఎస్‌పి లక్ష్మీనివాస్ మీశ్రా మాట్లాడుతూ ఎనిమిది మంది ప్రయాణీకులు ఈదుకుంటూ వచ్చారని, ఎక్కువమంది భయపడి కొట్టుకునిపోయారని, నాలుగు మృతదేహాలు వెలికి తీసినట్లు తెలిపారు. ప్రమాదస్థలానికి ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు హుటాహుటిన తరలివెళ్లాయి. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కూడా ప్రమాదంలో మృతుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని, గల్లంతయిన వారి ఆచూకీని గుర్తించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేసారు.

## తప్పుడు వాగ్దానాలిచ్చి గెలవడం కన్నా ఓడిపోవడం మేలు



**లండన్, ఆగస్టు 11:** బ్రిటన్ ప్రధానమంత్రి పదవి కోసం కన్జర్వేటివ్ నేతలు రిషి సునాక్, లిజ్ ట్రస్ మధ్య హోరాహోరీ పోరు నెలకొంది. బిబిసికి చ్చిన ఇంటర్వ్యూలో రిషి సునాక్ మాట్లాడుతూ ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు తప్పుడు వాగ్దానాలతో విజయం సాధించడం కన్నా ఓడిపోవడం మేలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జీవన వ్యయాలు పెరగడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న కుటుంబాలను ఆదుకోవడానికి తాను కట్టుబడి ఉన్నట్లు రిషి వెల్లడించారు. పన్నుల్లో కోతలు విధిస్తానంటూ ఇచ్చిన హామీ గురించి రిషి మాట్లాడుతూ దీనివల్ల అవసరంలో ఉన్నవారికంటే ధనవంతులకే మేలు జరుగుతుందని, ఇలాంటి తప్పుడు వాగ్దానాలతో గెలవడం కన్నా ఓడిపోవడమే మేలన్నారు. ఇటువంటి గడ్డు పరిస్థితుల్లో ప్రజలకు సహకరించాలని నిశ్చయించుకున్నానని, ప్రజల డబ్బును తీసుకోకుండా ఉండేందుకే తాను ప్రాధాన్యతనిస్తానని వ్యాఖ్యానించారు. కొవిడ్ సమయంలో ఆర్థిక మంత్రి తాను తీసుకున్న నిర్ణయాల గురించి మాట్లాడారు. చెప్పినవాటి కంటే మెరుగైన నిర్ణయాలు తీసుకుంటానని రిషి హామీ ఇచ్చారు. ద్రవ్యోల్బణం గురించి ప్రజలు ఆందోళన చెందుతున్నారని, పెరిగిన విద్యుత్తు ఛార్జీల గురించి ప్రజలు కంగారుపడుతున్నారని, ఆ కుటుంబాలను ఆదుకోవడానికి మరిన్ని నిర్ణయాలు తీసుకుంటానన్నారు. అప్పటితో పోల్చుకుంటే ప్రస్తుతం పరిస్థితి దిగజారిందన్నారు.

## రవూఫ్ అజర్‌పై నిషేధానికి చైనా అడ్డంకి



**ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 11:** పాక్ నిషేధి ఉగ్రవాద సంస్థ జైషేముహ్మద్ వ్యవస్థాపకుడు మసూద్ అజర్ సోదరుడు రవూఫ్ అజర్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నోటిఫైచేయడాన్ని చైనా అడ్డగించింది. భారత్, అమెరికా దేశాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన ఈ ప్రతిపాదనను సాంకేతిక లోపంగా గుర్తించి స్తంభింపచేసింది. భద్రతా మండలికి ఈనెలలో చైనా అధ్యక్షత వహిస్తోంది. ఇటీవల జరిగిన సమావేశంలోనే సమితి భారత శాశ్వత రాయబారి రుచిరా కాంబోజ్ సమావేశంలో మాట్లాడుతూ పదేపదే స్తంభింపచేయడం, అడ్డగించడం అనేది ఇటీవలికాలంలోపెరిగింది. సహేతుకమైన కారణంచ ఊపించకుండానే అడ్డగించడం చైనాకు పరిపాటిగా మారిందని, ఇప్పటికే సమితిభద్రతా మండలిలో ఆంక్షలు వ్యవస్థ అత్యంత తక్కువగా ఉందని విమర్శించారు. రెండునెలల్లోనే రెండోసారి చేసినప్రతిపాదనను చైనా అడ్డుకున్నది. అబ్దుల్ రవూఫ్ అజర్ 1974లో పాకిస్థాన్‌లో జన్మించాడు. 2010లో అమెరికా ఆతడిపై నిషేధంప్రకటించింది. భారత విమానం ఐసి 814ను 1999లో హైజాక్‌చేసి తన సోదరుడు మసూద్ అజర్‌ను భారత్‌లోని జైలునుంచి విడిపించడంలో అతడే కుట్రకు సూత్రధారి అని భారత్‌ఆరోపించింది. భద్రతా మండలి శాశ్వత సభ్యదేశం చైనా పాకిస్తాన్‌కు అన్ని సందర్భాల్లోను అండగా నిలుస్తూ వస్తోంది. రవూఫ్ అజర్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించాలన్న భారత్ అమెరికాల విజ్ఞప్తిని తోసిపుచ్చింది. అలాగే ఆస్తులను స్తంభింపచేయాలని, ఆతడి ప్రయాణాలను నిషేధించాలని, ఆయుధాలపై కూడా నిఘా పెంచి స్వాధీనంచేసుకోవాలని భద్రతా మండలిలో ప్రతిపాదించింది. ఈఏడాదిజూన్‌లోకూడాచైనా భారత్‌యుఎస్‌లుచేసినవిజ్ఞప్తిని కూడా స్తంభింపచేసింది. అబ్దుల్‌రెహామాన్ మక్కీని 1267 అల్‌ఖైదా ఆంక్షల కమిటీకింద ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో నిషేధం విధించింది. మక్కీపై అమెరికా నిషేధం విధించింది. లష్కరే తాయిబా హెడ్ హాఫీజ్‌సయీద్ బావమరిది మక్కీ అని రెండుదేశాలు గుర్తించాయి. చివరినిమిషంలోనే చైనా ఈ ప్రతిపాదనపై అడ్డంకి పెట్టి స్తంభింపచేసింది. జైషేముహ్మద్ తరపున రవూఫ్ అజర్ కీలకంగాపనిచేస్తున్నట్లు అమెరికా ట్రెజరీ విభాగం ఇప్పటికేప్రకటించింది. జైషైముహ్మద్‌కు ఇంటిలిజెన్స్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్నట్లు అమెరికా ధృవీకరించింది. సమితి భద్రతా మండలిలో చైనా వైఖరిపట్ల భారత శాశ్వతరాయబారి రుచిరా కాంబోజ్ తీవ్రంగా విమర్శించారు. సభ్యులందరూ ఒకే వాణిపై ఉండాలని, అంతర్జాతీయ ఉగ్రవాదంపై సమిష్టిగా పోరుచేసేందుకు భద్రతా మండలి నిర్ణయాలు కీలకం అవుతాయని అన్నారు. గతంలోకూడా భారత్ మిత్రదేశాలుప్రతిపాదించిననిషేధిత పాకిస్తాన్ ఉగ్రవాదుల జాబితాపై చైనా అడ్డుచెపుతూ స్తంభింపచేసింది. 2019లో మసూద్ అజర్‌ను నిషేధిత ఉగ్రవాదిగాప్రకటించేందుకు చైనా అభ్యంతరాలు వ్యక్తంచేసింది. 2016లో కూడా భారత్ మళ్లీ ప్రతిపాదించింది.

యుకె, ఫ్రాన్స్ దేశాలు మద్దతుపలికాయి. పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై దాడికి అజర్ సూత్రధారి అని ప్రకటించింది. మళ్లీ 2017లో ఈ మూడుదేశాలు ప్రతిపాదించాయి. అన్ని సందర్భాల్లోను చైనా ఈ ప్రతిపాదనలను స్తంభింపచేసింది.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ బాధితులు

### *ఒక్కరోజులోనే 5.18 లక్షల కేసులు వెలుగులోకి - 59.26 కోట్లకు పెరిగిన కేసులు - 64.46 లక్షలకు చేరుకున్న మృతులు*

**జెనీవా, ఆగస్టు 11:** ప్రపంచదేశాల్లో కరోనా బాధితులు పెరిగిపోతున్నారు. రోజురోజుకూ లక్షల్లోనే కేసులు నమోదవుతున్నాయి. గత 24 గంటల్లో 5.18 లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 76 వేలమందికి కరోనాసోకి 827 మంది చనిపోతున్నారు. ప్రపంచంలో గురువారం నాటికి మొత్తం 59.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.46 లక్షలమంది చనిపోయారు మరో 44,320 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 54.44 కోట్లకుపైగా నమోదుకాగ ఆమరో 2.17 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.81 కోట్లమందికి కరోనాసోకివారిలో 18.87 లక్షలమంది చనిపోయారు. మరో 9485 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 63.87లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.20 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 15.11 లక్షలమంది చనిపోయారు. మరో 9972 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.50 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 54.84 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో ఇప్పటివరకూ 17.53 కోట్లమందికి కరోనాసోకి 14.53 లక్షలమంది చనిపోయారు. మరో 13,132 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 16.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 78.08 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.19 లక్షలమంది చనిపోయారు. మరో 10,584 మందిపరిస్థితి కలవరంతో ఉన్నారు. రికవరీలు 6.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.79 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా నమోదుకాగా 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే 1.18 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. వారిలో 17,858 మందిచనిపోగా రికవరీలు 1.13 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 3,88,887 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

## వీసా గడువు తీరిపోవడంతో సింగపూర్ నుంచి

### థాయిలాండ్‌కు రాజపక్ష పయనం

సింగపూర్, ఆగస్టు 11: శ్రీలంక మాజీ అధ్యక్షుడు గోటబయ రాజపక్ష తన సింగపూర్ వీసా కాలపరిమితి ముగియడంతో గురువారం ఆయన థాయిలాండ్‌కు బయలుదేరారు. ఆయన వీసా పరిమితిని పొడిగించాలని దరఖాస్తు చేసు కున్నారు. అయితే పరిమితులు సకాలంలో అందకపోవడంతో ఆయన వీసా కాలపరిమితి ముగుస్తున్నందున తాత్కాలికంగా థాయి లాండ్‌లో బసచేయాలనినిర్ణయించుకున్న రాజ పక్ష కుటుంబం థాయిలాండ్‌కు వెళ్లింది. అయితే థాయిలాండ్‌లో ఎక్కడ నివసిస్తారన్నది మాత్రం ఆదేశ విదేశాంగశాఖ ప్రకటించలేదు. గతజులై 13న మాల్దీవులకు పయనం అయిన రాజపక్ష దంపతులు అటుగా సింగపూర్‌కువెళ్లారు. అక్కడినుంచే ఆయన తన అధ్యక్షపదవికి రాజీనామా ప్రకటించారు. వీసా పరిమితి పొడి గించేంతవరకూ తాత్కాలికంగా థాయిలాండ్‌లో బసచేయాలని నిర్ణయించుకున్న రాజపక్ష దంపతులు గురువారం థాయిలాండ్‌కువెళ్లారు. అయితే ఆదేశంలో రాజకీయ ఆశ్రయం పొందడంలేదని అలాంటి దరఖాస్తు ఏదీ రాలేదని థాయిలాండ్‌ప్రకటించింది. అయితే తమ దేశంలోప్రవేశించేందుకు శ్రీలంక ప్రభుత్వంనుంచి రాజపక్ష తరపున విజ్ఞప్తి వచ్చిందన్నారు.

# ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌కు తీవ్ర అస్వస్థత

## వెల్లడించిన ఆయన సోదరి కిమ్ యో జోంగ్



**ప్యాంగ్యాంగ్, ఆగస్టు 11:** కరోనా మహమ్మారితో రెండేళ్లపాటు యావత్ ప్రపంచం అల్లాడిన సమయంలో ఒక్క కేసు కూడా నమోదుకాని ఉత్తరకొరియాలో ఇటీవల వైరస్ విజృంభించిన విషయం తెలిసిందే. రోజుల వ్యవధిలోనే లక్షల మంది ప్రజలు జ్వరం బారిన పడ్డారు. అదే సమయంలో దేశాధినేత కిమ్ జోంగ్ ఉన్ కూడా తీవ్ర అనారోగ్యం పాలయ్యారట. ఈ విషయాన్ని ఆయన సోదరి కిమ్ యో జోంగ్ తాజాగా వెల్లడించారు. అయితే ఆయనకు కరోనా సోకిందా లేదా అన్న విషయంపై మాత్రం ఆమె స్పష్టతనివ్వలేదు. కిమ్ అనారోగ్యం గురించి ఆయన సోదరి ఓ ప్రసంగంలో చెప్పినట్లు ఉత్తరకొరియా అధికారిక మీడియా వెల్లడించింది. జ్వరం కారణంగా తన సోదరుడు కిమ్ జోంగ్ ఉన్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని కిమ్ యో జోంగ్ తెలిపారు. కానీ ప్రజల పట్ల ఆయనకున్న ఆందోళన కారణంగా ఒక్క క్షణం కూడా ఆయన విశ్రాంతి తీసుకోలేదన్నారు. అయితే కిమ్ ఎప్పుడు అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని మాత్రం ఆమె వెల్లడించలేదు. ఈ సందర్భంగా దక్షిణ కొరియాపై కిమ్ యో జోంగ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశ కీలుబొమ్మలు తమ సరిహద్దుల్లోకి బెలూన్ల ద్వారా విష వస్తువులను పంపించారని, అందుకే ఉత్తరకొరియాలో వైరస్ విజృంభించిందని ఆమె మండిపడ్డారు. ఇలాంటిది మళ్లీ జరిగితే దక్షిణ కొరియా అధికార యంత్రాంగాన్ని అంతం చేస్తామని హెచ్చరించారు. కాగా ఉత్తరకొరియా అధినేత అనారోగ్యానికి గురయ్యారంటూ ఆ దేశం స్వయంగా అంగీకరించడం ఇదే తొలిసారి. గత కొంతకాలంగా కిమ్ అనారోగ్యంపై అనేక వార్తలు వస్తున్నాయి. అధిక బరువుతో బాధపడుతోన్న ఆయన ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో ఆసుపత్రిలో చేరినట్లు కథనాలు వెలువడ్డాయి. ఇదిలా ఉండగా గత నెలలో కిమ్ దాదాపు 17 రోజులపాటు మీడియాకు కనిపించలేదు. క్వారంటైన్ యుద్ధాన్ని జయించానని ఆయన చెప్పడంతో కిమ్‌కు కొవిడ్ సోకింది నిజమేనని తెలుస్తోంది.

ఈ యేడాది ఏప్రిల్‌లో ఉత్తరకొరియాలో కరోనా మహమ్మారి విజృంభించిన విషయం తెలిసిందే. దాదాపు 48 లక్షల మంది విష జ్వరాల బారిన పడ్డారు. అయితే సరైన వైద్య సదుపాయాలు, కరోనా పరీక్షల కిట్లు అందుబాటులో లేకపోవడంతో వీటిని కొవిడ్ కేసులుగా ఆ దేశం చెప్పలేదు. కేవలం కొన్ని కేసులను మాత్రమే కరోనా కేసులుగా నిర్ధారించింది.

## దుర్గి శిల్పకళాకేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**దుర్గి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** దుర్గి నాగార్జున శిల్పకళాకేంద్రాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ గురువారం సందర్శించారు. అక్కడ తయారవుతున్న శిల్పాలను చూసి ముగు ్ధలయ్యారు. శిల్పాలను చెక్కుతున్న శిల్పులతో మాట్లాడారు. తయారవుతున్న శిల్పాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయన్నారు. శిల్పకళాకేంద్రం నిర్వాహకులు చెన్నుపాటి శ్రీనివాసాచారిని ఇక్కడ తయారవుతున్న శిల్పాలను, శిల్పాల తయారీకి వాడుతున్న ముడిరాయి వివరాలను, ఇక ్కడ పనిచేస్తున్న శిల్పుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిరా ్వహకులు శ్రీనివాసచారి కలెక్టర్‌కు విగ్రహాన్ని బహుకరించారు.


శిల్పాలను పరిశీలిస్తున్న కలెక్టర్ శివశంకర్

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్

**దుర్గి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ గురు వారం పరిశీలించారు. పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పిల్లలకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా తిని సంతృప్తి వ ్యక్తం చేశారు. ముందుగా వంటశాలను పరిశీలించారు. ప్రతిరోజు విద్యార్థులకు అందుతున్న భోజన విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్ధాలను పరిశుభ్రంగా తయారు చేయాలని, మెను ప్రకారం అందించాలని సూచించారు. కలెక్టర్ శివశంకర్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు భోజనాన్ని రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు.


విద్యార్థులతో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూస్తున్న కలెక్టర్ శివశంకర్

## సమస్యల పరిష్కారానికి స్పందించిన కలెక్టర్

**దుర్గి, ఆగస్టు 11, ప్రభాతవార్త :**మండలంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ శివశంకర్ స్పందించారు. గురువారం దుర్గిలో జరిగిన పల్నాడు జిల్లా హెరిటేజ్ వాక్ కార్యక్రమానికి వచ్చిన ఆయనకు మండలంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దుర్గిలో పారిశుద్ధ్య కార్మికులు తమకు రెండు సంవత్సరాల నుంచి వేతనాలు ఇవ్వటం


కలెక్టర్ వద్ద తమ గోడును విన్నవించుకుంటున్న పారిశుద్ధ్య కార్మికులు

లేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి అక్కడేవున్న ఎంపిడిఒ బాలునాయక్‌ను వారి సమస్యను అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సూచించారు. ముటుకూరు పిహెచ్‌సిలో సరైన వైద ్యసేవలు అందటం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళగా సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకొని జిల్లా వైద్యా ్యధికారితో ఫోన్‌లో సంప్రదించి ఆ సమస్యను పరిష్కరించాలని సూచించారు. దుర్గి కస్తూరిభా పాఠశాలకు వెళ్లేందుకు సరైన రహదారి లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళగా ఆ ప్రాంతాన్ని సందర్శించి వెంటనే పరిష్కరించాలని ఇంజనీర్‌శాఖ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపిడిఒ బాలునాయక్, తహశీల్దారు రమేష్‌కుమార్, ఎంపిపి ఏచూరి సునీతాశంకర్, యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, ఎగటీల బుచ్చిబాబు, ఉన్నం వెంకటేశ్వర్లు, కపలవాయి శ్రీనివాసరావులు ఉన్నారు.

## పెట్టుబడిదారీ విధానంతో దేశానికి పెను ప్రమాదం

**యడ్లపాడు, అగస్టు 11, ప్రభాతవార్త :** పెట్టుబడిదారీ విధానంతో దేశానికి పెను ప్రమాదం పొంచి ఉందని, కమ్యూనిజమే ప్రత్యామ్నాయ మార్గమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక పీఅర్ విజ్ఞాన కేంద్రంలో గురువారం కమ్యూనిస్టు పార్టీ సీనయర్ నేత పోపూరి రామారావు తృతీయ వర్ధంతీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వతంత్రోద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో అయన మాట్లాడారు. పేదల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప ప్రజానేత పోపూరి రామారావు అని



సమావేశంలో ప్రసంగిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి వెంకటేశ్వరరావు

కొనియాడారు. దేశస్వాతంత్ర్యం కోసం దేశ నాయకులు చేసిన పోరాటాలను, త్యాగాలను తెలియజేశారు. అందులో కమ్యూనిస్టుల పాత్ర కీలకమైనదన్నారు. 1926లో బ్రిటీష్ ప్రభుత్వం కమ్యూనిస్టులపై 12 ఏళ్ళు పాటు నిషేదం విధించటమే అందుకు నిదర్శమన్నారు. స్వాతంత్రోద్యమంలో అర్ఎస్ఎస్ పాత్ర శూన్యమన్నారు. పైగా అది బ్రిటీష్ ప్రభుత్వానికి లొంగిపోయిందన్నారు. త్యాగధనుల ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్యం నేడు నేతిబీర కాయలో నేయి చందంగా మారిందన్నారు. రాజ్యాంగంలో పొందుపరచిన ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకితతత్వం, పెడరల్ వ్యవస్ధలు అమలు కావటం లేదన్నారు. సాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా దేశ:లో పేదరికం, అసమానతలు పెరిగిపోవటం దారుణమన్నారు. స్వాతంత్యం వచ్చినప్పుడు దేశంలోని ధనికుల అస్తి 350కోట్లు అయితే ఇప్పుడు వారి అస్తి 45లక్షల కోట్లకు చేరుకుందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ భాజపా ప్రభుత్వం అజాదీ అమృత్ మహోత్స వం జరుపుకోవటం సిగ్గుచేటు అన్నారు. కార్ల్‌మార్క్స్ పేర్కొన్న విధంగా ప్రజా పోరాటంతో పెట్టుబడి వ్యవస్థ ఎప్పటికైనా నాశనం కాక తప్పతదన్నారు. స్వాతంత్యం సమరయోధుల స్పూర్తితో నిజమైన స్వాతంత్ర్యం కోసం అందరు పోరాడాలని పిలుపునిచ్చారు. ముందుగా పోపూరి రామరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం వై రాధాకృష్ణ, నూతలపాటి కాళిదాసు, పోపూరి సుబ్బారావు, గంగయ్యచౌదరి, తోకల కోటేశ్వరరావు, జరుగుల శంకరరావు, ముత్తవరపు పద్మారావు, రామరావు, కారుచోల రోశయ్య, విద్యార్దులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోపూరి రామారావు తృతీయ వర్ధంతి సభ

**యడ్లపాడు, అగస్టు 10, ప్రభాతవార్త :** స్ధానిక సీఅర్ విజ్ఞాన కేంద్రంలో గురువారం సీపీఎం సీనియర్ నేత పోపూరి రామారావు తృతీయ వర్దంతి సభ నిర్వహించునున్నట్లు పీఅర్ విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు తెలిపారు. అనంతరం స్వాతంత్రోద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర అనే అంశంపై సెమినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి వెంకటేశ్వరరావు సెమినార్‌లో ప్రసంగిస్దారని తెలిపారు.

## పేద విద్యార్ధినికి ఆర్థిక సహాయం అందజేత

**చిలకలూరిపేట, ఆగస్టు11, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన పఠాన్ జువెలరీస్ అదినేత, పఠాన్ చినసత్తార్‌ఖాన్ ట్రస్ట్ అద్యక్షుడు పఠాన్ యూసుఫ్ పేద విద్యార్దినికి ఆర్దిక సహాయం అందచేశారు. నారాకోడూరు గ్రామానికి చెందిన వాసంతి అనే విద్యార్దినికి రూ 20వేలు ఆర్దిక సహాయం తన ప్రాణమిత్రుడు కూనల చంద్రకుమర్ ద్వితియ వర్దంతి సందర్బంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరి సుబ్రహ్మణ్యం, ఆరాధ్యుల రామకృష్ణ పాల్గొన్నారు.



## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## విజ్ఞాన్స్‌లో బీటెక్ ఫస్టియర్ తరగతులు ప్రారంభం

**పొన్నూరు, అగస్టు 11 ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం వడ్లమూడి విజా ్ఞన్స్ యూనివర్సిటీలో గురువారం నుంచి బీటెక్ ఫస్టియర్ తరగతులు ప్రారంభమయ్యాయని వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ ప్రొఫెసర్ పి.నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. సభకు ముఖ ్య అతిధిగా విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో చేరిన విద్యార్ధులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేసారు. విద్యార్ధులు చదవటమే అంతిమలక్ష్యం కాదు.. మీరు చదువుకున్న దానితో మంచి ఉద్యోగం పొందటమే అంతిమ లక్ష్యంగా నిర్ణయించుకోవాలన్నారు. విద్యార్ధులకు నైపుణ్యంతో పాటు పరిశోధనాత్మక ఆలోచనలు కలిగించాలనే ఉద్దేశంతో విద్యార్థులకు ఎన్ఈపి-2020ను అమలు చేస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ ప్రపంచంలో యువతకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని సాధించేందుకు అవసరమైన సామర్థ్యాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు. తమ యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులలో 90 శాతం మంది పిల్లలకు మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. తమ యూనివర్సిటీలో పనిచేసే అధ్యాపకులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవటం వలన నూటికి నూరు శాతం ఫలితాలను సాధిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రఘనాధన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ ప్రొఫెసర్ పి.నాగభూషణం

## విద్యాదీవెన పొందిన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

**పొన్నూరు, అగస్టు 11 ప్రభాతవార్త:** జగనన్న విద్యాదీవెన లాంచింగ్‌లో భాగంగా పొన్నూరు పురపాలక సంఘం నందు సచివాలయ సిబ్బంది, మరియు విద్యాదీవెన పొందిన లబ్ధిదారులు ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి జగనన్న విద్యాదీవెన ప్రోగ్రామ్‌ను వీక్షించుట జరిగింది. ఈ కార్యక్రమము ను మెప్మా పిడి. నారాయణ, మున్సిపల్ కమీషనర్ డాక్టర్ ఎన్.రాధా, మెప్మా పి.డి నారాయణ చేతుల మీదుగా విద్యాదీవెన పొందిన లబ్ధిదారులకు చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పురపాలక సంఘం సిబ్బంది, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


చెక్కును అందిస్తున్న దృశ్యం

## జగన్న విద్యాకానుక చెక్కులు పంపిణీ

### --ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, అగస్టు 11 ప్రభాత వార్త:** జగనన్న విద్యాకానుక ద్వారా 100 శాతం పీజు రియంబర్స్‌మెంట్ చేస్తూ విద్యార్థుల ఉన్నత చదువులకు తోడ్పడు తున్న ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. స్థానిక కొత్త పేటలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో గురువారం జగన్న విద్యాకానుక చెక్కులు పంపిణీ నిర్వహించారు. ఎమ్మెలే ్య అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేసారు. నియోజకవర్గంలో 4797 మంది తల్లుల ఖాతాల్లో దాదాపు 4 కోట్ల మేర విద్యాకానుక పథకం క్రింద నగదు జమ అవుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సయ్యద్‌ఖాలేదానసీమ్, వైస్ చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, కమీషనర్ ఎస్. జస్వంత్‌రావు, ఎంఈఓ లక్ష్మీనారాయణ, పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

## జెఎంజె కళాశాల విద్యార్థులు ర్యాలీ

**తెనాలి, అగస్టు 11 ప్రభాతవార్త:** మండలంలోని అంగళకుదురు వద్ద గల జెఎంజె కళాశాలలో గురువారం ఆజాదీకా అమృత మహోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర ్భంగా కళాశాల విద్యార్థిని లు పట్టణంలో ర్యాలీ నిర్వహించి సుందరయ్యకాలనీలో ఇంటింటికీ జాతీయ జెండాలను పంచి పెట్టారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ షైనీ, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**తెనాలి, అగస్టు 11 ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఇంటింటికీ మన ప్రభుత్వం ద్వారా పట్టణంలోని ప్రజలు సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెలే ్య అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. 14 వ వార్డులో చిర్రావూరు ప్రాంతంలో గురువారం ఇంటింటికీ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుని సాధ్యమైనంత మేర అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సయ్యద్‌కాలేదా నసీం, వైస్ చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ వసంతరావు, పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు,


వార్డులో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అన్నాబత్తుని

## జన జాగరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**చిలకలూరిపేట, ఆగస్టు11, ప్రభాతవార్త :**14 వ తేది రాత్రి నరసరావుపేటలోని కోటప్పకొండ రోడ్డులో గల పార్టీ కారా ్యలయంలో జరుగు జన జాగరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని బిజెపి పార్టీ ఆజాదీకా అమృత్ మహోత్సవ్ పేరుతో ప్రజలలో జాతీయ భావావేశాన్ని సృష్టించి రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత ్వం 44 లేబర్‌చట్టాలను 4 లేబర్ కోడ్స్‌గా మార్చిందని, మరియు 12 గంటల పని విధానాన్ని తెచ్చిందని వేంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు.

## జెముడుబాడులో ఆజాదీకా అమృత్ మహోత్సవాలు

**కొల్లిపర, అగస్టు 11 ప్రభాతవార్త:** ఆజాదీకా అమృత్ మహోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని జెముడుబాడులో గురువారం జాతీయ జెండాలతో అధికారులు, ఉపాధిహామీ వేతన దారులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని గ్రామ పురవీధుల్లో నిర్వహిస్తూ మేరా భారత్‌మహాన్ అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన అమరవీరులను స్మరించుకోవటానికి ఈ అమృతోత్సవాలు నాందిపలికాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సిద్దెల చంద్రబోస్, తహశీల్ధార్ నాంచారయ్య, కార్యదర్శి మృత్యుంజయరావు తదితరులు పాల్గొన్నారు.


ఆజాదీకా అమృతోత్సవ కార్యక్రమంలో భాగంగా జెముడుబాడులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

## వైభవంగా శ్రీ రేణుకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

**నాదెండ్ల, ఆగస్టు11, ప్రభాతవార్త:** మండలంలోని అమీన్‌సాహెబ్ పాలెం గ్రామంలో శ్రీ రేణుకా పరమేశ్వరి అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమంలో గరువారం మాజీమంత్రి ప్రతి ్తపాటి పుల్లారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమార్కెట్ యార్డు కమిటి ఛైర్మన్ నెల్లూరి సదాశివరావు, చిలకలూరిపేట మండల అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, గట్టినేని రమేష్, కందుల రమణ, మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## కావూరి అంజయ్య భౌతిక కాయానికి పూలమాలవేసి ఘననివాళి

**చిలకలూరిపేట, ఆగస్టు11, ప్రభాతవార్త:** మండలంలోని తాతపూడి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కావూరి అంజయ్య గురువారం మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వారి గృహనికి వెళ్లి కావూరి అంజయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మండల అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, గట్టినేని రమేష్, మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ర్యాలీ

**చిలకలూరిపేట, ఆగస్టు11, ప్రభాతవార్త:** స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా భారతదేశం యావత్తు ఘనంగా ఆజాదీకా అమృత్ కార్యక్రమం నిర్వహిస్తుంది.


రోటరిక్లబ్ ఆఫ్ చిలకలూరిపేటఆధ్వర్యంలో ర్యాలి నిర్వహిస్తున్న క్లబ్ సభ్యులు

గురువారం పట్టణలో రోటరీక్లబ్ ఆప్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో బారీగా ఆజాదీకా అమృత్ ర్యాలి క్లబ్ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని, స్వాతంత్ర్య స్పూర్తితో దేశనాయకులను గుర్తుంచుకోవాలని తెలిపారు. అనంతరం పట్టణంలో విద్యార్దిని, విద్యార్దులతో భారీ ర్యాలి నిర్వహించి పట్టణంలో దేశ నాయకులు విగ్రహలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రోటరిక్లబ్ 3150 డిస్టిక్ట్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్‌రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి, కార్యదర్శి హరిదాసుల శ్రీనివాసరారావు, పట్టణ ఫెర్‌హౌస్ యస్ఐ, పండరీపురం రోటరి క్లబ్ డైరక్టర్లు లంకా ఆదినారాయణ రెడ్డి, అలంగార్ మోహన్, క్లబ్ అధ్యక్షుడు పోలిశెట్టి రాఘవయ్య, కార్యదర్శి రంగానాయక్, కోశాధికారి ఆలా దాసునాయన, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, కమీషనర్ చుక్కల గోవిందరావు, శానిటరి ఇన్‌స్పెక్టర్లు షేక్ ఇస్మాయిల్, శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి పటేల్, పట్టణ యస్ఐ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో**

పట్టణంలోని శ్రీ శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవం పురస్కరించుకుని విద్యార్దులతో పట్టణంలో గురువారం భారీ ర్యాలి నిర్వహించారు.




హైస్కూల్ నుండి మొదలైన ర్యాలి ప్రదాన పురవీధులుమీదుగా విద్యార్దిని, విద్యార్దులు మరియు యన్‌సిసి విద్యార్దులతో నరసరావుపేట సెంటర్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం దాకా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రధానోపాద్యాయురాలు అరుణకుమారి మాట్లాడుతూ విద్యార్దులలో, ప్రజలలో స్వాతంత్ర్య స్పూర్తి నింపేందుకు, జాతీయ భావం నింపేందుకు ఈ ర్యాలి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం నరసరావుపేట సెంటర్‌లో మానవహారంగా ఎర్పడి జాతీయ గీతాలను ఆలపించారు. విద్యార్దిని, విద్యార్దులు దేశనాయకులు, తెలుగుతల్లి వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయురాలు అరుణకుమారి, విద్యాకమిటి ఛైర్మన్ యడ్లసురేష్, వార్డు కౌన్సిలర్ యడ్ల ఇందిర, యన్‌సిసి ఆఫీసర్ సుభాషిణి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి పటేల్, వీరయ్యమాష్టారు, ఉపాద్యాయులు, ఉపాద్యాయునీలు పాల్గొన్నారు.

## ఈసెట్ ఫలితాల్లో జివిఆర్ విద్యార్థుల విజయభేరి

**గుంటూరు విద్య, ఆగష్టు 11, ప్రభాతవార్త :** గతనెల రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈసెట్ ఫరీక్షా ఫలితాల్లో జివిఆర్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారని జివిఆర్ కోచింగ్



సెంటర్ డైరెక్టర్ తురకా వీరయ్య తెలిపారు. రాష్ట్రస్థా ్థయిలో ఎ.శ్రీరామ్ 22 ర్యాంకు, ఇసిఇ బ్రాంచి నుంచి బి.నాగలక్ష్మి 31, ఎం శ్రీలక్ష్మి 500, ఎం.వాణి 832, కెమికల్ బ్రాంచి నుంచి సిహెచ్ రాజశేఖర్ 37, హర్షితసాయి లక్ష్మి 121, కె.త్రివేణి 265 ర్యాంకులు సాధించగా మెకానికల్ బ్రాంచి నుండి బి.సూర్యనారాయణ 225 ర్యాంకు, ఎం.దిలిప్ 796, శ్యాంసుందర్ 890, జయ్ వెంకటేష్ 967, అగ్రికల్చర్ బ్రాంచి నుండి మౌనిక రాష్ట్రస్థాయిలో 98వ ర్యాంకు సాధించినట్లు డైరెక్టర్ తెలిపారు. ర్యాంకర్లను మాజీహోంమంత్రి మేకతోటి సుచరిత అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, సాల్మన్‌పాల్, మంగయ్యలు పాల్గొన్నారు.

# రూపెనగుంట్లలో ఆజాదికా అమృత్ మహోత్సవ ర్యాలీ

నకరికల్లు, ఆగస్టు 11 ప్రభాతవార్త : మండలంలోని రూపెనగుంట్ల గ్రామంలో గురువారం ఆజాదికా అమృత్ మహోత్సవ ర్యాలీని నిర్వహించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ



ఉపాధిహామీ పథకం కింద గ్రామంలోని చెరువుపై జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి గిరి, ఏపిఓ కె.ప్రసాద్, గ్రామ సర్పంచ్, ఉపాధిహామీ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శి ఎస్.కె.అబ్దుల్లా, స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.5 లక్షల చెక్కును కలెక్టర్‌కు అందజేత

**నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త :** ఆజాదీకా అమృత మహోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు మహాత్మాగాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి గురువారం రూ.5 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి



**రూ.5 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ శివశంకర్‌కు అందజేస్తున్న డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే గోపిరెడ్డి తదితరులు**

పాల్గొన్నారు. డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ వైద్యశాల తరపున ఆజాదీకా అమృత మహోత్సవ ఉత్సవాలకు రూ.5 లక్షలను అందజేయడం జరిగిందన్నారు. ఈ నెల 14న పట్టణ శివారులోని గుంటూరురోడ్డులోని ఆర్.కె.రెస్టారెంట్ వద్ద ఆజాదీకా అమృత మహోత్సవంలో భాగంగా 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పైలాన్ నిర్మాణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి తమవంతుగా ఆర్థిక చేయూతను ఇచ్చామని డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ పైలాన్ అత్యంత అద్భుతంగా నిర్మించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ ఆజాదీకా అమృత మహోత్సవ వేడుకల విజయవంతానికి సహకారం అందజేసిన డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో లింగంగుంట్ల మాజీ సర్పంచ్ పొన్నపాటి ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# కామ్రేడ్ సంపత్‌కు ఘన నివాళి

**నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త :** ఏఐఎస్ఎఫ్ నరసరావుపేట ఏరియా కార్యదర్శి మేకల సంపత్ మృతి బాధాకరమని జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ కాసా రాంబాబు అన్నారు. గురువారం సిపిఐ నాయకులు సంపత్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. సంపత్ మృతి భారత కమ్యూనిస్ట్ పార్టీకి, ఏఐఎస్ఎఫ్‌కు తీరని లోటని వారు పేర్కొన్నారు. నియోజకవర్గ కార్యదర్శిగా పని చేస్తూ విద్యార్థుల హక్కుల కోసం అనేక ఉద్యమాలలో సంపత్ పాల్గొన్నారని తెలిపారు. ఆయన ఆశయసాధన కోసం కృషి చేస్తామని సిపిఐ నాయకులు కాసా రాంబాబు, ఉప్పలపాటి రంగయ్య, ముస్తఫా, సైదా, రాజు, సుభాని, నాసర్ తదితరులు పేర్కొన్నారు.

# ఈశ్వర్ కళాశాలలో ఆజాదీకా అమృత మహోత్సవ వేడుకలు

**నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఆజాదీకా అమృత మహోత్సవ వేడుకలు జరిగాయి. వివరాలను కళాశాల కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ షరీఫ్‌లు తెలియజేశారు. ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు కళాశాలలో వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు 11న చిత్రలేఖనం పోటీలు, 12వతేదీన వ్యాసరచన పోటీలు, 13వతేదీన ర్యాలీ జరుగుతాయన్నారు. మొదటి రోజున జరిగిన చిత్రలేఖనం పోటీలలో 98 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ పోటీలలో విజేతలకు కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.

# ఎన్ఇసి కళాశాలలో వర్క్‌షాప్

**నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త :** ఎన్ఇసి కళాశాలలో హెస్టోఎక్స్ పొటైనర్ వర్క్‌షాప్‌ను గురువారం నిర్వహించారు. విద్యార్థులకు బెంగుళూరు నుండి వచ్చిన శిక్షకులు వివరాలను అందించారు. 2019లో ప్రారంభమైన ఏఆర్‌సి ట్రైనింగ్ ఇండస్ట్రీ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఏడాది సిలబస్‌లో మార్పులు చేసుకోవడం జరుగుతుందన్నారు. కళాశాల వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అడ్వాన్స్ ఏరియాలలో శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్ మాట్లాడుతూ ఇటువంటి శిక్షణా శిబిరాల ద్వారా విద్యార్థులందరూ తమ సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సునీల్, డాక్టర్ ఎం.శ్రీనివాసకుమార్,అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు జిల్లా ఎస్పీ సత్కారం

**నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త :** ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డు మహ్మద్ రోషన్ జమీర్‌కు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి గురువారం సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెనాలి పట్టణంలో పోలీస్ కంట్రోల్ కేంద్రం నందు విధులు నిర్వహిస్తూ జమీర్ ఉద్యోగ విరమణ చేశారని తెలిపారు. పోలీస్‌శాఖలో 45 సంవత్సరాలు విధులు నిర్వహించి ఆయన సేవలందించడం జరిగిందన్నారు. జిల్లాలో పని చేస్తున్న హోంగార్డులు తమ ఒక రోజు వేతనాన్ని రోషన్‌కు రూ.5,44,570లను అందజేయడం జరిగిందన్నారు. హోంగార్డులకు ఈ సందర్భంగా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అభినందనలు తెలిపారు.



# ఏఎంరెడ్డి విద్యార్థుల ర్యాలీ

**నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి కళాశాల విద్యార్థులు హర్ ఘర్ తిరంగ యాత్ర కార్యక్రమం నిర్వహించారు. విద్యాసంస్థల సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. త్రివర్ణ పతాకం దేశ ప్రజల ఐక్యతకు చిహ్నమన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని దేశంలోని అందరూ జాతీయ జెండాను ఎగురవేయడం సంతోషమని అట్లూరి శాంతి ఈ సందర్భంగా తెలిపారు. కళాశాల విద్యార్థులు ప్రకాష్‌నగర్ లోని పలు ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.ఎస్.వి.ఆర్.కుమార్, డాక్టర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# చాకలికుంట తండాలో పర్యటించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**రొంపిచర్ల, ఆగస్టు 11 ప్రభాతవార్త :** మండలంలోని చాకలికుంట తండా గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌లు పర్యటించారు. గ్రామంలో గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల అభివృద్ధితో పాటు నివాసితులకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలను, మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలిపారు. గ్రామంలో 83 మందికి ఇళ్ళ పట్టాలు, ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రధాన సమస్యగా ఉన్న మంచినీటి సరఫరా కోసం రూ.10 లక్షల వ్యయంతో మంచినీటి పైపులైన్లు ఏర్పాటు చేశామన్నారు. ఫిల్టర్ బెడ్‌ల కోసం మరో రూ.8 లక్షలు వ్యయం చేస్తున్నామన్నారు. రూ.27 లక్షలతో డ్రైన్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రూ.10 లక్షలతో గ్రామంలో సి.సి.రోడ్డు ఏర్పాటు చేశామన్నారు. గ్రామస్తులు రాకపోకలు సాగించేందుకు ఎన్ఎస్‌పి మేజర్ కాలువ దాటేందుకు అండర్ టన్నెల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా బ్రిడ్జి కావాలని గ్రామస్తులు కోరారని, ప్రతిపాదనలు పంపి సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయిస్తామన్నారు.



**మండలంలో పర్యటిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి**

# ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో కెరీర్ పై అవగాహన సదస్సు

**నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త :** ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో కెరీర్ పై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. క్లీన్ ఆక్సి సొల్యూషన్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కెరీర్‌పై అవగాహన సదస్సు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం.శేషగిరిరావు, క్లీన్ ఆక్సి సంస్థ అధినేత సతీష్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు ఫార్మసీ రంగంలో ఉన్న వివిధ ఉపాధి అవకాశాలను తెలియజేశారు. మెడికల్ రైటింగ్, మెడికల్ కోడింగ్, క్లినికల్ రీసెర్చ్, క్లినికల్ డేటా మేనేజ్‌మెంట్, ఫార్మసీ, విజిలెన్స్, రెగ్యులేటరీ ఎఫైర్స్, మెడికల్ డివైజర్స్ తదితర అంశాలను వివరంగా తెలియజేశారు. కళాశాలలో ఉన్న మౌలిక వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సెక్రటరీ ఎంఆర్ శేషగిరిరావు విద్యార్థులకు సూచించారు.

# తిరుమల కళాశాలలో ఆజాదీ కా అమృత మహోత్సవ ం

**నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త :** స్థానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం ఆజాదీకా అమృత మహోత్సవ కార్యక్రమాలు జరిగాయి. చిత్రలేఖనం పోటీలను నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. భావిభారత పౌరులందరూ దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. ఉత్తమ పౌరులుగా ఎదగాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పద్మావతి, క్రాంతికుమార్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన

**నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త :** పట్టణంలోని 5వ వార్డులో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు పర్యటించారు. క్రిష్టియన్‌పాలెం, శివసంజీవయ్య కాలనీలలో వారు ఇంటింటికి వెళ్ళి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను వారికి వివరించారు. టిడిపి ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రం అప్పుల ఊబిలోకి కూరుకుపోతుందని విమర్శించారు. రాష్ట్రానికి పూర్వ వైభవం కావాలంటే చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్ తదితరులు ఉన్నారు.

# బలహీన వర్గాల వారిని వైకాపా మోసం చేస్తుంది

## డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త :** బలహీన వర్గాల వారిని వైకాపా మోసం చేస్తుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం టిడిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబు 25 సంక్షేమ పథకాలను బలహీన వర్గాల వారి కోసం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. వైకాపా వాటిని తొలగించిందన్నారు. వారు పోరాడి సాధించుకున్న చట్టాలను, పథకాలకు మంగళం పాడుతున్నారని ఆరోపించారు. వారి అభివృద్ధికి ఎక్కడా నిధులు విడుదల చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ప్రసాద్, కుమార్, కుంపటి రవి, మధు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



**కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు**

# హర్ ఘర్ తిరంగ కార్యక్రమం

**నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాల ఎన్‌సిసి విభాగం కెప్టెన్ బిఎస్ఆర్‌కె రాజు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆజాదీకా అమృతోత్సవంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికి వెళ్ళి జాతీయ పతాకాన్ని అందజేసి భారతీయ జెండా ప్రాముఖ్యతను వివరించి వారి ఇళ్ళపై జెండాలను ఎగురవేసి వచ్చినట్లు కెప్టెన్ బిఎస్ఆర్‌కె రాజు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఎన్‌సిసి క్యాడెట్స్ 75 సంవత్సరాల స్వతంత్ర ఉత్సవాలను పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కెప్టెన్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ సుధీర్, పి.శ్రీనివాస్, శాస్త్రీ, శంకరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఝాన్సీరాణి, కోటేశ్వరరావు, వేణుమాధవ్ పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ దేశ భక్తిని అలవర్చుకోవాలి

**విజయపురిసౌత్, ఆగస్టు 11 ప్రభాతవార్త :** మాచర్ల మండలంలోని వి.పి.సౌత్ గ్రామంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా హెరిటేజ్ వాక్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో జాతీయ జెండా తో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా త్రివర్ణ పథకాన్ని చేతబూని భారత్‌మాతాకి జై అని నినాదాలు చేస్తూ పురవీధుల్లో తిరిగి దేశభక్తిని చాటారు. అనంతరం మండల నాయకులు బూడిద శ్రీను దేశం కోసం ప్రాణాలను అర్పించిన గొప్ప నాయకుల గురించి, స్వాతంత్ర యోధుల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు బూడిద మంగమ్మ, జెడ్పీటీసీ మల్లుస్వామి, వైకాపా జిల్లా కార్యదర్శి తోటకూర పరమేశ్వరరావు, సర్పంచ్ వెంకట్రావమ్మ, వెంకటేశ్వరరెడ్డి, ఎంపిడిఓ సురేష్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి దస్తగిరి, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# మూడేళ్ళ పాలనలో ఎన్నికల వాగ్ధానాలన్నీ అమలు చేశాం

## శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు

**నూజెండ్ల,ఆగస్టు11,ప్రభాతవార్త:** పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆ దిశగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని రాముడుపాలెం, రాముడు పాలెం తండా గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



బొల్లాకు గ్రామస్తులు, మండల పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బొల్లా గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలన, పథకాల అమలు గురించి వివరించారు. బొల్లా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ కుల, మత భేదాలు లేకుండా పథకాలు అందిస్తున్న ఏకైక పార్టీ వైకాపాయే అని అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన అన్ని ఎన్నికల వాగ్ధానాలను మూడేళ్ళ పాలనలోనే సంపూర్ణంగా అమలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి కుటుంబానికి సరాసరిగా ఏడాదికి వివిధ పథకాల రూపేనా లక్ష రూపాయలు లబ్ధి అందించిన ప్రభుత్వం తమదే అన్నారు. వైకాపా పాలన ఓర్వలేని టీడీపీ దుష్టచతుష్టయం కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు వ్యక్తిగత సా ్వర్ధం కోసం వినుకొండ ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా చేసుకొని దుష్ ప్రచారం చేస్తూ ప్రజలకు ద్రోహ ం చేస్తున్నారని విమర్శించారు. మూడేళ్ళ పాలనలో వినుకొండ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని ముమ్ముందు ఇంకా అభివృద్ధి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మేడం జయరామిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నక్కా నాగిరెడ్డి, బత్తుల చిన్నబ్బాయి, కొమ్మిరిశెట్టి రామారావు, కంచర్ల బాబు, నాగరాజునాయక్, పి.పిచ్చిరెడ్డి, వంగూరి ప్రసాద్, రమణారెడ్డి,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

**వినుకొండ,ఆగస్టు11,ప్రభాతవార్త:** స్థానిక శ్రీనివాసనగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం ఉదయం 7 గంటలకు కుంభారోపణ అగ్ని ధ్యానం, కుంభపూజ నిత్యహోమం మూల మంత్ర హోమం 10 గంటలకు స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేలు జీ.వీ ఆంజనేయులు, మక్కెన మల్లిఖార్జునరావులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అమృత్ సరోవర్ నిర్మన్‌లో భాగంగా చెరువుల నిర్మాణం పూర్తి

**నూజెండ్ల,ఆగస్టు11,ప్రభాతవార్త:** మండలంలో అమృత్ సరోవర్ నిర్మన్‌లో భాగంగా చెరువుల నిర్మాణం కొరకు ఐటిసి, మైరాడా వారి ఆధ్వర్యంలో ఉప్పలపాడు, తెల్లపాడు, ములకలూరు పంచాయితీ కొండ్రపోలు గ్రామాల్లో చెరువు నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని మండల స్థాయి అధికారులు తెలిపారు. హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది చెరువు వద్ద జెండా పండుగ కార్యక్రమం నిర్వహించారు.



# మండలంలో కొమ్మాలపాటి విస్తృత పర్యటన

**క్రోసూరు ఆగష్టు 11 ప్రభాత వార్త :** క్రోసూరు మండలంలోని నాగవరం, బయ్యవరం, గరికపాడు గ్రామాల్లో గురువారం మాజి ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ విస్తృతంగా పర్యటించి ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడా జరగలేదని మన రోడ్లు చూస్తూ ఆ విషయం అర్ధం అవుతుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు అన్నీ రకాలుగా నష్టపోతున్నారని ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలో వచ్చి అన్నీ రకాలుగా ధరలు పెంచి రాక్షస పాలన సాగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసామని చెపుకోవడమే తప్ప ఎక్కడా అభివృద్ధి జరగలేదని అన్నారు. వర్షం పడితే రోడ్ల పరిస్థితి ఎలా ఉంటుందో మండల ప్రజలకు తెలుసని అన్నారు. తెదేపా హాయంలో ప్రతి గ్రామంలో సి.సి రోడ్లు వేసి గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత తమదే అని అన్నారు. గ్రామాల్లో మాజి ఎమ్మెల్యే పర్యటిస్తున్న సందర్భంగా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. వారి వారి సమస్యలు విన్నవించుకుంటున్నారు. రాబోయేది తెదేపా ప్రభుత్వమే అని ఎవరూ అధైర్య పడవద్దని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



**మాజి ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కు హారతి పడుతున్న మహిళ**

# 1950 గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

**క్రోసూరు ఆగష్టు 11 ప్రభాత వార్త :** నరసరావుపేట ఎస్.ఇ.బి స్పెషల్ స్వాడ్ అధికారులు మండల కేంద్రమైన క్రోసూరు శివారు యర్రబాలెం గ్రామంలో రాత్రి దాడులు నిర్వహించి 7 వేల రూపాయలు విలువ చేసే గుట్కా ప్యాకెట్లును సీల్ చేసినట్లు క్రోసూరు ఎస్.ఇ.బి సి.ఐ వినయ్‌కుమార్ గురువారం విలేకరులకు తెలిపారు. యర్రబాలెం గ్రామంలో చింతా ఏడుకొండలు ఇంట్లో తనిఖీలు చేసి 1950 గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని నింధితుడుని స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఎస్.ఇ.బి సి.ఐ వినయ్‌కుమార్ తెలిపారు.

# కృష్ణానది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అచ్చంపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త :** ఉన్నతాధికారుల సూచనల మేరకు పులిచింతల ప్రాజెక్ట్ నుంచి గురువారం 2.00 లక్షల క్యూ సెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుందని, అంతేకాక ఇంకా వచ్చే ఇన్‌ఫ్లోలను బట్టి ఎప్పుడైనా ఔట్‌ఫ్లోలు 3.00 లక్షల క్యూసెక్కుల కంటే ఎక్కువగా నీటిని దిగువకు విడుదల చేయటం జరుగుతుందని ఎస్.ఐ. సి.హెచ్.మణికృష్ణ తెలియజేశారు. కావున అచ్చంపేట మండల పరిధిలో గల జాలర్లు ఎవరూ కృష్ణానదిలోకి చేపల వేటకు వెళ్ళరాదన్నారు. పడవలు నడపరాదని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కృష్ణానది పరివాహక ప్రాంతాలలో ఉన్న గ్రామాల ప్రజలు, లోతట్టు ప్రాంతాలలో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే రెవిన్యూ, పోలీస్ శాఖలకు తెలియజేయాలని ఎస్.ఐ. సి.హెచ్.మణికృష్ణ తెలియజేశారు.



**మాట్లాడుతున్న ఎస్.ఐ. సి.హెచ్.మణికృష్ణ**

# అందుకూరులో మొక్కలు నాటిన వైసీపీ నాయకులు

**క్రోసూరు ఆగష్టు 11 ప్రభాత వార్త :** క్రోసూరు మండలంలోని అందుకూరు గ్రామంలో సర్పంచ్ సౌభాగ్యల ఆధ్వర్యంలో ఎంపియూపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు వైసీపీ నాయకులు స్కూల్ ఆవరణంలో, రోడ్డు పక్కన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటటమే కాకుండా వాటిని బతికించడానికి కృషి చేయాలని అన్నారు. చెట్ల వలన వాతావరణం చల్లగా ఉంటుందని సంవృద్ధిగా వర్షాలు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణంరాజు, ఎంపిపి పెరుమాళ్ళపల్లి కోటయ్య, జడ్పిటిసి జమీలా గఫూర్, నారు శ్రీనివాసరెడ్డి, గార్లపాటి దాసు, జంగా నవీన్, వీరభద్రం, మేదర రోశయ్య, తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

## 'జిన్నా' ఫస్ట్‌లుక్ సన్నీలియోన్ పోస్టర్



బాలీవుడ్‌లో మోస్ట్ హ్యాపెనింగ్ స్టార్ హీరోయిన్ సన్నీలియోన్ తెలుగులో పూర్తిస్థాయిలో నటిస్తున్న చిత్రం జిన్నా.. ఈచిత్రం యూనిట్ అమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది.. ఈచిత్రంలో సన్నీలియోన్ పాత్ర ఏంటి? అమె ఎలా నటి స్తుందో తెలుసు కోవాలని అభిమానులు ఆసక్తిగా ఉన్నారు.. ఈసందర్భంగా కొత్త లుక్ పోస్టర్ మీడియాలో విపరీతమైన బజ్ క్రియేట్ చేస్తోంది.. ఈషాన్ పూర్య దర్శకత్వం వహించిన ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే రచయిత అయిన కోన వెంకట్ అందిస్తున్నారు.. ఈచిత్రంలో హీరో మంచు విష్ణు సరసన సన్నీలియోన్, తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలైన మరో డైనమిక్ హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ కూడ స్క్రీన్ షేర్ చేసుకుంటోంది.. తెలుగు, తమిళ, మలయా ళం, హిందీలో నాలుగు భాషల్లో రూపొందుతున్న ఈచిత్రాన్ని అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంయు క్తంగా నిర్మిస్తున్నాయి... కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొం దుతున్న జిన్నా మంచి బజ్‌ను సొంతం చేసుకుం టోంది.. ఇన్‌స్టాగ్రామ్ లో హీరో విష్ణుతో సన్నీలియోన్ రీల్స్, విష్ణు ఆయన బృందంతో సన్నీ ఓ చమత్కార రీల్స్ విడుదల చేసి ప్రేక్షకులను ఆలరించారు.. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు..

## 'ప్రేమదేశం' టీజర్‌కు స్పందన

సిరి క్రియేటివ్ వర్క్స్ పతాకంపై త్రిగున్, మేఘా ఆకాష్ జంటగా నటిస్తున్న చిత్రం ప్రేమదేశం.. ఈచిత్రంలో అలనాటి అందాల తార మధుబాల ప్రత్యేకపాత్రలో కన్పించనున్నారు.. కొత్త దర్శకుడు శ్రీకాంద్ సిద్ధమ్ దర్శకత్వంలో రూపొందుతోంది.. యువ పాషనేట్ శిరీష సిద్ధమ్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలోని పాటలకు, ఇటీవల విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని యూనిట్ తెలిపింది..



ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. 1996లో విడుదలైన పెద్దహిట్ చిత్రం ప్రేమదేశం సినిమా అప్పట్లోయువతను ఆకట్టుకుందని, అయితే చాలా కాలం తర్వాత ఇపుడు అదేటైటిల్‌తో వస్తున్న ప్రేమదేశం సినిమాకు మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. కాగా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. ఇందులోని పదములే లేవుపిల్ల ..అనే పాట కూడ అన్ని మాధ్యమాల్లో టాప్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. ఇందులో నించిన వారందరూ కొత్తవారైనా చాలా చక్కగా నటించారని మేకర్స్ తెలిపారు.. టీజర్‌ను చూస్తే చాలా ఫ్రెష్‌గా కాన్ఫిడెంట్‌గా అట్రాక్టివ్‌గా అన్పిస్తుందన్నారు.. మేఘా ఆకాష్ అందం, మిగతా నటీనటుల కొత్తదనం, మణిశర్మ సంగీతం గారి పాత్రలు, ఛాయాగ్రహకుడి పనితనం, కొత్త దర్శకుడైనా కూడ ఔట్ అండ్‌అవుట్ యూత్‌నుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్న ఈచిత్రం ఫ్యామిలీ ఆడియెన్స్ అందరినీ కచ్చితంగా అలరిస్తుంది... కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌తో చిత్రీకరించబడుతున్న ఈసినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకని సెప్టెంబర్‌లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.





## 'లెహరాయి' పాట విడుదల



ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ సమర్పనలో ఎస్‌ఎల్‌ఎస్ మూవీస్ నిర్మాణ సంస్థలో యంగ్ టాలెంటెడ్ హీరో రంజిత్, సౌమ్య మీనన్ హీరోహీరోయిన్లుగా , ధర్మపురి ఫేం గగన్ విహారి, రావు రమేష్, సీనియర్ నరేష్, ఆలీ ముఖ్యతారాగణంగా నటిస్తున్న చిత్రం లెహరాయి.. రామకృష్ణ పరమహంస దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మద్దిరెడ్డి శ్రీనివాస్ ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. ఈచిత్రం టైటిల్ చాలా ఫేమస్ కావటం విశేషం... ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుం టోంది.. ఘంటాడి కృష్ణ ఈచిత్రంతో జికే ఈజ్ బ్యాక్ అన్నట్టు సెకండ్ ఇన్నింగ్స్‌ను స్టార్ట్ చేశారు. ఇప్పటికే ఈచిత్రం నుంచి విడుదలైన సాంగ్ మిలియన్ వ్యూస్ రాబట్టుకుంది.. ఈచిత్రం నుంచి రెండో పాటను విడుదల చేశ్శారు. ప్రముఖ సింగర్ సిద్ధ్ శ్రీరామ్ ఆలపించారు.. కాగా థర్డ్‌సింగిల్‌ను ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి విడుదల చేశారు. ఈచిత్రంలో 7 పాటలుం టాయని మేకర్స్ తెలిపారు. మంచి ఫీల్ ఉన్న కథలోచిత్రాన్ని తెరకెక్కించినట్టు తెలిపారు.. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నామని మేకర్స్ వివరించారు.



వైజాగ్‌లో 'వాంటెడ్ పండుగాడు' యూనిట్ పర్యటన చిత్రం

## ఓటిటిలో రాబోతున్నన'హోలీ వుండ్'



సహస్ర సినిమాస్ ప్రై.లి. సమర్పణలో జానకి సుందర్, అమృతా వినోద్, సాబు ప్రొదిక్ ప్రధానపాత్రల్లో , సందీప్ ఆర్ మలయాళంలో నిర్మించిన చిత్రం హోలీవుండ్.. అశోక్ ఆరాన్ దర్శకుడు.. లెస్బియన్ నేపథ్యంలో రూపొందిన ఈ సైలెన్స్ సినిమా ఎన్నో కాంట్రవర్సీల మధ్య ఈనెల 12న ఎస్ఎస్ ఫ్రేమ్స్ ఓటిటి ద్వారా గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాత సందీప్ ఆర్ మాట్లాడారు.. చిన్నప్పటి నుంచి కలిసి పెరిగిన ఇద్దరు అమ్మాయిలు, కొంతకాలంగా కలిసి ఉండటంతో వారిద్దరి మధ్య సెక్స్‌ఫీలింగ్స్ కలుగుతాయని, సృష్టికి విరుద్ధంగా వారు లైంగిక సంతృప్తి చెందుతుంటారని ఈనేపథ్యంలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి.. అన్నది సినిమా అన్నారు.. డీప్ ప్రేమలో ఉన్న ఇద్దరు ఆడవాళ్లు , ఇద్దరు మగవాళ్లు శృంగారంలో పాల్గొనటం తప్పుకాదు..అనే అంశాన్ని ఈసినిమాలో చూపిస్తున్నామని అన్నారు. మా సినిమా ఎన్నో వివాదాల్లో చిక్కుకుని, వాటన్నింటినీ దాటుకుని ఈనెల 12న ఎస్ఎస్ ఫ్రేమ్స్ ఓటిటి ద్వారా రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.. మాటలు లేని ఈ సైలెన్స్ బెస్బియన్ సినిమా అందరినీ ఆకట్టుకుంటుందని నమ్ముతున్నామని అన్నారు.

## 'ఛాంగురే బంగారు రాజా'



మాస్ మహారాజా రవితేజ ఇటీవల తన సొంత ప్రొడక్షన్ బ్యానర్ ఆర్‌టి టీమ్ వర్క్స్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే.. ప్రతిభావంతులైన ఫిల్మ్‌మేకర్స్, కొత్త నటీనటులను ప్రోత్సహించటానికి కంటెంట్ ప్రాధాన్యత గల చిత్రాలను నిర్మించటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ బ్యానర్ నుంచి ప్రొడక్షన్ నెంబర్4గా చాంగురే బంగారు రాజా.. అనే కొత్త చిత్రం రూపొందుతోంది.. క్రైమ్ కామెడీగా తెరకెక్కుతున్న ఈచిత్రానికి సతీష్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. కార్తీక్ రత్నం ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.. కుషిత కల్లపు హీరోయిన్‌గా నటిస్తోంది.. సత్య అక్కల, రవిబాబు, ఇతర ముఖ్యతారాగణం. సెప్టెంబర్ నుంచి ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.. టైటిల్ పోస్టర్‌లో కార్తీక్ రత్నం రెండు భిన్నమైన ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వటం ఆకట్టుకుంది.. తాజాగా చిత్రం ప్రారంభమైంది.. తొలి సన్నివేశానికి రవితేజ క్లాప్ బోర్డును ఇవ్వగా, హీరో విష్ణు విశాల్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. బివిఎస్ రవి, దర్శకుడు సుధీర్‌బాబు స్క్రిప్టు అందించారు. తొలి సన్నివేశానికి రవిబాబు గౌరవ దర్శకత్వం వహించారు.. శ్వేత కాకర్లపూడి, షాలిని నంబు క్రియేటివ్ ప్రొడ్యూసర్స్‌గా ఫ్రేమ్ బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి ఈచిత్రాన్ని రూపొందించనున్నారు.. కృష్ణ సౌరభ్ సంగీతం అందిస్తున్నారు.







## తెలుగు టెలివిజన్ అండ్ డిజిటల్ మీడియా రైటర్స్ నూతన కార్యవర్గం



తెలుగు టెలివిజన్ అండ్ డిజిటల్ మీడియా రైటర్స్ నూతన కార్యవర్గప్రమాణ స్వీకారం మహోత్సవం ఫిలిం ఛాంబర్ హాలులో ఘనంగా జరిగింది.. ఆహ్లాదభరిత వాతా వరణంలో సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగ బాల సురేష్ పర్యవేక్షణలో జరిగింది. ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది కెవిఎల్ నరసింహారావు వ్యవహరించారు. నూతన కార్యవర్గం వివరాలు.. అధ్యక్షునిగా బాబా ఫ్రక్రుద్దీన్, జనరల్ సెక్రటరీగా కె.నరేం దర్‌రెడ్డి, ట్రెజరర్‌గా డి.మహీందర్‌వర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా త్యాగరాజు మలిగ, వైస్ ప్రెసిడెంట్‌గా ఓం ప్రకాష్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీరామ్ దాత్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా జె.చిత్తరంజన్‌దాస్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా సుహాన్, జాయింట్ సెక్రటరీగా రాపోలు దత్తాత్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీ లుగా చెల్లి స్వప్న, ఆర్డీఎస్ ప్రకాష్, ప్రిన్సిపల్ సెక్రటరీలుగా సత్య తుమ్మల, మహతి ప్రమాణ స్వీకారం చేశారు. ఇసి మెంబర్లుగా సి.శశిబాల, డి.శ్రీనివాసరాజు, ఐ.సతీష్‌కుమార్, కె.విశ్వనాథ్, ఎం.ఫణికమార్, శ్రీనివాస్ నలబోజు, సాధనాల వెంకట స్వామినాయుడు, లక్ష్మీనా రాయణ శ్రీ రామోజు ప్రమాణస్వీకారం చేశారు. తెలుగు టివి ఫెడరేషన్ అధ్యక్షుడు రాకేష్ హాజరయ్యారు.. ముఖ్యఅతిథులుగా విజన్ వివికె సంస్థల అధినేత విజయ్‌కుమార్, ప్రముఖ మాటల రచయిత బుర్రా సాయిమాధవ్ పాల్గొన్నారు.

## సీరియల్స్‌తోనే కెరీర్ స్టార్ట్



మృణాల్ ఠాకూర్.. ఒకే ఒక్క సినిమాతో క్రేజీభామగా మారింది.. ఇపుడు ఈమెకు ఆఫర్స్ వచ్చిపడుతున్నాయని తెలుస్తోంది..ఇటీవల విడుదలైన సీతా రామ్ సినిమా కంటే ముందుగా ఆమె తెలుగులోకి రావటం అనేది ఆసక్తి కరమైన విషయం..ఓ డబ్బింగ్ సీరియల్‌లో చిన్న తెరపై కన్పించింది.. ఆమె తన కెరీర్‌ను టివి సీరియల్స్‌తోనే ప్రారంభించింది.. డైలీ సీరియల్స్‌లో నటించి గుర్తింపు పొందింది.. ఇపుడు తాజాగా బాలీవుడ్‌లో తన లక్‌ను పరీక్షించుకుంది.. పలు హిందీ సినిమాల్లో నటించింది.. కాగా జర్సీ హిందీ రీమేక్‌లో ఆమె నటించిన సంగతి తెలిసిందే.. అయితే తెలుగులో తొలి సినిమాతోనే హీరోయిన్‌గా మంచి మార్కులు సాధించిందని అంటున్నారు..

# బూస్టర్‌డోసుగా 'కోర్బివాక్స్'

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** కొవిడ్ వ్యాక్సిన్ కోర్బివాక్స్‌ను బూస్టర్‌డోస్‌గా ఈనెల 12వ తేదీనుంచి దేశవ్యాప్తంగా అందుబాటులోకి వస్తుందన ఇకేంద్ర ప్రకటించింది. కొవిన్ యాప్‌లో ప్రజలకోసం ముందుగానే బుక్‌చేసు కోవచుచ. ప్రైవేటు వ్యాక్సినేషన్‌కేంద్రాల్లోకూడా 12వ తేదీనుంచి లభిస్తుంది. ఒక్కొక్క డోసవుకు రూ.250 రూపాయలుగా నిర్ణయించింది. ఇక వ్యక్తిగతంగా కొనుగోలుచేసుకునేవారికి ఒక్కొక్క డోసుకు రూ. 400గా తయారీ సంస్థ బయోలాజికల్ ఇ ప్రకటించింది. కొవిడ్ వ్యాక్సిన్‌కు కేంద్ర ఆరోగ్యశాఖ బూస్టర్ డోస్‌గా అనుమతించిందని, 18 ఏళ్లకుపైబడినవారికి ఈ వ్యాక్సిన్ బూస్టర్‌డోసుగా ఇవ్వవచ్చని తెలిపింది. రెండోడోసు వేసుకున్న ఆరునెలల తర్వాత ఈ డోసు ఇవ్వవచ్చన్నారు. అలాగే రెండుడోసుల్లో కోవాక్సిన్, కోవిషీల్డ్ ఏది తీసుకున్నా బూస్టర్‌డోస్‌గా కోర్బివ్యాక్స్ తీసుకోవచ్చని తెలిపారు. ఇదే వ్యాక్సిన్‌ను గతంలో హెపటైటిస్ బికి కూడా వినియోగించేవారు. ఇతర ప్రోటీన్‌లతోకలిపిన సాంప్రదాయ పద్ధతిలోప్రోటీన్ ఆధారిత టెక్నాలజీలో ఈ వ్యాక్సిన్‌ను అభివృద్ధిచేసినట్లు కంపెనీ ప్రకటించింది. కొవిడ్ వైరస్‌తోపాటు ఒమిక్రాన్‌వంటి శక్తివంతమైన వైరస్‌లను కూడా కట్టడిచేస్తుందని చెపుతోంది. రోగనిరోధకశక్తిని పెంపొందించడంతోపాటు దుష్ప్రలితాలు అతి తక్కువగామాత్రమే ఉంటా యని తెలిపింది. వ్యాక్సిన్‌పై ప్రభుత్వం నియ మించిన టెక్నికల్ సలహా కమిటీ ఎన్‌ట్యాగీ కూడా కోర్బివాక్స్‌ను బూస్టర్‌డోసుగా ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. గత ఏడాది డిసెంబరునుంచి ఈ ఏడాది ఏప్రిల్ వరకూ కోర్బి వాక్స్‌ను అత్య వసర వినియోగానికి మొదటి రెండు డోసుల వ్యాక్సినేషన్‌లో వయోజనులకు, ఐదేళ్లకుపైబడిన చిన్నారులకు ఇచ్చేందుకు కేంద్రం అనుమతించింది.



## ప్రధాని మోడీ నివాసంలో రక్షాబంధన్ వేడుకలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో రక్షా బంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని సిబ్బంది కుమార్తెలు ఆయన చేతికి రాఖీ కట్టారు. ప్రధాని ఇంటివద్ద జరిగినీ రక్షాబంధన్ వేడుకల్లో స్వీపర్లు, ప్యూన్లు, తోటమాలి, డ్రైవర్లు, ప్రధాని కార్యాలయంలో పనిచేస్తున్న ఇతరుల కుమార్తెలు ఉన్నారు.

# యుపిలో ఘోర ప్రమాదం



## 50మందితో వెళుతున్న పడవ మునిగి 20 మంది మృతి!

### పలువురి ఆచూకీ గల్లంతు

**లక్నో, ఆగస్టు 11:** ఉత్తరప్రదేశ్‌లోని బండాలోని మార్కా పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర ప్రమాదం జరిగింది. యమున నదిలో కౌహాన్, యశోధర్‌కు మధ్య 50 మందితో వెళ్తున్న పడవ మునిగిపోయింది. ఈ ప్రమాదంలో 20 మంది వ్యక్తులు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. ఇక్కడి భేలుపూర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రభు ఘాట్ వద్ద బోటు మునిగిపోయిందని చనిపోయిన నలుగురిలో ముగ్గురు ఫిరోజాబాద్ జిల్లా తుండ్ల వాసులుగా గుర్తించారు. అయితే హుటాహుటిన అక్కడకు చేరుకున్న అధికారులు ఇతర రెవెన్యూసిబ్బంది మాత్రం ఈ ప్రమాదంలోకనీసం 20 మందికిపైగా మృతి చెంది ఉంటారని చెపుతున్నారు. ఈ ఘటనలో మృతి చెందిన బోటు వ్యక్తి వారణాసి వాసిగా పేర్కొన్నారు. మృతులను తుండ్ల వాసులు సంజయ్ (36), ఇమాముద్దీన్ (30), అనస్ (22), సన్నీ (26)గా గుర్తించారు. మృతుల కుటుంబాలకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక్కొక్కరికి రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. మర్కానుంచి ఫతేపూర్‌జిల్లాలోని జరౌలి ఘాట్‌కు వెళుతున్న సమయంలో ఈప్రమాదం సంభవించిందని ఎస్‌పి అభినందన్ తెలిపారు. ఆచూకీ గల్లంతయినవారికోసం డ్రైవర్ల సాయం తీసుకుంటున్నట్లు ఎస్‌పి తెలిపారు. అదనపు ఎస్‌పి లక్ష్మీనివాస్ మిశ్రా మాట్లాడుతూ ఎనిమిది మంది ప్రయాణీకులు ఈదుకుంటూ వచ్చారని, ఎక్కువమంది భయపడి కొట్టుకునిపోయారని, నాలుగు మృతదేహాలు వెలికి తీసినట్లు తెలిపారు. ప్రమాదస్థలానికి ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు హుటాహుటిన తరలివెళ్లాయి. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కూడా ప్రమాదంలో మృతుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని, గల్లంతయిన వారి ఆచూకీని గుర్తించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేసారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 16,299, మృతులు 53

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,42,06,996

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ఆగస్టు11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 19,431 కేసులు నమోదయ్యాయి. 53 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,06,996కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,35,55,041మంది కోలుకోగా 1,25,076మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,879కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.53 శాతంగా ఉంది.

దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,64,366కి చేరగా,79,04,320మంది వరకు కోలుకున్నారు.1,48,157మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,32,976కి చేరింది.అందులో 66,52,519మంది కోలుకున్నారు.70,592మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,24,394కి చేరింది.అందులో 39,73,873మంది కోలుకున్నారు.40,170మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,55,538కి చేరింది.అందులో 35,08,919మంది కోలుకున్నారు.38,033మంది మరణించారు.

## దయచేసి మాస్కులు పెట్టుకోండి..

### సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** సుప్రీంకోర్టులో పలువురు జడ్జిలు, సిబ్బంది కరోనా బారినపడుతున్న నేపథ్యంలో సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ కీలక విజప్తి చేశారు. కోర్టు రూమ్‌లలో న్యాయవాదులంతా మాస్కులు ధరించాలని సూచించారు. గురువారం కోర్టు ప్రొసీడింగ్స్ ప్రారంభించడానికి ముందు సిజెఐ మాట్లాడుతూ, దయచేసి మాస్కులు పెట్టుకోండి. మన సిబ్బందితో పాటు జడ్జిలూ కరోనా బారినపడుతున్నారు. అందువల్ల కోర్టు రూమ్‌లలో ప్రతిఒక్కరూ మాస్కులు ధరించండి అని కోరారు. దీనిపై స్పందించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా నాకు నెగెటివ్ వచ్చింది. సీనియర్ అడ్వకేజ్ ఎఎం సింఘ్వీకి కొవిడ్ పాజిటివ్ అని తెలపగా, ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ అన్నారు. మరోవైపు ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీల అంశంపై విచారణ సమయంలో సిజెఐ న్యాయవాదులంతా మాస్కులు ధరించాలని విజ్ఞప్తి చేశారు.

ఉచిత హామీలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలంటూ న్యాయవాది అశ్వనీ ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, జస్టిస్ కృష్ణ మురారి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఉచిత హామీలు నెలవేర్చలేకపోతే పార్టీల గుర్తింపు రద్దు తగదని, అలా చేయాలనడం ప్రజాస్వామ్య వ్యతిరేకం అవుతుందని పేర్కొంది.

## తప్పుడు వాగ్దానాలిచ్చి గెలవడం కన్నా ఓడిపోవడం మేలు



**లండన్, ఆగస్టు 11:** బ్రిటన్ ప్రధానమంత్రి పదవి కోసం కన్జర్వేటివ్ నేతలు రిషి సునాక్, లిజ్ ట్రస్ మధ్య హోరాహోరీ పోరు నెలకొంది. బిబిసికిచ్చిన ఇంటర్వ్యూలో రిషి సునాక్ మాట్లాడుతూ ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు తప్పుడు వాగ్ధానాలతో విజయం సాధించడం కన్నా ఓడిపోవడం మేలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జీవన వ్యయాలు పెరగడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న కుటుంబాలను ఆదుకోవడానికి తాను కట్టుడి ఉన్నట్లు రిషి వెల్లడించారు. పన్నుల్లో కోతలు విధిస్తానంటూ ఇచ్చిన హామీ గురించి రిషి మాట్లాడుతూ దీనివల్ల అవసరంలో ఉన్నవారికంటే ధనవంతులకే మేలు జరుగుతుందని, ఇలాంటి తప్పుడు వాగ్ధానాలతో గెలవడం కన్నా ఓడిపోవడమే మేలన్నారు. ఇటువంటి గడ్డు పరిస్థితుల్లో ప్రజలకు సహకరించాలని నిశ్చయించుకున్నానని, ప్రజల డబ్బును తీసుకోకుండా ఉండేందుకే తాను ప్రాధాన్యతనిస్తానని వ్యాఖ్యానించారు. కొవిడ్ సమయంలో ఆర్థిక మంత్రి తాను తీసుకున్న నిర్ణయాల గురించి మాట్లాడారు. చెప్పినవాటి కంటే మెరుగైన నిర్ణయాలు తీసుకుంటానని రిషి హామీ ఇచ్చారు. ద్రవ్యోల్బణం గురించి ప్రజలు ఆందోళన చెందుతున్నారని, పెరిగిన విద్యుత్తు ఛార్జీల గురించి ప్రజలు కంగారుపడుతున్నారని, ఆ కుటుంబాలను ఆదుకోవడానికి మరిన్ని నిర్ణయాలు తీసుకుంటానన్నారు. అప్పటితో పోల్చుకుంటే ప్రస్తుతం పరిస్థితి దిగజారిందన్నారు.

## రవూఫ్ అజర్‌పై నిషేధానికి చైనా అడ్డంకి



**ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 11:** పాక్ నిషేధి ఉగ్రవాద సంస్థ జైషేముహ్మద్ వ్యవస్థాపకుడు మసూద్ అజర్ సోదరుడు రవూఫ్ అజర్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నోటిపైచేయడాన్ని చైనా అడ్డగించింది. భారత్, అమెరికా దేశాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన ఈ ప్రతిపాదనను సాంకేతిక లోపంగా గుర్తించి స్తంభింపచేసింది. భద్రతా మండలికి ఈనెలలో చైనా అధ్యక్షత వహిస్తోంది. ఇటీవల జరిగిన సమావేశంలోనే సమితి భారత శాశ్వత రాయబారి రుచిరా కాంబోజ్ సమావేశంలో మాట్లాడుతూ పదేపదే స్తంభింపచేయడం, అడ్డగించడం అనేది ఇటీవలికాలంలోపెరిగింది. సహేతుకమైన కారణంచ ఊపించకుండానే అడ్డగించడం చైనాకు పరిపాటిగా మారిందని, ఇప్పటికే సమితిభద్రతా మండలిలో ఆంక్షలు వ్యవస్థ అత్యంత తక్కువగా ఉందని విమర్శించారు. రెండునెలల్లోనే రెండోసారి చేసినప్రతిపాదనను చైనా అడ్డుకున్నది. అబ్దుల్ రవూఫ్ అజర్ 1974లో పాకిస్థాన్‌లో జన్మించాడు. 2010లో అమెరికా ఆతడిపై నిషేధంప్రకటించింది. భారత విమానం ఐసి 814ను 1999లో హైజాక్‌చేసి తన సోదరుడు మసూద్ అజర్‌ను భారత్‌లోని జైలునుంచి విడిపించడంలో అతడే కుట్రకు సూత్రధారి అని భారత్‌ఆరోపించింది. భద్రతా మండలి శాశ్వత సభ్యదేశం చైనా పాకిస్తాన్‌కు అన్ని సందర్భాల్లోను అండగా నిలుస్తూ వస్తోంది. రవూఫ్ అజర్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించాలన్న భారత్ అమెరికాల విజప్తిని తోసిపుచ్చింది. అలాగే ఆస్తులను స్తంభింపచేయాలని, ఆతడి ప్రయాణాలను నిషేధించాలని, ఆయుధాలపై కూడా నిఘా పెంచి స్వాధీనంచేసుకోవాలని భద్రతా మండలిలో ప్రతిపాదించింది. ఈఏడాదిజూన్‌లోకూడాచైనా భారత్‌యుఎస్‌లుచేసినవిజప్తిని కూడా స్తంభింపచేసింది. అబ్దుల్‌రెహమాన్ మక్కీని 1267 అల్‌ఖైదా ఆంక్షల కమిటీకింద ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో నిషేధం విధించింది. మక్కీపై అమెరికా నిషేధం విధించింది. లష్కరే తాయిబా హెడ్ హాఫీజ్‌సయీద్ బావమరిది మక్కీ అని రెండుదేశాలు గుర్తించాయి. చివరినిమిషంలోనే చైనా ఈ ప్రతిపాదనపై అడ్డంకి పెట్టి స్తంభింపచేసింది. జైషేముహ్మద్ తరపున రవూఫ్ అజర్ కీలకంగాపనిచేస్తున్నట్లు అమెరికా ట్రెజరీ విభాగం ఇప్పటికేప్రకటించింది. జైషేముహ్మద్‌కు ఇంటిలిజెన్స్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్నట్లు అమెరికా ధృవీకరించింది. సమితి భద్రతా మండలిలో చైనా వైఖరిపట్ల భారత శాశ్వతరాయబారి రుచిరా కాంబోజ్ తీవ్రంగా విమర్శించారు. సభ్యులందరూ ఒకే వాణిపై ఉండాలని, అంతర్జాతీయ ఉగ్రవాదంపై సమిష్టిగా పోరుచేసేందుకు భద్రతా మండలి నిర్ణయాలు కీలకం అవుతాయని అన్నారు. గతంలోకూడా భారత్ మిత్రదేశాలుప్రతిపాదించిననిషేధిత పాకిస్తాన్ ఉగ్రవాదుల జాబితాపై చైనా అడ్డుచెపుతూ స్తంభింపచేసింది. 2019లో మసూద్ అజర్‌ను నిషేధిత ఉగ్రవాదిగాప్రకటించేందుకు చైనా అభ్యంతరాలు వ్యక్తంచేసింది. 2016లో కూడా భారత్ మళ్లీ ప్రతిపాదించింది.

యుకె, ఫ్రాన్స్ దేశాలు మద్దతుపలికాయి. పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై దాడికి అజర్ సూత్రధారి అని ప్రకటించింది. మళ్లీ 2017లో ఈ మూడుదేశాలు ప్రతిపాదించాయి. అన్ని సందర్భాల్లోను చైనా ఈ ప్రతిపాదనలను స్తంభింపచేసింది.

# టిఎంసి బీర్భుమ్‌జిల్లా అధ్యక్షుడు అరెస్టు

## 10 రోజుల పాటు సిబిఐ కస్టడీకి అనుమతి



**కోల్‌కత్తా, ఆగస్టు 11:** తృణమూల్‌కాంగ్రెస్ నాయకుడుఅనుబ్రతా మోండల్‌ను సిబిఐ అధికారులు పశువుల స్మగ్లింగ్‌కు సంబంధించిన కేసులో అరెస్టుచేసారు. సిబిఐ బృందం అనుబ్రత మోండల్ నివాసం బీర్‌భుమ్‌జిల్లా చీఫ్ ఇంటికి వచ్చి ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బందిని కూడా వెంట తీసుకువచ్చిన సిబిఐ అధికారులు ఆయన్ను అరెస్టుచేసారు. మోండల్‌తరపున న్యాయవాదులు సిబిఐ అధికారులు ప్రశ్నించేందుకు కనీసం రెండు వారాలపాటు వ్యవధి కావాలని కోరినా సిబిఐ అంగీకరించలేదు. పశువుల స్మగ్లింగ్‌కేసులో పదిసార్లు ఇప్పటికే సమన్లు ఉల్లంఘించారని, మరికొంత సమయం కోరుతున్నారని సిబిఐ కేంద్ర కార్యాలయానికి నివేదిక పంపించింది. దర్యాప్తు అధికారులు గురువారం మోండల్ ఇంటికి వచ్చీరావడంతోనే ముందు ఇంటిని చుట్టుముట్టారు. ఆ తర్వాత లోపలికి వెళ్లినట్లు టిఎంసి నాయకులు చెప్పారు. అంతేకాకుండా టిఎంసి జిల్లా చీఫ్‌గా బీర్ భుమ్‌జిల్లాలో మంచి శక్తివంతమైన నేత అని తెలియడంతో సిబిఐ మరిన్ని జాగ్రత్తలుతీసుకుంది. మోండల్ ఇంటి తలుపులన్నీ లోపలినుంచి గడయిపెట్టి ఉన్నాయి. అయినా కూడా సిబిఐ అధికారులు ఛేదించి ఆయన్ను అరెస్టుచేసారు. అను బ్రతను కోల్‌కత్తాకు తరలించారు. అంతకుముందు మోండల్‌కు వి శ్రాంతి కావాలని వైద్యులు సూచిం చారు. ఫిస్టులా శస్త్రచికిత్స కోసం సిద్ధం చేసుకుంటున్న మోండల్‌ను సిబిఐ అధికారులు అరెస్టుచేసారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ప్రభుత్వపరిధిలోని ఎస్‌ఎస్‌కెఎం ఆసుపత్రి అధికారులుమాత్రం ఆయన్ను ఆసుపత్రిలో చేర్పించాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. సిబిఐ పశువుల స్మగ్లింగ్‌కేసులో నాలుగు ఛార్జిషీట్లు దాఖలుచేసింది. 11 మందిన ఇనిందితులుగా చేర్చింది. మోడల్ బాడీగార్డు సైగల్ హుస్సేన్‌ను కూడా అరెస్టుచేసారు. టిఎంసి నేత బాడీగార్డు ఈ కేసులో కీలకంగా ఉన్నారని, పశులు స్మగ్లర్లనుంచి సొమ్ములు తీసుకువచ్చి ఇచ్చేవారని సిబిఐ ఛార్జిషీట్‌లోనమోదుచేసింది. అంతేకాకుండా హుస్సేన్‌కు కోట్లాదిరూపాయల విలువైన ఆస్తులు న్నాయని చెప్పింది. తృణమూల్ మాజీ మంత్రి పార్థాఛటర్జీ అరెస్టుతర్వాత మరో కీలకమైన నేతను సిబిఐ అరెస్టులుచేసింది. పార్థాఛటర్జీ, ఆయన అనుయాయి అర్పితా ముఖర్జీని ఎస్ఎస్‌ఏ కుంభ కోణంలో అరెస్టుచేసింది. అంతేకాకుండా ముఖర్జీ ఇంటిలో 50కోట్ల విలువైన నగదును కూడా స్వాధీనంచేసుకున్నారు.కాగా అరెస్టుచేసిన మోండల్‌ను సిబిఐ అధికారులు అసన్‌సోల్ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. అంతేకాకుండా పదిరోజులపాటు సిబిఐ కస్టడీకి న్యాయమూర్తి అనుమతించారు. 2020లో పశువుల స్మగ్లింగ్ కేసుకు సంబంధించి మోండల్‌ను అరెస్టుచేసారు.

## ఆత్మాహుతి దాడిలో తాలిబన్ నేత హక్కాని మృతి



**కాబూల్, ఆగస్టు 11:** ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లకు ఊహించని షాక్ తగిలింది. తాలిబన్‌కీలకనేత షేక్ రహీముల్లా హక్కాని దారుణ హత్యకు గురయ్యారు. కాబూల్‌లోని ఆయన నివాసం లోకి చొరబడిన దుండగుడు ఆత్మాహుతి దాడికి తెగబడ్డాడు. ఈ దాడిలో రహీముల్లా హక్కాని మృతిచెందాడు. హక్కాని మృతిని కాబూల్ ఇంటిలిజెన్స్ చీఫ్ అబ్దుల్ రహ్మాన్‌ధృవీకరించారు. ఆయన మదర్సా వద్ద జరిగిన ఆత్మాహుతి దాడిలోచనిపోయారని తెలిపారు. ఆఫ్ఘన్‌లో తాలిబన్లు రెండోసారి అధి కారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సంద ర్భంలోనే ఈ దాడిజరగడం గమనార్హం. రాజ ధాని కాబూల్‌లోమతపరమైన సమావేశంలో గతంలో కాల్పుల్లో కోల్పోయిన వ్యక్తి ప్లాస్టిక్ కృత్రిమ కాలులో దాచిన పేలుడు పదార్థాలతో హక్కాని ఇంటిలోకి చొరబడి తనను తాను పేల్చుకున్నాడని ఈపేలుడు వెనుక ఎవరున్నారో తెలియరాలేదని దర్యాప్తుచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తాలిబన్ ప్రభుత్వ డిప్యూటి అధికారప్రతినిధి బిలాల్‌కరీమీ సైతం రహీముల్లా హక్కాని హత్యజరిగిందని తెలిపారు. దేశంలోని గొప్ప విద్యావేత్త షేక్ రహీముల్లా హక్కానీ శత్రువుల క్రూరమైన దాడిలో అమరుడయ్యాడని అన్నారు. 2020 అక్టోబరులో హక్కానీ తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. పాకిస్థాన్‌లోని పెషావర్‌లో జరిగిన ఆత్మాహుతి దాడినుంచి తప్పించుకున్నాడు. హక్కానీ హదీత్ సాహిత్యంతో పండితుడిగా చెపుతారు. పాక్‌లోని స్వాబీ అకోరా ఖట్టక్‌లోని దేవ్‌బందీ మదర్సాలలో మత విద్యను అభ్యసించాడు. నంగర్‌హర్‌ప్రావిన్స్‌లోని తాలిబన్ మిలిటరీ కమిషన్‌సభ్యునిగా హక్కానిని ప్రకటించిన వెంటనే అమెరికా ఆతడితోపాటు చాలామందిని బాగ్రామ్‌జైలులో బంధించారు.

## ఠాకూర్ ప్రభుత్వంపై వీగిపోయిన అవిశ్వాసం



**సిమ్లా, ఆగస్టు 11:** హిమాచల్‌ప్రదేశ్‌లోని జైరామ్‌ఠాకూర్‌ప్రభుత్వంపై సిపిఐఎం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో వీగి పోయింది. గురువారం తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ముఖ్య మంత్రి సమాధానం చెపు తుండ గానే 3.52 గంటలకు ప్రతిపక్ష సభ్యులు వాకౌట్‌చేసారు. సభలో అవిశ్వాస తీర్మానంపై వాడివేడి చర్చజరిగింది. విపక్ష సభ్యులు బిజెపి ప్రభుత్వం శాంతి భద్రతలపరంగా ఘోరంగా విఫలం అయిందని, నిరుద్యోగం, ధరల పెరుగుదల ఇతర కీలక అంశాలపై ప్రభుత్వం వైఫల్యం చెందిందని వెంటనే ఈ ప్రభుత్వం గద్దెదిగిపోవాల్సిందేనంటూ ప్రతిపక్షసభ్యులు విమర్శలుచేసారు. అధికారంలోని బిజెపి పక్ష సభ్యులు విపక్ష విమర్శలన్నింటినీ తిప్పికొట్టారు. నిర్మాణాత్మక అంశాలపై ముందుకురావాలని హితవుపలికారు.

## 24న విశ్వాస పరీక్షకు సిద్ధం కావాలి

### సిఎం నితీష్‌కు గవర్నర్ ఫఘుచౌహాన్ సూచన

**పాట్నా,ఆగస్టు 11:** జనతాదళ్‌యు అధినేత నితీష్‌కుమార్ ఆధ్వర్యంలోని మహాకూటమి ప్రభుత్వం ఈనెల 24వ తేదీ బీహార్ అసెంబ్లీలో తన మెజార్టీని నిరూపించుకోవాల్సి ఉంటుంది. బీహార్ గవర్నర్ ఫగుచౌహాన్ ఈమేరకు నితీష్‌కుమార్‌కు లేఖను పంపించారు. అంతేకాకుండా ఆరోజు ప్రస్తుత స్పీకర్ విజయ్‌కుమార్ సిన్హాపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సజావుగా పూర్తి అయ్యేందుకు కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎనిమిదోసారి బీహార్‌సిఎంగా నితీష్‌కుమార్ బుధవారం ప్రమాణంచేసిన సంగతి తెలిసిందే. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎకు గుడ్‌బై చెప్పి ఆర్‌జెడితో చేతులు కలిపి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసారు. ముఖ్యమంత్రిగా నితీష్‌కుమార్; డిప్యూటిగా తేజస్వియాదవ్‌లు ప్రమాణంచేసారు.



రాజకీయంగా మోడీ, అమిత్‌షాల ఆధిపత్యం ఎంతమాత్రం సహించేదిలేదని, అలాగని బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ వ్యూహాలను కూడా తిప్పికొడతామని, కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు తమపై దర్యాప్తులకు వచ్చినా బెదిరిపోయేదిలేదని నితీష్‌కుమార్ స్పష్టంచేసారు. బిజెపి మా పార్టీకి ద్రోహంచేస్తోందని, వెన్నుపోటు పొడుస్తోందని, అందువల్లనే ఎంపిలు, ఎమ్మెల్యేలతోచర్చించి ఎన్‌డిఎనుంచి బైటికి రావాలనినిర్ణయించినట్లుకుమార్‌చెప్పారు. మా పార్టీ వాణిని విన్నామని, వారి అభిప్రాయంమేరకే ఎన్‌డిఎనుంచి బైటకు వచ్చి రాజీనామాచేసానని చెప్పారు.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ బాధితులు

### ఒక్కరోజులోనే 5.18 లక్షల కేసులు వెలుగులోకి - 59.26 కోట్లకు పెరిగిన కేసులు - 64.46 లక్షలకు చేరుకున్న మృతులు


**జెనీవా, ఆగస్టు 11:** ప్రపంచదేశాల్లో కరోనా బాధితులు పెరిగిపోతున్నారు. రోజురోజుకూ లక్షల్లోనే కేసులు నమోదవుతున్నాయి. గత 24 గంటల్లో 5.18 లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 76 వేలమందికి కరోనాసోకి 827 మంది చనిపోతున్నారు. ప్రపంచంలో గురువారం నాటికి మొత్తం 59.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.46 లక్షలమంది చనిపోయారు మరో 44,320 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 54.44 కోట్లకుపైగా నమోదుకాగ ఆమరో 2.17 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.81 కోట్లమందికి కరోనాసోకివారిలో 18.87 లక్షలమంది చనిపోయారు. మరో 9485 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 63.87లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.20 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 15.11 లక్షలమంది చనిపోయారు. మరో 9972 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.50 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 54.84 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో ఇప్పటివరకూ 17.53 కోట్లమందికి కరోనాసోకి 14.53 లక్షలమంది చనిపోయారు. మరో 13,132 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 16.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 78.08 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.19 లక్షలమంది చనిపోయారు. మరో 10,584 మందిపరిస్థితి కలవరంతో ఉన్నారు. రికవరీలు 6.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.79 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా నమోదుకాగా 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే 1.18 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. వారిలో 17,858 మందిచనిపోగా రికవరీలు 1.13 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 3,88,887 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

## వీసా గడువు తీరిపోవడంతో సింగపూర్ నుంచి థాయిలాండ్‌కు రాజపక్ష పయనం

సింగపూర్, ఆగస్టు 11: శ్రీలంక మాజీ అధ్యక్షుడు గోటబయ రాజపక్ష తన సింగపూర్ వీసా కాలపరిమితి ముగియడంతో గురువారం ఆయన థాయిలాండ్‌కు బయలుదేరారు.ఆయన వీసా పరిమితిని పొడిగించాలని దరఖాస్తు చేసుకున్నారు. అయితే పరిమితులు సకాలంలో అందకపోవడంతో ఆయన వీసా కాలపరిమితి ముగుస్తున్నందున తాత్కాలికంగా థాయిలాండ్‌లో బసచేయాలనినిర్ణయించుకున్న రాజపక్ష కుటుంబం థాయిలాండ్‌కు వెళ్లింది. అయితే థాయిలాండ్‌లో ఎక్కడ నివసిస్తారన్నది మాత్రం ఆదేశ విదేశాంగశాఖ ప్రకటించలేదు. గతజులై 13న మాల్దీవులకు పయనం అయిన రాజపక్ష దంపతులు అటుగా సింగపూర్‌కువెళ్లారు. అక్కడినుంచే ఆయన తన అద్యక్షపదవికి రాజీనామా ప్రకటించారు. వీసా పరిమితి పొడిగించేంతవరకూ తాత్కాలికంగా థాయిలాండ్‌లో బసచేయాలని నిర్ణయించుకున్న రాజపక్ష దంపతులు గురువారం థాయిలాండ్‌కువెళ్లారు. అయితే ఆదేశంలో రాజకీయ ఆశ్రయం పొందడంలేదని అలాంటి దరఖాస్తు ఏదీ రాలేదని థాయిలాండ్‌ప్రకటించింది.అయితే తమ దేశంలోప్రవేశించేందుకు శ్రీలంక ప్రభుత్వంనుంచి రాజపక్ష తరపున విజప్తి వచ్చిందన్నారు.

## ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌కు తీవ్ర అస్వస్థత

### వెల్లడించిన ఆయన సోదరి కిమ్ యో జోంగ్



**ప్యాంగ్యాంగ్, ఆగస్టు 11:** కరోనా మహమ్మారితో రెండేళ్లపాటు యావత్ ప్రపంచం అల్లాడిన సమయంలో ఒక్క కేసు కూడా నమోదుకాని ఉత్తరకొరియాలో ఇటీవల వైరస్ విజృంభించిన విషయం తెలిసిందే. రోజుల వ్యవధిలోనే లక్షల మంది ప్రజలు జ్వరం బారిన పడ్డారు. అదే సమయంలో దేశాధినేత కిమ్ జోంగ్ ఉన్ కూడా తీవ్ర అనారోగ్యం పాలయ్యారట. ఈ విషయాన్ని ఆయన సోదరి కిమ్ యో జోంగ్ తాజాగా వెల్లడించారు. అయితే ఆయనకు కరోనా సోకిందా లేదా అన్న విషయంపై మాత్రం ఆమె స్పష్టతనివ్వలేదు. కిమ్ అనారోగ్యం గురించి ఆయన సోదరి ఓ ప్రసంగంలో చెప్పినట్లు ఉత్తరకొరియా అధికారిక మీడియా వెల్లడించింది. జ్వరం కారణంగా తన సోదరుడు కిమ్ జోంగ్ ఉన్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని కిమ్ యో జోంగ్ తెలిపారు. కానీ ప్రజల పట్ల ఆయనకున్న ఆందోళన కారణంగా ఒక్క క్షణం కూడా ఆయన విశ్రాంతి తీసుకోలేదన్నారు. అయితే కిమ్ ఎప్పుడు అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని మాత్రం ఆమె వెల్లడించలేదు. ఈ సందర్భంగా దక్షిణ కొరియాపై కిమ్ యో జోంగ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశ కీలుబొమ్మలు తమ సరిహద్దుల్లోకి బెలూన్ల ద్వారా విష వస్తువులను పంపించారని, అందుకే ఉత్తరకొరియాలో వైరస్ విజృంభించిందని ఆమె మండిపడ్డారు. ఇలాంటిది మళ్లీ జరిగితే దక్షిణ కొరియా అధికార యంత్రాంగాన్ని అంతం చేస్తామని హెచ్చరించారు. కాగా ఉత్తరకొరియా అధినేత అనారోగ్యానికి గురయ్యారంటూ ఆ దేశం స్వయంగా అంగీకరించడం ఇదే తొలిసారి. గత కొంతకాలంగా కిమ్ అనారోగ్యంపై అనేక వార్తలు వస్తున్నాయి. అధిక బరువుతో బాధపడుతోన్న ఆయన ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో ఆసుపత్రిలో చేరినట్లు కథనాలు వెలువడ్డాయి. ఇదిలా ఉండగా గత నెలలో కిమ్ దాదాపు 17 రోజులపాటు మీడియాకు కనిపించలేదు. క్వారంటైన్ యుద్ధాన్ని జయించానని ఆయన చెప్పడంతో కిమ్‌కు కొవిడ్ సోకింది నిజమేనని తెలుస్తోంది.

ఈ యేడాది ఏప్రిల్‌లో ఉత్తరికొరియాలో కరోనా మహమ్మారి విజృంభించిన విషయం తెలిసిందే. దాదాపు 48 లక్షల మంది విష జ్వరాల బారిన పడ్డారు. అయితే సరైన వైద్య సదుపాయాలు, కరోనా పరీక్షల కిట్లు అందుబాటులో లేకపోవడంతో వీటిని కొవిడ్ కేసులుగా ఆ దేశం చెప్పలేదు. కేవలం కొన్ని కేసులను మాత్రమే కరోనా కేసులుగా నిర్ధారించింది.

# గుంతకల్లులో ఉచిత అన్నదాన కార్యక్రమానికి అడ్డంకులు

## పిజెఆర్ ట్రస్టు సేవలకు బ్రేక్ - అనుమతి ఇవ్వని స్థానిక అధికారులు

**అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో** ఉచిత అన్నదాన కార్యక్రమానికి కూడా వైసీపీ వర్గీయులు అడ్డంకులు సృష్టించడం చర్చనీయాంశంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వైద్య సేవలకు వచ్చే రోగులకు వారి సహాయకులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్టు అధినేత పెరుమాళ్ల జీవానందరెడ్డి ప్రయత్నాలు చేస్తుంటే.. అడ్డంకులు సృష్టిస్తున్నారు. ఇదెక్కడో కాదు.. అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గురువారం జరిగిన సంఘటన ఇది. పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు ఆధ్వర్యంలో వారం రోజులుగా గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అయితే ఒక ప్రజాప్రతినిధి వర్గీయులైన, వైకాపా కార్యకర్తలు గురువారం అన్నదానం నిర్వహించకుండానే అడ్డుచెప్పి పిజెఆర్ సోషియల్ సర్వీస్ ట్రస్టు కార్యకర్తలతోపాటు అన్నం కూడా వెనక్కి పంపారు. ఇప్పటికే మేము వైఎస్ఆర్‌వైవిఆర్ క్యాంటీన్ పేరుతో ఆసుపత్రి ప్రాంగణంలో రూ.6లకే ప్లేట్ భోజనం అంటూ క్యాంటీన్ నిర్వహిస్తున్నామని, మళ్లీ మీరు ఇక్కడ ఉచిత భోజనం పెట్టడం ఏంటని వైసీపీ వర్గీయులు నిలదీశారు. సేవా కార్యక్రమాల్లో భాగగా ఆసుపత్రి బయట అన్నదానం నిర్వహిస్తున్నామని, పిజెఆర్ సోషియల్ సర్వీస్ ట్రస్టు కార్యకర్తలు వివిధ రూపాల్లో వివరించినప్పటికీ వైసీపీ వర్గీయులు వారిని అక్కడ అన్నదానం చేయనీయకుండా అడ్డుకోవడంతో అక్కడ నుంచి వెనక్కి వెళ్లాల్సి వచ్చింది. వివిధ ప్రాంతాల నుంచి గుంతకల్లు ఆసుపత్రికి వచ్చే రోగులకు, వారి సహాయకులకు ఉచితంగా అన్నదానం చేయడానికి ముందుకు వస్తే అడ్డుకోవడం సమంజసంగా లేదన్నారు. గుంతకల్లుప్రభుత్వ ఆసుపత్రిలోనూ, ఆసుపత్రి బయట ఉచిత అన్నదానానికి అనుమతి ఇవ్వాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను, ఇతర అధికారులను కలిసి విన్నవించుకున్నప్పటికీ తమకు అనుమతి ఇవ్వడం లేదని పిజెఆర్ ట్రస్టు కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలోపల వద్ద బయట నిర్వహించుకోండని ఓ అధికారి చెబితే.. బయట అన్నదానం చేయాలని చూస్తే వైసీపీ వర్గీయులు అడ్డుకుంటున్నారని పిజెఆర్ సోషియల్ సర్వీస్ కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. అయితే ఈ విషయంలో వైసీపీ వర్గీయులు చెబుతున్నదేమిటంటే మేము ఆసుపత్రిలో రూ.6కే భోజనం ఇస్తున్నామని బయట ధరలకంటే నామమాత్రపు ధరతో అన్నదానం చేస్తుంటే మాకు పోటీగా ఉచిత అన్నదానం చేయడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నట్లు తెలియవచ్చింది. ఇదిలా ఉండగా .. పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు తరుపున గుంతకల్లు నియోజకవర్గంలోని గుత్తి, పామిడి, గజరాంపల్లిలో ఉచిత అన్నదానకార్యక్రమాన్ని ఏడాదికాలం నుంచి నిర్వహిస్తున్నారు

# ముఖ్యమంత్రి జగన్ కార్యాలయంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



ముఖ్యమంత్రి జగన్‌కు రాఖీ కడుతున్న మహిళా మంత్రులు, ప్రజాప్రతినిధులు



బ్రహ్మకుమారిలు సిఎం జగన్‌కు ఆశీస్సులు అందజేస్తున్న దృశ్యం

**విజయవాడ.ఆగస్టు21, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కార్యాలయంలో గురువారం రక్షాబంధన్ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ రక్షాబంధన్ మన సంప్రదాయంలోని అత్యున్నత సంస్కారానికి నిదర్శనమనా న్నరు.మనిషికిమనిషి మధ్య పరస్పర సోదరభావం ఎంతో ఆనందమన్నారు.ప్రధానంగా రక్షాబందన్ అన్నచెల్లుళ్ళు,అక్కదమ్ముళ్ళ నడుమ ఉన్న ఆపాయ్యతలకు ప్రతీక అన్నారు.రాష్ట్ర ప్రజలందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆయన వ్యాఖ్యానించారు,మహిళల రక్షణ కోసం ప్రభుత్వ దిశ,అభయ్‌లతో సహా పలు కార్యక్రమాలను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.దిశ యాప్ ప్రతి మహిళా డౌన్‌లోడ్ చేసుకునే రీతిలో చర్యలు తీసుకోవాలన్నారు, మహిళలు ఆర్ధిక,సామాజిక,రాజకీయరంగాల్లో నిలద్రొక్కుకునేందుకు మన చేపడుతున్న కార్యక్రమాలపై అందరికి అవగాహన ఉండాలన్నారు. తనను తమ ఇంటి బిడ్డగా గుర్తించి ఆదరిస్తున్న ప్రతి అక్కకు చెల్లికి, అమ్మకు.,అవ్వలకు తాను రుణపడి వుంటానన్నారు. ఎటువంటి సమయంలో జగనన్న తమకు తోడుగా ఉంటారనే విశ్వసనీయత వారం దరిలో ఉందన్నారు. ఇందుకు అనుగుణంగానే తాను స్పందిస్తానన్నారు. సీఎం జగన్‌కు రాఖీ సందర్భంగా ఆయన కార్యాలయంలో హోంమంత్రి తానేటి వనిత,వైద్య,ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ,మహిళా కమీషన్ చైర్‌పర్శన్ వాసిరెడ్డి పద్మ, విజయవాడ మేయర్ భాగ్యలక్ష్మి,సహా పలువురు మహిళానేతలు సీఎం జగన్‌కు రాఖీలు కట్టా రు. తనకు రాఖీలు కట్టిన ఆడపడుచులందరికి జగన్ చిరుకానుకలు అందించారు., వీఎంఆర్‌డీఏ చైరపర్శన్ అ్రమాని విజయనిర్మల,రుడా చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, మహిళా కమీషన్ సభ్యులు కర్రి జయశ్రీ, గెడ్డం ఉమాలు రాఖీలు కట్టారు.వీరితో పాటుగా ఈశ్వరీయ బ్రహ్మకుమారి సమాజం ప్రతినిధులు రాజయోగిని బ్రహ్మ కుమారి శాంతదీదీజీ,సిస్టర్స్ పద్మజ,మానస సీఎం జగన్‌కు రాఖీలు కట్టారు.ఆయనకు బొట్టుపెట్టి ఆశ్శీస్సులు అందించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సెప్టెంబరులో మౌంట్ అబూలో జరిగ గ్లోబల్ సమ్మిట్‌కు ముఖ్యమంత్రి జగన్‌ను బ్రహ్మకుమారిలు ఆహ్వానించారు.

# ముక్త్యాల గ్రామంవద్ద పోటెత్తుతున్న కృష్ణానది

**జగ్గయ్యపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త :**ఉభయ తెలుగు రాష్ట్రాల సరిహద్దు గ్రామమైన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్తా్యల వద్ద కృష్ణానది ఉగ్రరూపం దాల్చింది. అంతకంతకు వరద పెరిగిపోతుండటంతో నది ఒడ్డునగల ప్రాచీన శిలాశివాలయం గుడి గోపురాలు గురువారం ఉదయం వరకు కన్పించాయి. క్రమంగా అవికూడా మునిగిపోగా పుష్కరఘాట్లు కంటికి కన్పించటంలేదు. నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటంతో నది మెట్లు దాదాపు 75 శాతం మునిగిపోయాయి. జెపి సిమెంట్స్ వాటర్ ప్లాంట్ యూనిట్ కూడా మునకలోవుండి దాని ఉపరితల భాగం నీటిపై తేలుతూ కన్పిస్తోంది. శుక్రవారం ఉదయానికల్లా నది వరద 5 లక్షల క్యూసెక్కులకు చేరుకోవచ్చునని అధికారులు అంచనావేశారు. దీంతో కృష్ణానది తీరంలోని గ్రామాలను అధికార యం త్రాంగం అప్రమత్తం చెయ్యాల్సివచ్చింది. అయితే ప్రభుత్వంలోని పలుశాఖల అధికారులెవ్వరూ ఇంత వరకు మీడియాకు ఏవిధమైన సమాచారం ఇవ్వలేదు. నిద్రాణమైవున్నారా, నిశ్శబ్ధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# జగనన్న విద్యాదీవెన నిధుల పంపిణీ

భీమవరం, ప్రభాతవార్త : జగనన్న విద్యాదీవెన నిధుల పంపిణీ వేడుక ద్వారా నిరుపేద విద్యార్థినీ విద్యార్థులు పెద్ద చదువుతు చదవాలన్న ఆకాంక్ష నెరవేరుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బాపట్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిర్వహించిన జగనన్న విద్యాదీవెన పథకం ఏప్రిల్-జూన్ 2022 త్రై మాసికానికి 11.02 లక్షల మంది నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు బటన్ నొక్కి నేరుగా రూ. 694 కోట్లను విద్యార్థుల తల్లుల ఖాతాలో ముఖ్యమంత్రి జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద విద్యార్థులు కూడా పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేదవిద్యార్థులకు మంచి అవకాశమని ఆమె అన్నారు. కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా ప్రభుత్వం జమ చేసిందని ఆమె అన్నారు. ఉన్నత చదువులు చదివే పేదవిద్యార్థులు భోజన, వసతి ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా ప్రతి ఏటా రెండు వాయిదాలలో విద్యార్థులకు రూ. 10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ. 15 వేలు, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించే వారికి రూ. 20 వేలు చొప్పున ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుందని ఆమె అన్నారు. కాలేజీల్లో జవాబుదారీతనం పెరిగేలా, తల్లులకు ప్రశ్నించే హక్కు కల్పిస్తూ తల్లుల సాధికారతరకు పట్టంకడుతూ ఆర్థిక సాయం నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయడం జరిగిందని కలెక్టర్ ప్రశాంతి వివరించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఎస్సీ విద్యార్థులకు 6536 మందికి రూ. 4.01 కోట్లు, ఎస్టీ విద్యార్థులకు 200 మందికి రూ. 11 లక్షలు, ఈబీసీ విద్యార్థులకు 17 వేల 232 మందికి 10.91 కోట్లు, ఇబిసి విద్యార్థులకు 3579 మందికి 2.99 కోట్లు, ముస్లిం మైనారిటీ 390 మందికి రూ. 31 లక్షలు, కాపు విద్యార్థులకు 8483 మందికి 6.02 కోట్లు, క్రిస్టియన్ మైనారిటీ 805 మందికి రూ. 55 లక్షలు జమ చేశారని ఆమె తెలిపారు. మొత్తం 37 వేల 225 మంది నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన నిధుల పంపిణీ వేడుక ద్వారా 2022-23 త్రైమాసానికి రూ. 24.93 కోట్లు చెక్కును విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అందజేశారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఆచంట నియోజకవర్గం 5474 మంది విద్యార్థులకుగాను 4871 మంది తల్లుల ఖాతాలో.

# పారదర్శక పాలనతో అర్హులందరికి న్యాయం

## గడపగడపకు మన ప్రభుత్వంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి

**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు:** గ్రామ సచివాలయిం వాలంటీర్ల వ్యవస్థ ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలనకు శ్రీకారం చుట్టారని, దీంతో అర్హులందరికి న్యాయం జరుగుతుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. పెద్దారవీడు మండలంలోని తోకపల్లి గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంత్రి ఆదిమూలపు సురేష్ చేపట్టారు. గ్రామంలో మహిళలు, నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయని గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకురండి, ప్రభుత్వం తీసుకెళ్లి వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు మంత్రి తెలియజేశారు. ఈ సందర భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో సమర్ధవంతమైన పరిపాలన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్నారని కొనియాడారు. పారదర్శక పాలనలో అర్హులందరికి న్యాయం జరుగుతుందని, దీంతో పాటుగా కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో పాదాత్రలో చెప్పినటువంటి వాగ్దానాన్ని నెరవేర్చిన ఏకైక వ్యక్తి జగన్ అని ఆయన అన్నారు. ఇచ్చిన వాగ్దానాలు కంటే అధికంగా ప్రజల మంచి కోరి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీలు సభ్యులు చుట్టు తిరగాల్సి వచ్చేదని గుర్తు చేశారు. తమ ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి నేరుగా ఇళ్ల వద్దకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. జగన్ మూడేళ్ల పాలనలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశామన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు గడపగడపకు మన ప్రబుత్వం కార్యక్రమాల ద్వారా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బీవీఎన్ సాయికుమార్, డిప్యూటీ తహశీల్దారు కృష్ణారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, జడ్పీటీసీ ఎర్వ చలమారెడ్డి, సర్పంచ్ జిల్లెల మల్లేశ్వరి, ఎంపీటీసీ ఉప్పలపాటి భాగ్యరేఖ, సర్పంచ్‌లు పొందుగుల వెంకటరెడ్డి, ఎర్వ వెంకటేశ్వరరెడ్డి(చిన్నోడు), అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, తోకల ఆవుల యాదవ్, బలుసుపాటినాగరాజు, పాలగిరి వెంకట రామాంజనేయరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ శొంఠి నాగార్జునరెడ్డి, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అబిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు. స్మశానికి రెండెకరాలు స్థలం కేటాయింపు: తోకపల్లి గ్రామ ప్రజలు స్మశాన వాటిక లేక ఎన్నో ఏళ్ల నుంచి గ్రామంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపధ్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రజలు స్మశాన వాటిక లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంత్రి ఆదిమూలపు సురేష్ దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే ఆయన స్పందించి రెవెన్యూ అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే స్మశానానికి అవసరమైన రెండెకరాల స్థలాన్ని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కేటాయించారు.

# రొట్టెలపండుగలో వేడుకగా గంధమహోత్సవం

## బారా షహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు - మృతవీరుల సమాధులకు గంధ లేపనం

**నెల్లూరుటౌన్,ఆగస్టు 11 ప్రభాతవార్త** నెల్లూరు బారాషాహీద్ దర్గాలో మూడో రోజు ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి.బుధవారం రాత్రి గంధమహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.భక్తులు జాగారం చేసి గురువారం ఉదయం స్వర్ణాల చెరువులో స్నానమాచరించి బారాషాహీద్ దర్గాలను సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు.నగరంలోని కోటమిట్ట ఎనీమియా మసీదు నుంచి 12బిందెలతో వూరేగింపుగా ప్రత్యేక వాహనంలో బారా షహీద్ దర్గా వద్దకు తీసుకువచ్చారు.కడప పెద్ద దర్గా పీఠాధిపతి సయ్యద్ ఆరిఫుల్ల పర్యవేక్షణలో గంధాన్ని వివిధ రకాల సుగంధ ద్రవ్యాలు కలిపి పన్నెండు బిందెల్లో నింపారు.అనంతరం మజావర్లు వీటిని భక్తిగీతాలను ఆలపిస్తూ ఉండగా బాజా,భజంత్రీలు,వేళతాళాలు మ్రోగిస్తుండగా పెద్ద ఎత్తున టపాకాయాలు దారి పొడవునా కాలుస్తూ దర్గా ప్రసాదాన్ని తీసుకొచ్చి ప్రత్యేకప్రార్ధనలు అనంతరం గంధాన్ని మృతవీరుల సమాధులకు లేపనం చేసి గురువారం తెల్లవారు జామున భక్తులకు పంపిణీ చేశారు.గంధం తీసుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఎగబడ్డారు.దర్గా ఆవరణలో జరిగిన తొక్కిసలాటలో కొంతమందికి స్వల్పగాయాలయ్యాయి.గంధమహోత్సవ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సామాన్య భక్తులతో కలిసి క్యూలో వెళ్లిన కోటంరెడ్డి



కలిసి సాధరణ క్యూలైన్‌లో నిలబడి దర్గాలోని బారాషాహీద్లను ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దర్శించుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం అనేక ఇబ్బందుల్లో ఉన్నా,సమస్యలు ఉన్నా,ఆర్ధిక పరిస్థితులు ఉన్నా ఇచ్చిన మాట తప్పకుండా సమర్ధవంతంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలవాలని,విభజన నాటి హామీలు వెంటనే నెరవేర్చాలని,పోలవరం పూర్తిచేయాలని,అన్నింటికి మించి కష్టకాలంలో సైతం ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు నడిపిస్తున్న వైయస్.జగన్‌మోహన్‌రెడ్డికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని బారాషాహీద్‌ను ప్రార్ధిస్తూ స్వర్ణాల చెరువు నందు రొట్టె పట్టుకోవడం జరిగింది.ఈసందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన అన్యాయం అట్టక్ నుండి కట్టక్ వరకు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చరిత్రలో ఎక్కడా ఏ రాష్ట్రానికి జరగలేదన్నారు.అంతటి అన్యాయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిందన్నారు.అందుకే ఇన్ని కష్టాలలో కూడా ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి తన సమర్ధవంతంగా రాజకీయంతో ఆంధ్రప్రదేశ్‌ని అన్ని రకాలుగా ముందుకు నడిపిస్తున్నారన్నారు.ఇచ్చిన మాట తప్పకుండా సంక్షేమ పథకాలను ఈదేశమే నివ్వెరపోయే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు నడిపిస్తున్నారన్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహాయ సహకారాలు అందిసవ్తున్న జిల్లా కలెక్టర చక్రధర్‌బాబు,ఎస్‌పి.విజయకుమార్,నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్,నెల్లూరు మున్సిపల్ కమిషనర్ డి.హరితలకు దన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్యే వెంట 35వ డివిజన్ కార్పొరేటర్ యాకసిరి వాసంతి,ముస్లిం మతపెద్దలు,వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విభజన హామీలు నెరవేరాలని,అధేవిధంగా పోలవరం ప్రాజెక్టు పూర్తి అయ్యోలా,రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి అన్ని కష్టాలను అధిగమించాలని కోరుతూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రొట్టెపట్టుకున్నారు.రొట్టెల పండుగ సంధర్భంగా మూడో రోజు స్వర్ణాల చెరువు నందు రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ షేక్.సైదాని చేతుల మీదుగా రొట్టెను పటుకుని,భక్తులతో

# మాధవ్ వీడియో జుగుప్సాకరంగా ఉంది

## - ఎంపి గోరంట్ల మాధవ్‌ను రాజీనామా చేయించాలి
## - టిడిపి నేతలు కాలవ, బికె పార్థసారధి

**అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో** హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియో జుగుప్సాకరంగా వుందని బాధ్యతాయుతమైన ఎంపి స్థానంలో వుండి ఇలా చేయవచ్చా అని టిడిపి నేతలు కాలవ శ్రీనివాసులు, బికె పార్థసారధి అభిప్రాయపడ్డారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటనే స్పందించి ఎంపి గోరంట్ల మాధవ్‌ను తన పదవికి రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. గురువారం అనంతపురం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎంపి గోరంట్ల మాధవ్ తీరును దేశవ్యాప్తంగా అసహ్యించుకుంటున్నారని మాధవ్‌పై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఎందుకు వెనుకడుగు వేస్తోందని ప్రశ్నించారు. మాధవ్‌తో రాజీనామా చేయిస్తే హిందూపురం లోక్‌సభకు ఉప ఎన్నిక వస్తుందని ఉప ఎన్నిక వస్తే గెలవలేమనే ఇలా చేస్తున్నారని ఆయన విమర్శించారు. మాధవ్‌ను ఎంపిగా చూడడంలేదని పోరంబోకుగా చూస్తున్నారని విమర్శించారు. మాకున్న సమాచారం మేరకు ఫోరెన్సిక్ నివేదికలో ఆ వీడియో నిజమని తేలిందన్నారు. దానిని కప్పిపుచ్చుకునేందుకు ఎస్‌పి ద్వారా ఇలా ప్రకటన ఇప్పించారన్నారు. ఇంత జరిగినా గోరంట్ల మాధవ్‌లో పశ్చాత్తాపం లేకపోగా సిగ్గూ ఎగ్గు లేకుండా బూతులు తిడుతున్నాడని ఆయన గుర్తు చేశారు. ఈ నిజాన్ని ఎంత దాచినా ప్రజలు అర్థం చేసుకుంటున్నారని రాబోయే కాలంలో బటన్ నొక్కే ముఖ్యమంత్రికి బట్టలు విప్పిన ఎంపికి ప్రజలే బుద్ది చెబుతారన్నారు. శ్రీసత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారధి మాట్లాడుతూ అనంతపురం ఎస్‌పితో తప్పుడు ప్రకటన చేయించారని ఆరోపించారు. ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి, హోంమంత్రి, అనంతపురం ఎస్‌పి వేర్వేరు ప్రకటనలు చేశారన్నారు. ఈ సంఘటనలో వాస్తవాలు దాచి సిగ్గూ ఎగ్గూ లేకుండా మాట్లాడడం దారుణమన్నారు. గోరంట్ల మాధవ్‌కు సిగ్గుంటే ఎంపి పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలవాలని గెలిచి సశ్చీలత నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నీ వ్యవహారం మా కులానికి అవమానమని ఎంపి గోరంట్ల మాధవ్‌ను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారధి అభిప్రాయపడ్డారు.

# రానున్న ఎన్నికల్లో చంద్రబాబు, లోకేష్‌ల ఓటమి అనివార్యం: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త:** ఏపీలో వచ్చే ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబునాయుడు ఓడిపోవడం ఎంత అనివార్యమో, మంగళగిరిలో లోకేష్ ఓడిపోవడం అంతే అనివార్యమని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. కుప్పంలో నాన్నా గారు చంద్రబాబు పోటీచేయటం ఎంత అని వార్యమో, మంగళగిరిలో నేను పోటీచేయటం కూడా అంతే అనివార్యం అంటూ లోకేష్ చేసిన వ్యాఖ్యాలకు ఆయన ఈ విధంగా స్పందించారు. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రధాని నరేంద్రమోదీని కలసిన సందర్భంగా టీడీపీ అనుకూల మీడియా, ఆ పార్టీ నాయకులు స్పందించిన తీరుపై గురువారం ఆయన ప్రతిస్పందించారు.

గుజరాత్ సీఎంగా పుష్కరకాలం చేసి, మూడోసారి కూడా నేనే దేశ ప్రధానిగా ఎన్నికవుతానన్న భరోసాకు కారణం దేశంలోని స్వయం ప్రకటిత సీనియర్ మోస్ట్ నాయకుడైన చంద్రబాబు అని ప్రధాని అన్నట్లు, ఎన్డీఏ ప్రభుత్వంలో బాబు లేకపోవడం తీరని లోటని ఢిల్లీలో బాబుతో మోదీ అన్నారని పచ్చకుల మీడియా ఉవాచ అని వివరించారు.

# ఇంద్రకీలాద్రిపై పవిత్రోత్సవాలు

## - 13 వరకు ఆర్జిత సేవలు నిలుపుదల
## - యథావిధిగా నిత్యకైంకర్యాలు

**ఇంద్రకీలాద్రి, ఆగష్టు 11, ప్రభాతవార్త** దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రావణ శుద్ధ చతుర్ధశి, గురువారం 11తేదీ నుండి బహుళ విదియ, శనివారం 13తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగముగా బుధవారం సాయంత్రం 4 గంటలకు ఉదక శాంతి, గురువారం ఉదయం 3 గంటలకు స్నపనాభిషేకం, ప్రాత:కాలార్చన తదుపరి 9 గంటలకు సర్వదర్శనం, 9 గంటల నుండి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, మండపారాధన, అగ్ని ప్రతిష్టాపన, సర్వ ప్రాయశ్చిత్త విధులు, తదుపరి పవిత్ర మాలాదారణలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు దేవదయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఆలయ ఇవో పవిత్రోత్సవాల్లో మొదటి రోజు పూజలలో స్వయముగా పాల్గొన్నారు. 2వ రోజైన శుక్రవారం ఉదయం 4 నుండి సర్వ దర్శనం, పవిత్రోత్సవాల్లో మండపారాధన పూజలు, మూలమంత్ర జపములు, హవనము, సప్తశతి చండీ హోమం, హారతి, మంత్రపుష్పం, 3వ రోజైన శనివారం ఉదయం 4 నుండి సర్వ దర్శనం, ఉదయం 10 గంటలకు పవిత్రోత్సవాలు పూర్ణాహుతి, కలశోద్వాసన అనంతరం పవిత్రములు విసర్జన కార్యక్రమములు నిర్వహించబడతాయని జాయింట్ కమీషనర్ మరియు ఆలయ ఇవో ధర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.



పవిత్రముల ఊరేగింపులో పాల్గొన్న దేవాదాయ మంత్రి ,ఆలయ ఇవో

# పెళ్లి జంటను ఆశీర్వదించిన వైఎస్ విజయమ్మ

**అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో** శ్రీశైలం దేవస్థానం పాలక మండలి సభ్యులు ఒంటెద్దు మధుసూధన్‌రెడ్డి-శైలశ్రీ కుమార్తె హేమశ్రీ-వెంకట సందీప్‌రెడ్డిల వివాహ కార్యక్రమానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సతీమణి వైఎస్ విజయమ్మ గురువారం హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. అనంతపురం గుత్తిరోడ్డులో గల కెటిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ కార్యక్రమానికి వైఎస్ విజయమ్మతోపాటు, శాసనమండలి ప్రభుత్వ వెన్నపూస గోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ మీసాలరంగన్న, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ తోపుదుర్తి కవిత, తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి, ఏడిసిసి బ్యాంకు మాజీ అధ్యక్షులు లింగాల శివశంకర్‌రెడ్డి తదితరులు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. కాగా వైఎస్ విజయమ్మ వివాహాకార్యక్రమానికి హాజరు కావడంతో పలువురు బంధువులు, అభిమానులు చుట్టుముట్టి ఫోటోల కోసం ఎగబడ్డారు. సీములవాగుపల్లి గ్రామస్తులతో ఆప్యాయంగా మాట్లాడారు.

విజయమ్మ కారుకు రోడ్డు ప్రమాదం :



అనంతపురంలో వివాహ కార్యక్రమానికి హాజరై తిరిగి హైదరాబాద్‌కి వెల్తుండగా కర్నూలు జిల్లా డోన్ ప్రాంతంలో విజయమ్మ ప్రయాణిస్తున్న కారు స్వల్పంగా ప్రమాదానికి గురైంది. ఆమె ప్రయాణిస్తున్న కారు రెండు టైర్లు పంక్చర్‌కావడంతో ఒక్కసారిగా వాహనం అదుపు తప్పింది. అయితే డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించికారును నిలిపివేశారు. ఈ సంఘటనలో విజయమ్మ ఎలాంటి గాయాలు కలగలేదు. ఈ సంఘటన జరిగిన తర్వాత మరోకారులో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి మిత్రుడు అయ్యప్పరెడ్డి ఇంటికి కర్నూలులో వెళ్లారు. అనంతరం ఆమెను కర్నూలు గెస్ట్ హౌస్‌కు తరలించారు. విజయమ్మ ప్రయాణిస్తున్న కారు టైర్లు మార్చిన తర్వాత అదే వాహనంలో హైదరాబాద్‌కు వెళ్లినట్లు తెలియవచ్చింది.

# జలదిగ్బంధంలో గోదావరి-శబరి లోతట్టు ప్రాంతాలు

## భద్రాచలం వద్ద మెల్లగా పెరుగుతున్న గోదావరి

**చింతూరు ఆగస్టు 11 ప్రభాతవార్త** గోదావరి-శబరి నదుల మహోగ్రరూపం మరో సారి లోతట్టు ప్రాంతాలను జలమయం చేసింది.వరదలు తగ్గినాయి,ఇక పర్వాలేదు అనే ఆనందం-వారం రోజుల్లోనే మరోసారి విరుచుకుపడ్డ వరదతో ఆవిరైపోయింది.దాంతో జూలై నెలలో వరదకు గురైన తీవ్ర నష్టాన్ని చవిచూసిన విలీన మండలాల్లోని వందల గ్రామాల్లో మళ్ళీ దయనీయ పరిస్థితి నెలకొంది.భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం గురవారం సాయంత్రానికి 53అడుగులకు చేరటంతో శబరి నది,ఎగపోటు కారణంగా వందలాది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.కూనవరం ,వి.ఆర్.పురం,చింతూరు,ఎటపాక మండలాల్లో లోతట్టు ప్రాంతాల్లో నీటమునగగా రహదారులన్ని జలమయమై రావాణా సౌకర్యం తీవ్రంగా దెబ్బతింది.దాంతో గత నాలుగు రోజులుగా చింతూరు వద్ద ఉగ్రరూపం దాల్చిన శబరి గురువారం సాయంత్రానికి 50అడుగులు దాటింది.దాంతో చింతూరు మండల కేంద్రం నుండి భద్రాచలం,చత్తీస్ఘడ్,ఒరిస్సాతో పాటు ,కూనవరం,ఎటపాక,వి.ఆర్.పురం మండలాలకు వెళ్ళే అన్ని రహదారులు నీటమునిగాయి.ఎక్కడ ఎటువంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా పడవలు తప్ప మరో మార్గం లేకుండా పోయింది.గతంకు భిన్నంగా పోలవరం కాపర్డ్యాం బ్యాక్ వాటర్ కారణంగానే



వరదల తీవ్రతను ఈ ప్రాంతం చవిచూస్తుంది.వేలాది ఎకరాల భూములు నీటమునిగి పోవటంతో వ్యవసాయం చేసే పరిస్థితి లేకుండా పోయింది.గ్రామాల్లో ఎక్కడ పనులు చేయించే పరిస్థితి లేకుండా పోవటంతో రెక్కాడితెకాని డొక్కాడని కార్మికులు,రోజువారి కూలీల పరిస్థితి ఆ గమ్యగోచరంగా మారింది.గోదావరి,శబరి నదుల్లో వరద ఉదృతితో పాటు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం మరో 5అడుగులు పెరిగినా,లేదా చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం మరో 5అడుగులు పెరిగినా నాలుగు మండలాల్లో జూలై వరదలకు కాకవికలమైన గ్రామాలు మరోసారి జలసమాధే.దాంతో బ్రతుకు జీవుడా అంటు అవస్థలు పడుతున్న పోలవరం ముంపు మండలాల్లో ప్రజలు క్షణం ఒక యుగ ంలా గడుపుతున్నారు.రాత్రులు నిద్రబోయే పరిస్థితి లేదు.ఎక్కడ వరదొచ్చి మీదపడుతుందో అన్న భయంతో ప్రజలు బిక్కు బిక్కు మంటున్నారు.ఇప్పటికే కూనవరం,వి.ఆర్.పురం మండల కేంద్రాలకు చేందిన వేలమంది తమ ఇండ్లను వదిలి కట్టు బట్టలతో భద్రాచలం,సారపాక ప్రాంతాలతో పాటు రాజమండ్రి,ఖమ్మం,పాల్వంచ వంటి పట్టణాల్లో తలదాచుకోని రోజువారి కూలిపనుల కోసం బిపియల్,పాల్వంచ కేటిపియస్ వంటి ప్రాంతాల్లో పనికోసం పాట్లు పడుతున్న దీన పరిస్థితి.1కోటి 40లక్షల మంది ఎపి ప్రజలకు ఉపయోగం చేకూర్చటం కోసం నిర్మాణ ం చేపడుతున్న పోలవరం కారణంగా సర్వం కోల్పోతున్న రెండు లక్షల మంది నిర్వాశితుల్లో ఎవరిని పలకరించినా కన్నీటి పర్యంతమే.పరిస్థితిని చక్కదిద్దటానికి పాడేరు జిల్లా కలెక్టర్ సుమిత్కుమార్ చింతూరు ఐటిడిఎలో అందుబాటులో ఉండి పరిస్థితి చక్కదిద్దటానికి ప్రయత్నం చేస్తున్నారు.ఇప్పటికే కూనవరం-వి.ఆర్.పురం మండల కేంద్రాలను కలిపే శబరి వంతెనకు వరద నీరు తాకింది.దాంతో మంపుకు గురవుతున్న గ్రామాల్లో అధికారులతో పాటు యన్డిఆర్యఫ్,పోలీసులు పడవల ద్వారా ఆయా గ్రామాల్లో పర్యటించి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.

### తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటిమట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వసామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 114.39 | 1,56,667 | 2,00,000 |
| నారాయణపూర్ | 37.64 | 32.82 | 1,10,000 | 2,18,200 |
| ఉజ్జయిని | 117.24 | 114.24 | 26,320 | 1,064 |
| జూరాల | 9.66 | 7.39 | 2,36,000 | 2,19,810 |
| తుంగభద్ర | 105.86 | 100.60 | 1,82,816 | 1,81,249 |
| శ్రీశైలం | 215.81 | 212.44 | 4,21,694 | 4,23,857 |
| నాగార్జునసాగర్ | 312.05 | 306.10 | 4,23,857 | 4,23,857 |
| మూసీ | 4.46 | 2.86 | 5,261 | 5,261 |
| పులిచింతల | 45.77 | 38.18 | 48,897 | 73,192 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 98.31 | 11,621 | 11,621 |
| సింగూరు | 29.91 | 28.28 | 5,790 | 3,235 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 16,000 | 16,000 |
| శ్రీరామసాగర్ | 90.31 | 78.98 | 39,200 | 30,156 |
| మధ్యమానేరు | 27.50 | 20.37 | 6,300 | 6,297 |
| దిగువ మానేరు | 24.07 | 20.19 | 12,301 | 12,301 |
| కడెం | 7.60 | 4.83 | 5,497 | 4,233 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 13.13 | 60,917 | 54,723 |

## మొక్కలు నాటడమంటే భవిష్యత్ తరాలకు ఆక్సిజన్ ఇవ్వడమే

### 18 నుంచి గ్రాండ్ నర్సరీ మేళా

### బ్రోచర్ను ఆవిష్కరించిన టిఎస్ మంత్రి హరీశ్రావు

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త** : నేడు మొక్కలు నాటడం అంటే రాబోయే తరా లకు ఆక్సి జన్ అందించడమేనని ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్రావు అన్నారు. గురువారం మంత్రులు క్వాటర్స్ లో మంత్రి గ్రాండ్ నర్స రీ మేళా బ్రోచర్ను ఆవిష్కరిం చారు. నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో ఆల్ ఇండియా హార్టికల్చర్, అగ్రికల్చర్ షో ఈనెల 18 నుంచి ప్రారంభం అవుతుందని, ఐదు రోజుల ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ షోలో మొక్కలు, మొక్కల ఉత్పత్తులు, పండ్లు కూరగాయల తోటలు, ఎరువులు, ఆర్గానిక్ ఉత్పత్తులు, అగ్రికల్చర్ ఎనర్జీ సేవింగ్ టెక్నాలజీ, అగ్రి కల్చర్ సైన్స్ అండ్ ఎడ్యుకేషన్, ఫుడ్ ఇండస్ట్రీ ఉత్పత్తులు ప్రదర్శిస్తారని తెలిపారు. టెర్రస్ గార్డెనింగ్, వర్టికల్ గార్డెనింగ్, హైడ్రోఫోనిక్ సిస్టం వంటి నూతన టెక్నాలజీ ఈ షోలో ప్రదర్శించనున్నారు. 120కి పైగా నర్స రీ స్టాల్స్ ఏర్పాటు, చేస్తున్నారని తెలిపారు. మెడిసిన్ ప్లాంట్ కిచెన్, అవుట్ డోర్, ఎక్ సోటిక్ టిక్, బలన్స, సీడ్, సీడ్ లింక్స్, ఇండోర్ ఆడినియం, బోన్సాయ్, క్రీపర్స్, ఫ్లవర్స్ ఇంపోర్టెడ్ ఫ్లాంట్ అందుబాటులో ఉంటాయన్నారు. డార్జిలింగ్, కోల్కత్తా, ఢిల్లీ నుంచి వివిధ ప్రాంతాల ప్రతినిధులు పాల్గొం టారన్నారు. హర్యాన, ముంబాయి, బెంగుళూరు, పూణే, షిరిడి, కడియం, చెన్నై తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాల నుంచి వచ్చిన ఫ్లాంట్స్ ప్రదర్శి స్తారన్నారు. నెక్లెస్రోడ్లో ఈనెల 22వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి రాత్రి 10గంటల వరకు అందుబాటులో ఉంటాయన్నారు. రూ.50 నుంచి రూ.3లక్షల విలువ చేసి మొక్కలు లభ్య మవుతాయని మేళా ఇంచార్జ ఖాలిద్అహ్మద్ తెలిపారు. మేళాను మంత్రులు హరీశ్రావు, నిరంజన్రెడ్డి, హార్టికల్చర్ కమిషనర్ వెంకటరామిరెడ్డిలు ప్రారంభిస్తారన్నారు.

## పీజీ సీట్లపెంపుతో జిజిహెచ్కు మహర్దశ

### --రోగులకు అందనున్న మరింత మెరుగైన వైద్యం

**గుంటూరు మెడికల్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** నవ్యాంధ్రకే తలమానికంగా నిలిచిన గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రికి మహర్దశ పట్టింది.గుంటూరు వైద్య కళాశాలకు అనుబంధ బోధనాసుపత్రిగా పేరుగాంచిన జిజిహెచ్లో పిజీ సీట్ల పెంపుకు నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) ఆమోదముద్ర వేసింది.దీంతో పలు వైద్య విభాగాల్లో రోగులకు మరింత మెరుగైనా వైద్యసేవలు అందుబాటులోనికి రానున్నాయి.గతనెల 9వ తేదిన మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృంద సభ్యులు గుంటూరు వైద్య కళాశాల,జిజిహెచ్లో పర్యటించి రోగులకు అందుతున్న వైద్యసేవలు,వైద్య విద్యార్ధులకు అందుతున్న



విద్యాప్రమాణాలు,అందుబాటులో ఉన్న సౌకర్యాలను నిశితంగా పరిశీలించారు.వారు ఇక్కడ అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తంచేస్తూ జిఎంసీ కి అనుకూలంగా ఎన్ఎంసి కి నివేదిక అందించారు.దీంతో ఎన్ఎంసీ సైకియాట్రీ,న్యూరోసర్జరీ,పిడియాట్రి వైద్య విభాగాల్లో పిజి సీట్లు అదనంగా పెంచుకునేందుకు ఆమోదించింది.న్యూరో సర్జరీ విభాగంలో ప్రస్తుతం ఉన్న రెండు పిజి సీట్లకు అదనంగా మరో రెండు సీట్లు పెరిగాయి.దీనివలన రోడ్డుప్రమాదాల్లో తీవ్రగాయాల పాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ఎంతోమేలు కలుగుతుంది.పిడియాట్రి విభాగంలో ప్రస్తుతమున్న ఆరు పీజి సీట్లకు అదనంగా మరో ఆరు పిజీ సీట్ల పెంపుకు ఆమోదం లభించింది.దీంతో చిన్నపిల్లల వైద్య విభాగం బలోపేతం కానుంది.అలాగే మానిసిక వైద్యవిభాగంలో నాలుగు పిజీ సీట్లకు ఆమోదం లభించింది.గత 34ఏళ్ళలో సైక్రియాట్రి విభాగంలో పిజి సీట్ల పెంపు జరగలేదు.దీనివలన మానసిన వ్యాధులతో బాధపడే వారికి ఎంతో ఉపయుక్తంగా మారుతుంది.పీజి సీట్ల పెంపుతో జిజిహెచ్లో నానాటికి పెరుగుతున్న పొరుగు సేవలు(ఒపి) కనుగుణంగా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందనున్నాయి.ఈ సందర్భంగా జిఎంసీ ప్రిన్సి పాల్ డాక్టర చాగంటి పద్మావతిదేవి మాట్లాడుతూ జీఎంసీలో పిజీ సీట్ల పెంపుకు ఎన్ఎంసీ ఆమోదం తెలపడం ఎంతో ఆనందాన్ని కల్లించిందన్నారు.పిజీ సీట్ల పెంపుకు కృషిచేసిన సీఎం జగన్మోహనరెడ్డి,ఎకడమిక్ డిఎంఈ డాక్టర్ రాఘువేంద్రరావుకు ధన్యవాదాలు తెలిపారు.అలాగే సైకియాట్రీ విభాగాధిపతి డాక్టర్ ఉమాజ్యోతి న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ మూర్తి పిడియాట్రీ విభాగాధిపతి డాక్టర్ పి.పద్మలతల సహకారానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు మోహన్చంద,ఎలిజబెత్,వర్మ, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

### --ఎస్సీ,బిసి కమిషన్ కన్వీనర్ రెవ.ఫాదర్ మద్దు బాలస్వామి

**గుంటూరు విద్య, ఆగష్టు 11, ప్రభాతవార్త :** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ గుంటూరు మేత్రాసనం ఎస్సీ బిసి కమిషన్ కన్వీనర్ ఫాదర్ డాక్టర్ మద్దు బాలసా ్వమి ఆధ్వర్యంలో పునీత ఆగ్నేసమ్మ దేవాలయం ఎదురు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఆగస్టు 10వ తేది దళిత క్రైస్తవుల బ్లాక్ డే గా పాటిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా రెవ.ఫాదర్ మద్దు బాలస్వామి మాట్లాడుతూ 1950ఆగస్టు 10వ తేదిన రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు వెలువడిన రాజ్యాంగ ఆర్డర్లోని 3వ పేరాలో హిందూ మతంలో దళితులకు మాత్రమే ఎస్సీ కోటా వర్తిస్తుందని పేర్కొన్నారు.దీనిపై గత 70ఏళ్ళుగా వివాదం జరుగుతూనే ఉంది.దీనిని వ్యతిరేకిస్తూ మతం ప్రాతిపదికన కాకుండా కులం ప్రాతిపదికపై అందరికీ సమానంగా రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.క్రైస్తవ,ఇస్లాం ఈ దేశంలో పట్టినవి కావు గనుక వీడికి వర్తింపచేయలేమని ప్రభుత ్వం చెబుతుంది.ఎప్పటినుండో ఈ దేశంలో అనేక క్రైస్తవ సంస్థల ద్వారా విద్య,వైద్యం,సంక్షేమం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న విషయాన్ని గుర్తించాలని ఈ రెండు మతాల మూలాలు ఈ దేశంలో చాలా కాలం నుంచి బలంగా ఉన్నాయని కాబట్టి వీటిని ఎలా తిరస్కరిస్తారని దేశ్పాండే వంటి సామాజిక వేత్తలు,ప్రగతిశీల వాదులు ప్రశ్నించారని గుర్తుచేశారు.దీనిపై వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుతా ్వలు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.హిందూ మతం స్వీకరించిన షెడ్యూల్ కులమున వారికి దళిత హోదా రాయితీలు ఉంటాయని వేరే మతం స్వీకరించడం దళితులకు దళిత హోదా గాని దానికి సంబంధించిన రాయితీలు గానీ ఉండవని చెప్పిన ప్రభుత్వాలు తర్వాత ఆ ఉత్తర్వులు సవరించి బౌద్ధ దళితులకు,సిక్కు దళితులకు రాయితీలు కల్పించి దళిత క్రైస్తవులకు దళిత ముస్లింలకు రాయితీలు తిరస్కరించడం భారతదేశపు లౌకికవాదానికి మతస్వేచ్ఛకు భంగమైందని ఇది క్రైస్తవ,ఇస్లాం మతంలో ఉన్న దళితులకు జరుగుతున్న రాజ్యాంగబద్ధమైన అన్యాయమని అన్నారు.దళిత క్రైస్తవులకు కేంద్ర ప్రభుత్వం విద్యా,ఉద్యోగ అవకాశాలను రాజకీయ,అధికార పదవులు న్యాయపరమైన ఆర్థికపరమైన రక్షణను కల్పించడంలో దళిత క్రైస్తవులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు.జస్టిస రంగనాథ్ మిశ్రా కమిటి క్రైస్తవం ఇస్లాంలోని దళితులకు ఎస్సీ ్రరిజర్వేషన్లు వరి ్తంపచేయాల్సిన ఆవశ్యకత గురించి చెప్పటం జరిగింది.చాలా మంది దళిత క్రిష్టియన్లు దారిద్రరేఖకు దిగువున ఉన్నారని అన్ని రకాల దోపిడీకీ సామాజిక వివక్షతకు గురవుతున్నారని జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషనర్ పేర్కొంది.రాష్ట్రపతి ఉత్తర్వును ఇప్పటికే రెండుసార్లు సవరించారు.దళిత క్రిష్టియన్లు,దళిత ముస్లింల కోసం మరోసారి రాజ్యాంగ ఆర్డర్ను సవరించి దళిత క్రైస్తవులకు ఎస్సీహోదా కల్పించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ పి.సుందరరాజు,ఫాదర్ వై.బాల,ఫాదర్ థామస్ ,పి.మరియదాస్,జెఎంజే మరియు సెయింట్ ఆన్స్ సిస్టర్ ్స,గురువులు,మఠకన్యలు,స్త్రీలు,దళిత నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి విద్య - వైద్యం రెండు కళ్లు

### -ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సుపరిపాలన అందిస్తూ విద్య-వైద్యంలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని, అవి రెండు రెండు కళ్ళుగా ఆయన భావిస్తున్నారని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండవ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జరిగిన జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులంతా ఎలాంటి ఆర్థికభారం లేకుండా ఉన్నత చదువులు అభ్యసించేలా పూర్తి ఫీజు రీయంబర్స్ మెంట్ అమలుచేస్తూ ప్రవేశపెట్టిన జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాల కింద ప్రభుత్వం నేటి వరకు రూ.11,715 కోట్లు అందించిందన్నారు. నేడు 2022 ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి సంబంధించిన ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు రూ.694 కోట్లను విద్యార్థుల తల్లుల ఖాతాలో జమచేయటం పూర్తయ్యిందన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో 4,732 మంది తల్లులకు గాను రూ.3.47 కోట్ల నిధులను వారి ఖాతాల్లో జమచేశారని పేర్కొన్నారు. ఒక్క విద్యారంగంలోని అమ్మఒడి సంపూర్ణ పోషణ, గోరుముద్ద, విద్యాకానుక, మన బడి నాడు-నేడు, ఇంగ్లీషు మీడియం, బైజూస్తో ఒప్పందం వంటివి మాత్రమే కాకుండా హయ్యర్ ఎడ్యుకేషన్లో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని సిఎంను కీర్తించారు. కాగా కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ వట్టెం మనోహర్, వైసిపి నాయకులు వేల్పుల రవికుమార్, ఆకుల నాని, ఆవాల భవాని, ప్రసాద్, ఖాదర్బాబు, ఎం కోటేశ్వరరావు, శివ, మండవ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్యామ్, వైస్-ప్రిన్సిపాల్ హనుమంతరావు, సాంఘిక సంక్షేమశాఖ నుండి రాహూల్బాబు తదతరులు పాల్గొన్నారు.

## అనంతపురం ఎస్పీకి ఆగస్టు 15న గోల్డ్ మెడల్ ఇవ్వాలి

### - వీడియో వైరల్పై ఎస్పీది వింత వాదన

### - సిపిఐ రాష్ట్రకార్యదర్శి కె.రామకృష్ణ



**అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో** వచ్చే ఆగస్టు 15వ తేదిన అనంతపురం ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లికి గోల్డ్మెడల్ ఇవ్వాలని సీపీఐ రాష్ట్రకార్యదర్శి కె.రామకృష్ణ అభిప్రాయ పడ్డారు. ఎంపి గోరంట్ల మాధవ్ వీడియో వైరల్పై అనంతపురం ఎస్పీ ఇచ్చిన ప్రకటన వింతగా ఉందని, ఆయన చెప్పిన మాటలు నమ్మబుద్ది కావడం లేదని అభిప్రాయ పడ్డారు. ఎంపి గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియో వైరల్పై పోలీసులకు ఫిర్యాదు చేశానని, అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు ఎంపి గోరంట్ల మాధవ్ ఒకవైపు చెబుతుంటే.. అసలు తమకు ఎవరూ ఫిర్యాదు చేయలేదని జిల్లాఎస్పీ పక్కీరప్ప చెబుతున్నారని, ఇందులో ఏది నిజమని ఆయన ప్రశ్నించారు. ఎంపి గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియో వైరల్కు సంబంధించి తగిన చర్యలు తీసుకునేందుకు ఆ వీడియోను ఫోరెన్సిక్ ల్యాబ్కు పంపామని ఆ నివేదిక వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హోం శాఖ మంత్రి ప్రకటించారు. హోం మంత్రి ఇలా చెబుతుంటే.. అనంతపురం ఎస్పీ మాత్రం ఆ వీడియోనే ఒరిజినల్ కాదని జిల్లా ఎస్పీ చెబుతున్నారన్నారు. ఇందులో ఏదినిజమని ప్రశ్నించారు. వాస్తవాలను కప్పి పుచ్చేందుకే జిల్లా ఎస్పీ ఈ విధంగా ప్రకటన చేశారని అందుకే ఆగస్టు 15వ తేదిన ఎస్పీకి అవార్డు ఇస్తే భాగుంటుందని సీపీఐ రాష్ట్రకార్యదర్శి కె.రామకృష్ణ ఎద్దేవా చేశారు.

## బిసిల విద్య, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలి

### కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్తో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య భేటీ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 11, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం బిసిల విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక రంగాలలో అభివృద్ధికి ఒక లక్ష కోట్ల రూపా యల బడ్జెట్ను కేటాయించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణ య్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్కు వినతిపత్రాన్ని సమర్పించి ఆమె కార్యాలయంలో అర్థగంట సేపు ఆర్.కృష్ణయ్య చర్చలు జరిపారు. మండల్ కమిషన్ సిపార్సు ల ప్రకారం కేంద్ర ఉద్యోగాలలో విద్యా సంస్థలలో రిజర్వేషన్లు అమలు చేయడం ప్రారంభించి మూడు దశాబ్ధాలు గడుస్తున్నప్పటికి ఇప్పటి వరకు స్కాలర్షిప్లు, ఫీజుల రీయంబర్స్ మెంట్ పథకాలు ప్రారంభించలేదని కనీసం రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు 60 శాతం మ్యాచింగ్ గ్రాంటు కూడా ఇవ్వడం లేదని పాఠశాల విద్యార్థులకు ఎపి ప్రభుత్వం అమ్మఒడి పథకం కింద ప్రతి ఒక్కరికి ఏడాదికి 15 వేల రూపాయలు స్కాలర్షిప్ ఇస్తున్నదని, అలాగే కళాశాల విద్యార్థులకు ఏడాదికి 20 వేల రూపాయలు చెల్లిస్తున్నదని, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు స్కాలర్షిప్లు, ఫీజుల రీయంబర్స్ మెంట్ పథకాలు అమలు చేస్తున్నాయని, వీటికి కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడం లేదని విచారం వ్యక్తం చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐఐటి, ఐఐఎం చదివే విద్యారు ్థలకు ఫీజులు, స్కాలర్షిప్లు చెల్లించాలని కోరారు. తెలుగు రాష్ట్రాలలో మాదిరిగానే అన్ని రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని జాతీయ బిసి కార్పోరేషన్కు నియమనిబంధనలను సడలించాలని కుల వృత్తులు, చేతి వృతుల వారికి స్వయం ఉపాధి పథకాలు, చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ప్రతి కుటుంబానికి 10 లక్షలు మంజూరు చేయాలన్నారు.

# శీతల గిడ్డంగి నిర్మాణం

≫ రులు లాభాల్లో ఉండాలన్నారురైతు తన పంటను అమ్ముకునేలా మార్కెటింగ్శాఖ తోడ్పాటు అందించాలన్నారు.కనీస గిట్టుబాటు ధర రానిపక్షంలో ధర స్ధిరికరణ నిధితో ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రైతు భరోసా కేంద్రం(ఆర్బీకె) పరిధిలో గిడ్డంగులు, గ్రేడింగ్, సార్టింగ్ యంత్ర పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు.తన వద్ద ఫలానా పంట ఉందని రైతులు రైతుభరోసా కేంద్రాలకు సమాచారం ఇస్తారన్నారు.ఆ సమాచారం నేరుగా సెంట్రల్ సర్వర్కు చేరాలన్నారు.ఈ సమాచారం అందుకోగానే రైతుల పంట కొనుగోలు జరిగే విధంగా చూడాలన్నారు.కనీస గిట్టుబాటు ధరకన్నా తక్కువ ధరలకు అమ్ముకునే పరిస్థితులు ఉంటే ధరల స్ధిరీకరణ నిధి ద్వారా ఆదుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన సాఫ్ట్వేర్ను పూర్తిస్ధాయిలో అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. అంటే ఖరీఫ్ పంట చేతికి వచ్చేనాటికి ఈ మొత్తం ప్రక్రియను అమలులోకి తీసుకుని రావాలన్నారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయదలిచిన గోదాములు తదితర అంశాలపై సీఎం జగన్కు అధికారులు పలు అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించారు.గత సమావేశాల్లో సీఎం ఇచ్చిన ఆదేశాల ప్రకారం గోదాముల మ్యాపింగ్ను వివరించారు.దశలవారిగా కాకుండా ఒకే సారి గోదాముల నిర్మాణం చేపట్టాలని సీఎం జగన్ స్పష్టం చేసారు .రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కలి ్పంచే ప్రక్రియలో వాటిని నిల్వచేయడం కోసం విధిగా ప్రతిమండలంలో శీతల గిడ్డంగి,శీతల గదులు ఉండాలన ్న మన లక్ష్యం ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. గోదాములకు,శీతల గిడ్డంగులకు,శీతల గదుల నిర్మాణం,ఇతర సదుపాయాలకు మనం రూ.నాలుగువేలు కోట్లు కేటాయిస్తున్నందున ఆ మేరకు వెంటనే సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను సిద్ధం చేయాలన్నారు.చరిత్రలో ఒక విప్లవాత్మకమైన మార్పుకు ఇది నాంది రైతు భరోసా కేంద్రాల అన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఈక్రాపింగ్తో పాటు,మార్కెటింగ్, గిట్టు ్బబాటు ధర చెల్లింపు,ధరలస్ధిరీకరణ నిధితో ప్రభుత్వమే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ళు వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు.కీలకంగా రైతులకు ఈ కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు,పురుగుమందులు,ఎరువులు,ఆక్వాఫీడ్,పశువుల దాణా సరఫరా లభిస్తాయన్నారు.వాటి నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీగా నిలిచే విధంగా ల్యాబ్లు,విత్తనశుద్ధికేంద్రాలు ఉంటాయన్నారు. ఇక్కడ, పశుసంవర్ధక సేవలు లభిస్తాయన్నారు.మార్కెటింగ్ ఇంటిలిజెన్స్ద్వారా ఎప్పటికప్పుడు ఈ కేంద్రాలకు ధరవరులపై సమగ్రం సమాచారం లభిస్తుందన్నారు.రైతులకు సాగు,సస్యరక్షణ చర్యలతో పాటు,ఆధునీక వ్యవసాయ విజ్ఞానానికి సంబంధించి ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు.ఇంటి గ్రేటెడ్ కాల్ సెంటరు నెంబరు 155251 దా ్వరా రైతులకు సలహాలు,సూచనలు లభిస్తాయని తెలిపారు.ప్రతి వైఎస్సా ఆర్ రైతు భరోసా కేంద్రంలోను గోదాములు నిర్మించాలని స్పష్టం చేసారు.ఆర్బికెల్లో నిర్మించే గోదాములు, సార్టింగ్, గ్రేడింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వలన రూ.350కోట్లు వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేసి,ఆ వివరాలను సీఎం జగన్ తెలిపారు.రైతులు ఆర్థికంగా నిలద్రొక్కునేందుకు ప్రభుత్వం ఎంత ఖరు ్చకైనా వెనుకంజ వేయదని స్పష్టం చేసారు.రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున ్న వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు. రైతులకు ఉద్యానపంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు.వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్ధను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు,శీతల గిడ్డంగుల నిర్మాణంతో సహా వివిధ సంక్షేమ పథకాల అమలు,రైతు భరోసా కేంద్రాల.పనుల పురోగతిపై అధికారులను నుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకున్నారు.రాష్ట్ర సమాచార శాఖ.సీఎంవో ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించిఆయా అంశాలపై ఆయన అధికారులకు మార్గదర్శకాలు ఇస్తూ మన ప్రభుత్వం అంటే రైతు పక్షపాతి నమ్మకం రైతులో సడలనివ్వకూడదన్నారు.కష్టమొస్తే మనకు ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ ్మకాన్ని వారికి చేతల రూపంలో కలిగించాలన్నారు. రైతుల సంక్షేమం కోసం ఎంత ఖర్చుపెట్టడానికైనా ప్రభుత్వం వెనుకంజ వేయదన్నారు,రైతుకు అవసరమైన సమయంలో సాయం అందాలని విత్తనం నుంచి పంట అమ్మకం వరకు అడుగడుగునా తోడుగా ఉంటామన్నారు. గ్రామాల్లో ఏదీ కావాలన్నా లంచంలేకుండా పనులు చేసుకోవచ్చునన్నారు.రైతుల ఉత్పత్తులలో స్ధానిక మార్కెట్లు,జనతా బజార్లు ద్వారా కనీసం 30శాతం విక్రయాలు జరగాలని సీఎం జగన్ అన్నారు.మిగిలిన 70శాతం పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్శాఖ కృషి చేయాలన్నారు.రైతుల ఉత్పత్తులకు డిమాండ్ తీసుకురావడం వాటి కొనుగోలు జరిగేలా చేయడం ఆ శాఖ బాద్యత అని ఆయన స్పష్టం చేసారు.దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు,అన్ని చోట్ల వ్యాపారులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలన్నారు,. ఆ మేరకు డేటా బేస్ రూపొందించాలని సీఎం జగన్ సూచించారు.రైతులు తమ ఉత్పత్తుల వివరాలను ఆర్బికెల్లో అందివ్వగానే అది మెయిన్ సర్వరుకు చేరుతుందన్నారు.ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్దను చూపించాలన్నారు.మనం ముందే అనుకున్నట్లు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విషయంలో అధికారులు రైతులకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు.వ్యాపారుల వివరాలు కుడా రైతులకు వెంటనే తెలుగు భాషలో తెలియజేసేలా సదుపాయం కల్పించాలన్నారు.ఆర్బికెలను అందుకు అనుగుణంగా రూపొందించాలన్నారు.వీటన్నింటి వల్ల రైతుల ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు,ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండ కూడదని సీఎం వైఎస్ జగన్ అన్నారు.ఇందుకు సంబంధించి ఒక ప్రణాళికను రూపొందించి నెల రోజుల లోపు అమలులోకి తీసుకుని రావాలన్నారు. అరటి,చీనీ,టమోటా,ఉల్లి,నిమ్మ,పసుపు,మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు.పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు.ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్ను ప్రోత్స హించాలన్నారు. పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్ధితి రావొద్దన్నారు. మళ్లీ అలాంటి పరిస్ధితులు ఎక్కడా కన్పించలేదన్నారు.రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి.,ఎంత ఫుడ్ ప్రాసెసింగ్కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు.

## నేటి నుంచి రాష్ట్రంలో డబ్లింగ్ రైలు మార్గం పనులు

### - గుంతకల్లు-హిందూపురం-గుంతకల్లు పాసింజర్ రైళ్ల రద్దు - మరికొన్ని పాక్షికంగా రద్దు - ఇంకొన్ని దారి మళ్లింపు

గుంతకల్లు రైల్వే, ఆగస్టు 11 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుంతకల్లు-ధర్మవరం సెక్షన్, తాటిచెర్ల, జంగాలపల్లి రైల్వే స్టేషన్లలో వేగవంతంగా జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గంపనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ నెల 12 నుంచి 14 వరకు ప్రీ-నాన్ ఇంటర్లాకింగ్ పనులు, 15 నుంచి 18 వరకు నాన్ ఇంటర్లాకింగ్ పనులను చేపట్టనున్నట్లు తెలిపాయి. మొత్తం మీద వారం రోజులపాటు రైల్వే నెట్వర్క్తో అనుసంధాన పరిచే సాంకేతిక పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే హిందపురం పాసింజర్ రైళ్లను వారం రోజులపాటు రద్దు చేయగా మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. ఇంకొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రద్దైన రైళ్లు : గుంతకల్లు-హిందూపురం మధ్య తిరిగే నెంబర్ 07693 పాసింజర్ను నేటి (ఆగస్టు 12) నుంచి 19 వరకు హిందూపురం-గుంతకల్లు వెళ్లే నెంబర్ 07694 పాసింజర్ రైలును ఆగస్టు 13 నుంచి 20 వరకు రద్దు చేశారు. పాక్షికంగా రద్దు చేసినరైళ్లు : తిరుపతి-గుంతకల్లు-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 07656/55 పాసింజర్ రైళ్లను ఈ నెల 12 నుంచి 19 వరకు ధర్మవరం-గుంతకల్లు-ధర్మవరం మధ్యా పాక్షికంగా రద్దుచేశారు. దీతో ఈ రైళ్లు ధర్మవరం-తిరుపతి-ధర్మవరంల మధ్య మాత్రమే తిరుగుతాయి. ఈ నెల 16, 17 తేదీల్లో ముంబై నుంచి నాగర్కోయిల్కు బయల్దేరే నెంబర్ 16339 ఎక్స్ప్రెస్ను గుంతకల్లు, గుత్తి, రేణిగుంట, తిరుపతి, పాకాల మీదుగా, ఈ నెల 15న అమరావతి నుంచి తిరుపతికు బయల్దేరే నెంబర్ 12766 సూపర్ ఫాస్ట్ఎక్స్ ప్రెస్ను, గుత్తి, రేణిగుంటల మీదుగా, ఈ నెల 16, 17 తేదీల్లో నాగర్ కోయిల్ నుంచి ముంబైకు బయలుదేరే నెంబర్ 16340 ఎక్స్ప్రెస్ను పాకాల, తిరుపతి, రేణిగుంట, గుత్తి, గుంతకల్లు మీదుగా, ఈ నెల 16న తిరుపతి నుంచి అమ్రావతి ప్రయాణిస్తుంది.




# దక్షిణాఫ్రికా టి20 లీగ్‌కు ఎంఎస్‌ధోనీ

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ తరహాలో దక్షిణాఫ్రికా వేదికగా జరుగుతున్న టి20 లీగ్‌లో టీమిండియా మాజీ కెప్టెన్, సిఎస్కే సారథి మహేంద్రసింగ్‌దోని బరిలోకి దిగుతున్నాడు. సిఎస్‌కే మేనేజ్‌మెంట్ ఈసఫారీ లీగ్‌లో జోహాన్స్‌బర్గ్ ఫ్రాంచైజీని కొనుగోలుచేసింది. ఆజట్టుకు ధోనీ మెంటార్‌గా వ్యవహరించే అవకాశాలున్నాయి. అదికూడా బిసిసిఐ తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. లీగ్‌లోపాల్గొనేందుకు భారత ఆటగాళ్లకు ఎన్ఒసి లభిస్తే ధోనీకూడా ప్లేయర్‌గా ఆడతాడు. అలాకాదని మెంటార్‌గా అవకాశమిస్తే జట్టుకు మార్గదర్శిగా ఉంటాడని సిఎస్‌కె అధికారి ఒకరు చెప్పాడు. సిఎస్కే బ్రాండ్‌ప్రతిబింబించేలా జోహాన్స్‌బర్గ్‌ఫ్రాంచైజీకి జోహాన్స్‌బర్గ్ సూపర్‌కింగ్స్ అని పేరుపెట్టారు. సిఎస్కేతరహాలోనే జెబిఎస్కే సైతం అభిమానులను అలరిస్తుందని సిఎస్కే వెల్లడించింది. క్రికెట్ దక్షిణాఫ్రికా సార్థ్యంలోజరిగే ఈ టి20 లీగ్‌లోజెబిఎస్కేను ఫాఫ్ డుప్లెసిస్ నడిపించే అవకాశం ఉంది. ఇప్పటికే ఫాఫ్‌డుప్లెసిస్‌తో సిఎస్కే ఒప్పందంచేసుకుంది. ఈ చలీగ్‌కోసం ఫ్రాంచైజీలు గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్లను నేరుగా తీసుకోవచ్చు. వీరిలో ఒకరు ఖచ్చితంగా దక్షిణాఫ్రికా ప్లేయర్ ఉండాలి. ముగ్గురు విదేశీ ప్లేయర్లు ఉండవచ్చు. ఇద్దరికిమించి ఒకదేశానికి చెందినవారు ఉండకూడదు. ఒక అన్‌క్యాప్డ్ ప్లేయర్ ఉండాలి. ఆటగాళ్ల ఎంపికకకు ఆగస్టు10 గడువు కావడంతో సిఎస్కే యాజమాన్యం స్థానికకోటాలో ఫాఫ్‌డుప్లెసిస్‌ను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. సఫారీ లీగ్‌లో పాల్గొనే మొత్తం ఆరుజట్లను ఐపిఎల్‌ఫ్రాంచైజీలే సొంతంచేసుకున్న అంశం తెలిసిందే. కేప్‌టౌన్‌ను ముంబయి ఇండియన్స్, జోహాన్స్‌బెర్గ్‌ను సిఎస్కే సెంచురియన్, పార్ల్, డర్బన్, పోర్ట్ ఎలిజబెత్ ఫ్రాంచైజీలను ఢిల్లీ కేపిటల్స్, రాజస్థాన్ రాయల్స్, లక్నోసూపర్‌జెయింట్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్లు దక్కించుకున్నాయి. ఇప్పటికే ముంబయి ఇండియన్స్ తమ ఫ్రాంచైజీపేరును ఎంఐకేప్‌టౌన్‌గా పేరుపెట్టింది.



# ఐదుగురు క్రికెటర్లను ప్రకటించిన ఎంఐ కేప్‌టౌన్!

**ముంబయి:** దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లోకేప్‌టౌన్‌ఫ్రాంచైజీని దక్కించకున్న ముంబై ఇండియన్స్ తమ ప్రధాన ఆటగాల్ల జాబితాను వెల్లడించింది. క్రికెట్ సౌతాఫ్రికా తరహాలో ఐపిఎల్‌తరహాలోజరిగే ఈ ధనాధన్‌లీగ్‌లో రిలయన్స్ ఎంఐకేప్‌టౌన్‌గా బరిలోకిదిగుతోంది. జట్టుపేరునుప్రకటించిన ముంబై తాజాగ ఆఐదుగురు ప్రధాన క్రికెటర్ల పేర్లను వెల్లడించింది. స్టార్‌పేసర్ కగిసో రబాడాతోపాటు అనామక ప్లేయర్ డెవాల్డ్ బ్రెవిస్‌తో ఒప్పందంచేసుకుంది. విదేశీ కోటాలో ఆఫ్ఘనిస్తాన్ స్పిన్ ఆల్‌రౌండర్ రషీద్‌ఖాన్, ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ శామ్‌కరన్, ఇంగ్లండ్ హిట్టర్ లియామ్ లివింగ్‌స్టోన్‌లను తీసుకుంది. ముంబయి ఇండియన్స్ తమ ట్విట్టర్‌ఖాతాలో గురువారం ప్రకటించింది. ఈసందర్భంగా మేనేజ్‌మెంట్ తన ట్వీట్‌లో ఎంఐ కేప్‌టౌన్ ప్రయాణంలోముందడుగు పడింది. దూకుడైన ఆటకు ఎంఐ పర్యాయపదమని ఎంఐ కేప్‌టౌన్ అలాగే మా ఇతర జట్లుకూడా ఇలాగే ముందుకుసాగుతూ దక్షిణాఫ్రికాతోపాటుప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులను అలరిస్తాయని ట్వీట్‌చేసింది.

# ఆసియాకప్‌టోర్నీకోసం కోహ్లి ప్రాక్టీస్ షురూ



**ముంబై:** టీమిండియా స్టార్‌బ్యాటర్ విరాట్‌కోహ్లి ఆసియా కప్‌కోసం ప్రాక్టీస్‌ప్రారంభించాడు. గురువారం ముంబైలోని బికెసి స్పోర్ట్స్‌కాంప్లెక్స్‌లో కోహ్లి ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. ఇందుకు సంబంధించిన వీడియోను కోహ్లి సోషల్‌మీడియాలోషేర్‌చేసాడు. ఇంగ్లండ్‌పర్యటన అనంతరం విశ్రాంతి తీసుకున్న కోహ్లి తిరిగి ఆసియా కప్‌లో బరిలోకి దిగుతున్నాడు. గతకొంతకాలంగా ఫామ్‌కోల్పోయి ఇబ్బందిపడుతున్న కోహ్లి అంతర్జాతీయ క్రికెట్‌లో సెంచరీ సాధించి మూడేళ్లు దాటింది. ఈ ఏడాది నాలుగు అంతర్జాతీయ టి20ల్లో ఆడిన కోహ్లి 81 పరుగులుమాత్రమేచేసాడు. ఆసియాకప్‌తో ఫామ్‌లోకి వస్తాడని ఫాన్స్ ఎంతో ఆశగా ఉన్నారు. తొలిమ్యాచ్‌లోనే ఆసియా కప్‌లో పాకిస్థాన్‌పై కింగ్ కోహ్లీకి తిరుగులేని రికార్డు ఉందని, గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో భారత బ్యాటర్లు విఫలం అయినా కోహ్లిమాత్రం అర్ధసెంచరీతో మెరిసాడు. మరోసారి పాక్‌పై కోహ్లి బ్యాట్‌ఝుళిపిస్తే ఫాన్స్ ఎగిరి గంతేస్తారు. ఆసియాకప్‌టోర్నీలో తన సత్తా ఏమిటో నిరూపించుకునేదిశగా కోహ్లి తన ప్రాక్టీస్‌ను షురూచేసినట్లు తెలుస్తోంది.





# భారత్‌పాక్‌లకే ఆసియాకప్‌టోర్నీ విజేత ఛాన్స్!

**న్యూఢిల్లీ:** ఆసియాకప్‌టోర్నీలో ఆరుజట్లు పాల్గొంటున్న సంగతి తెలిసిందే. అందులోభారత్, పాకిస్థాన్ శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌జట్లు నేరుగా అర్హత సాధిస్తే ఆరోజట్టు మాత్రం క్వాలిఫయర్‌రౌండ్‌లో గెలిచి అర్హత సాధించాలి. క్వాలిఫయర్ రౌండ్‌లో హాంకాంగ్; కువైట్, సింగపూర్; యుఎఇ జట్లు తలపడ్డాయి. ఇందులో నంబర్‌వన్‌స్థానంలో నిలిచిన జట్టు ఆరవ టీమ్‌గా ఎంపికవుతుంది. ఇక క్వాలిఫయర్ రౌండ్ మ్యాచ్‌లు ఆగస్టు 20 నుంచి 26 మధ్యజరుగుతాయి. ఆసియా కప్‌లో గెలిచే అవకాశాలు భారత్‌కు 42శాతం, పాకిస్థాన్ 34, శ్రీలంక 12, బంగ్లాదేశ్, ఆరు ఆఫ్ఘనిస్తాన్ నాలుగు,యుఎఇలకు రెండుశాతం ఛాన్స్‌లున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. ఆగస్టు 27నుంచి మెయిన్ ఆసియా కప్‌ప్రారంభం అవుతుంది. ఆసియాకప్ 2022లో ఆరుజట్లు రెండుగ్రూపులుగా విభజించారు. గ్రూప్‌వన్‌లో భారత పాకిస్థాన్ క్వాలిఫయర్‌జట్లు ఉన్నాయి. గ్రూప్‌బిలో శ్రీలంక,బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లున్నాయి.గ్రూప్‌దవలో ప్రతిజట్టు తమ గ్రూప్లఓని ఇతర జట్లతో ఒక్కోమ్యాచ్ ఆడతాయి. రెండుగ్రూప్‌ల్లో టాప్‌రెండుస్థానాల్లో నిలిచిన జట్లు సూపర్‌ఫోర్ రౌండ్‌కు అర్హతసాధిస్తాయి. సూపర్‌రౌండ్‌లో ప్రతిజట్టు మిగతా మూడుజట్లతో ఒక్కోమ్యాచ్ ఆడుతుంది. మొదటి రెండుస్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్‌కు వెళతాయి. ఇక ఫైనల్‌లో గెలిచిన జట్టు విజేతగా నిలుస్తుంది. ఇప్పటివరకూ భారత్ పాకిస్థాన్ బోర్డులు మాత్రమే ఆసియాకప్ జట్లు ప్రకటించాయి. భారత్ తమ కెప్టెన్‌గా రోహిత్‌శర్మను నియమించగా పాకిస్థాన్ కెప్టెన్‌గా బాబర్ ఆజమ్ కొనసాగుతున్నాడు. తొలిమ్యాచ్‌లోనే భారత్ పాక్‌లు తలపడుతున్నాయి. బారత్‌జట్టులో రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్;సూర్యకుమార్‌యాదవ్, రిషబ్‌పంత్, దీపక్‌హుడా, దినేష్‌కార్తీక్, హార్ధిక్ పాండ్యా, రవీంద్రజడేజా, ఆర్‌అశ్విన్ యుజ్వేంద్ర చాహల్, రవిబిషోణయ్ భువనేశ్వర్‌కుమార్, అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్‌లున్నారు స్టాండ్‌బైగా శ్రేయస్ అయ్యర్, అక్షర్‌పటేల్, దీపక్‌చాహర్‌లున్నారు. ఇక పాక్‌జట్టులో బాబర్ ఆజమ్, షాదాబ్‌ఖాన్, ఆసిఫ్ ఆలీ, ఫకర్‌జమాన్, హైదర్ ఆలీ, హరీస్ రవూఫ్, ఇఫ్తికార్ అహ్మద్, ఖ/ష్దిల్షఅ, మహ్మద్‌నవాజ్, మహ్మద్ రిజ్వాన్, మహ్మద్ వసీం జూనియర్, నసీమ్‌షా, షాహీన్‌షా ఆఫ్రిది, షానవాజ్ దహాని ఖదీర్‌లుంటారు.

# ముంబైకి అర్జున్ గుడ్‌బై.. గోవాజట్టుపై ఆసక్తి

**ముంబై:** టీమిండియా దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ తన సొంతజట్టు ముంబైకు గుడ్‌బై చెపుతున్నాడు. దేశవాళీ క్రికెట్‌లోముంబై జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న అర్జున్‌కు అంతగా ఛాన్స్‌రావడంలేదు. దీనితో వచ్చే దేశవాళీసీజన్‌నుంచి గోవా తరపున ఆడేందుకు అర్జున్ సిద్ధం అవుతున్నాడు. ఇప్పటికే ముంబై క్రికెట్ అసోసియేషన్‌నుంచి ఎన్వోసీ కోసం దరఖాస్తుచేసుకున్నాడు. ఇప్పటివరకూ ముంబై తరపున కేవలం రెండు మ్యాచ్‌లు ఆడాడు. సయ్యద్‌ముస్తాక్ ఆలీ



ట్రోఫీ 2021లోభాగంగాహర్యానాపుదుచ్చేరి మ్యాచ్‌ల్లో అర్జున్‌ముంబై జట్టులోభాగంగా ఉన్నాడు. అలాగే ఐపిఎల్‌లో డచిన రెండుసీజన్లనుంచి ముంబైజట్టులో ఉన్నా ఒక్కమ్యాచ్‌లో కూడా ఆడే ఛాన్స్‌రాలేదు. రంజీట్రోఫీలో చోటు దక్కకకపోవడంతోనే అర్జున్ ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అర్జున్ గోవాజట్టు తరపున ఆడితే ఆతడికి ఎక్కువ ఛాన్స్‌లువస్తాయి. ఈ మార్పు ఆతడి క్రికెట్ కెరీర్‌లో ఒక కొత్త దశ అని టెండూల్కర్ స్పోర్ట్స్‌మేనేజ్‌మెంట్‌ప్రకటించింది. ఇదే విషయమై గోవా క్రికెట్ అసోసియేషన్‌కూడా స్పందించింది. అధ్యక్షుడు సూరజ్ లోట్లికర్‌మాట్లాడుతూమేం ప్రస్తుతం లెఫ్ట్ ఆర్మ్‌పేసర్లకోసం చూస్తున్నాం. అర్జున్ గోవాజట్టులోచేరడం ఎంతో సంతోషంగా ఉందని అన్నాడు. ప్రీసీజన్‌ట్రయల్‌మ్యాచ్‌లు ముందుమేం నిర్వహిస్తాం. ఆతడి ప్రదర్శన ఆధారంగా సెలెక్టర్లు జట్టుకు ఎంపికచేస్తారని లోట్లికర్ చెప్పాడు.

# శ్రీలంకకు ఆసీస్ ఆటగాళ్లు 'ప్రైజ్‌మనీ' విరాళం



**కొలంబో:** ఆస్ట్రేలియా క్రికెటర్లు తమ మంచిమనసు చాటిచెప్పారు. ఆర్థిక సంక్షోభం, రాజకీయ సంక్షోభంలో చిక్కుకుపోయిన శ్రీలంకకు అండగా ఉండాలని నిర్ణయించారు. ఇటీవలే ఆస్ట్రేలియా జట్టు శ్రీలంక పర్యటనకువెళ్లిన సంగతి తెలిసిందే. ఈ టూర్‌లో తమకు వచ్చిన ప్రైజ్‌మనీని ఆసీస్ ఆటగాళ్లు శ్రీలంకకు విరాళంగా ఇచ్చేసారు. 2016 తర్వాత తొలిసారి ఈ ఏడాది జూన్ జులైలో ఆసీస్‌జట్టుశ్రీలంకలోపర్యటించింది. ఈ టూర్‌లోభాగంగా మూడు టి20 మ్యాచ్‌ల సిరీస్, ఐదు వన్డేలసిరీస్‌తోపాటు రెండు టెస్టుల సిరీస్ ఆడింది. టి20 సిరీస్‌ను 2:1తేడాతో గెలిచింది. వన్డేసిరీస్‌ను శ్రీలంక 3:2తేడాతో గెలిచింది. టెస్టుసిరీస్ 1:1తో డ్రాగా ముగిసింది. శ్రీలంకకు తమ ప్రైజ్‌మనీ విరాళం ఇవ్వాలని ఆసీస్ ఆటగాళ్లు నిర్ణయించిన విషయమై యూనిసెఫ్ ఆసీస్ సిఇఒ టోనీ స్టువర్ట్ స్పందిస్తూ శ్రీలంకతో ఆస్ట్రేలియాకు బలమైన సంబంధాలున్నాయన్నారు. క్రికెటర్ల విరాళాన్ని శ్రీలంక కుటుంబాల బాగోగులకోసం వారికి అండగా నిలవడంకోసం ఖర్చుచేస్తామని చెప్పారు. గత ఏడాది కరోనా డెల్టావేరియంట్‌తో భారత్ అల్లాడిన సమయంలోను ఆసీస్‌క్రికెటర్లు అండగా నిలిచారు. ఆక్సిజన్‌సరఫరాకోసం ఆసీస్ టెస్టుకెప్టెన్ ప్యాట్‌కమిన్స్ క్రికెట్ ఆస్ట్రేలియా 50వేల డాలర్లను విరాళంగా ఇచ్చారు. ఇక టెస్టు కెప్టెన్ ప్యాట్‌కమిన్స్, పరిమిత ఓవర్ల కెప్టెన్ ఆరోన్‌ఫించ్ 45వేల డాలర్లను శ్రీలంకకు విరాళం ఇచ్చారు. ఈ నిధులు శ్రీలంకలోని చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్యం, సురక్షిత తాగునీరు, విద్య,మానసిక ఆరోగ్యసేవలకోసం యూనిసెఫ్ ఖర్చుచేస్తుంది.

# స్టాక్ మార్కెట్లకు భారీ లాభాలు



**ముంబై, ఆగస్టు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురు వారం భారీ లాభాల్లో ముగి సాయి. ట్రేడింగ్ ప్రారంభం నుంచీ కొనుగోళ్ల మద్దతు స్థిరంగా కొనసాగిం ది. అమెరికా లో ద్రవ్యో ల్బణం జూన్ తో పోలిస్తే దిగిరావడం సూచీల సెంటి మెంటును పెంచింది. పైగా అంచనాల కంటే కూడా తక్కువ నమోదు కావడం మార్కెట్లకు మరింత ఉత్సాహాన్నించింది. ఇదే కారణంతో అంతర్జాతీయంగానూ అన్ని మార్కెట్లు భారీ లాభాల్లో కొనసాగాయి. మరోవైపు దేశీయంగానూ బలమైన కార్పొరేట్ ఫలితాలు, ముడి చమురు ధరలు దిగువ స్థాయిల్లో కొనసాగుతుండడం, డాలర్ ఇండెక్స్ దిగిరావడం సూచీలకు కలిసొచ్చింది. నిఫ్టీ ఉదయం 17,711.65 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. చివరికి 124.25 పాయింట్లు పెరిగి 17,659.00 పాయింట్ల వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 515.31 పాయింట్లు పెరిగి 59,332.60పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో పోలిస్తే మారకంలో రూపాయి విలువ రూ.79.57వద్ద ట్రేడయింది. యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి, టెక్ మహీంద్రా, విప్రో, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టిసిఎస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టైటాన్, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, ఎన్‌టిపిసి, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతి సుజుకి, భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టపోయాయి. కిర్లోస్కర్ న్యూమాటిక్ షేర్లు గురువారం ఏడు శాతం మేర పుంజుకున్నాయి. వండర్ లా హాలిడేస్ బలమైన కార్పొరేట్ ఫలితాలను సాధించింది. నికర లాభాలు 8.51 కోట్ల రూపాయల నుంచి రూ.64.38 కోట్లకు చేరాయి.

# అల్యూమినియం రంగంలోకి అదానీ



**భువనేశ్వర్, ఆగస్టు 11:** ఆసియా కుబే రుడు గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ మరో వ్యాపారంలోకి ప్రవేశించ బోతోంది. అల్యూమినియం రంగంలోనూ పెట్టుబడులు పెట్టేందుకు తాజాగా సిద్ధమైంది. ఈ మేరకు ఒడిశాలో 5.2 బిలియన్ డాలర్లతో అల్యూమినా శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ కార్యా లయం ట్విట్టర్ లో వెల్లడిం చింది. ఈ మేరకు అనుమతులు లభించి నట్లు తెలిపింది. ఒడిశా ప్రాజెక్టుపై స్పందించ డానికి అదానీ ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధి నిరా కరించారు. అయితే ముంద్రా అల్యూమినియం లిమిటెడ్ పేరిట గత డిసెంబరులోనే అదానీ గ్రూప్ ఓ అనుబంధ సంస్థను నెలకొల్పి న విషయం విదితమే. తద్వారా అల్యూమినియం వ్యాపారంలోకి ప్రవేశిస్తున్నట్లు సంకేతాలిచ్చింది. ప్రస్తుతం ఈ రంగంలో ఆదిత్య బిర్లా గ్రూప్, వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్ ఆధిపత్యం కొనసాగు తోంది. మొదట వ్యవసాయోత్పత్తుల వ్యాపారంలో ఉన్న అదానీ క్రమంగా నౌకాశ్రయాల రంగంలోకి ప్రవేశించారు. ఆ తర్వాత వరుసగా విమానాశ్రయాలు, డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధనం రంగాల్లోకి వేగంగా అడుగులు వేశారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న హోల్సిమ్ లిమిటెడ్‌కు చెందిన భారత విభాగాన్ని సొంతం చేసుకోవడం ద్వారా రాత్రికి రాత్రే అదానీ గ్రూప్ సిమెంట్ తయారీ రంగంలోకీ ప్రవేశించింది.

# తగ్గుతున్న పిఇ, విసి పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** అభివృద్ధి చెందిన దేశాల్లో మాంద్యం భయాలతో పాటు వివిధ ఆర్థిక వ్యవస్థలు కీలక వడ్డీరేట్లను పెంచుతున్న నేపథ్యంలో భారత ప్రైవేటు ఈక్విటీ, వెంచర్ కేపిటల్ పెట్టుబడులు క్షీణించాయని ఓ నివేదిక వెల్లడించింది. ప్రతికూల పరిణామాల కారణంగా కంపెనీల కొత్త భాగస్వామ్యాలు నెమ్మదించాయని ప్రముఖ పరిశ్రమ సంఘం ఐవిపిఎ-కన్సల్టెన్సీ సంస్థ ఇవైల సంయుక్త నివేదిక తెలిపింది. లిక్విడిటీ, పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ఈ యేడాది జులైలో ప్రైవేట్ ఈక్విటీ (పిఇ) పెట్టుబడులు 69 శాతం తగ్గి సుమారు రూ.24 వేల కోట్లకు చేరుకు న్నాయి. గత ఆరు నెలల పాటు స్థిరంగా కొనసాగిన తర్వాత మొదటి సారి ఈ పెట్టుబడులు నెమ్మదించాయని నివేదిక అభిప్రాయపడింది. అంతేకాకుండా ఒక యేడాదిలో నమోదైన అత్యల్పం ఇదేనని నివేదిక పేర్కొంది. పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించడం, ఒప్పందాల ప్రక్రియ కోసం ఎక్కువ సమయం వెచ్చించడం వంటి కారణాలతో సమీక్షించిన నెలలో పిఇ, విసి పెట్టుబడులు అత్యధికంగా తగ్గాయి. గత నెలలో పెద్ద ఒప్పందాలేమీ లేకపోవడం కూడా పెట్టుబడులు తగ్గడానికి కారణం. గత నెలలో జరిగిన వాటిలో రూ.800 కోట్లకుపైగా విలువైన ఒప్పందాలు ఆరు మాత్రమే జరిగాయి. ఇందులో ఎల్‌అండ్‌టి, ఎడెల్వీస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మధ్య జరిగిన రూ.7వేల కోట్ల విలువైన ఒప్పందమే అతిపెద్దది.

## వాణిజ్యం

### భారత్‌లో 7% మంది వద్ద క్రిప్టో కరెన్సీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** భారత్‌లో 2021 నాటికి దాదాపు ఏడు శాతం మంది వద్ద డిజిటల్ కరెన్సీ ఉందన ఐక్యరాజ్య సమితి ఓ నివేదికలో వెల్లడించింది. కొవిడ్-19 సమయంలో క్రిప్టో కరెన్సీ వినియోగం గణనీయంగా పెరిగినట్లు తెలిపింది. జనాభాపరంగా అత్యధిక మంది క్రిప్టోకరెన్సీలు కలిగిన తొలి 20 దేశాల జాబితా లో 15 అభివృద్ధి చెందుతున్న దేశాలేనని యూఎన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ పేర్కొంది. ఈ జాబితాలో ఉక్రెయిన్ తొలి స్థానంలో నిలిచిం ది. ఆ దేశ జనాభాలో దాదాపు 12.7శాతం మంది వద్ద క్రిప్టో కరెన్సీ ఉందని నివేదిక తెలిపింది. రష్యా 11.9శాతం, వెనిజులా 10.3శాతం, సింగపూర్ 9.4శాతం, కెన్యా



8.5శాతం, అమెరికా 8.3శాతం తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఈ జాబితాలో ఏడో స్థానంలో నిలిచిన భారత్‌లో దాదాపు 7.3శాతం మంది క్రిప్టోకరెన్సీని కలిగి ఉన్నారని యుఎన్‌సిటిఎడి పేర్కొంది. ఈ ప్రైవేటు డిజిటల్ కరెన్సీల వల్ల కొందరు భారీగా లాభపడ్డట్లు ఐక్య రాజ్యసమితి నివేదిక తెలిపింది. అదే సమయం లో నగదు బదిలీ సాధనంగా కూడా ఉపయోగ పడ్డట్లు పేర్కొంది. అలాగే ద్రవ్యోల్బణ ముప్పును అధిగమించే స్థాయిలో రాబడినిస్తుందని ఇన్వెస్టర్లు భావించినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలోనే అభివృద్ధి చెందుతున్న దేశాల్లో క్రిప్టోకరెన్సీలకు ఆదరణ లభించినట్లు వివరించింది.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 113 |
| డ్రెస్డ్ | (Dressed) | 135 |
| విత్ స్కిన్ | (with skin) | 196 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 223 |




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14